
# చైతన్యరథం

ప్రత్యేక సంచిక

సోమవారం 20 ఏప్రిల్ 2026

# పరిపాలనా దురంధరుడు నారా చంద్రబాబు నాయుడు

నూటికో కోటికో ఒక్కరుంటారు. అందులో మన ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుంటారు. ఆంధ్రప్రదేశ్ పరిపాలనా ప్రస్థానంలో ఆయనది ప్రత్యేక శకం. రాజకీయ వారసత్వం లేదు కానీ చిన్నతనంలోనే తండ్రి ఖర్జూర నాయుడి గ్రామ పాలనా దక్షత ఉగ్గుపాలయ్యింది. ఇంటిని చక్కదిద్దడంలో తల్లి అమ్మణ్ణమ్మ తీరు ఆయనకు క్రమశిక్షణ నేర్పింది. ఊరి పెద్దగా తండ్రి వ్యవహరించిన తీరు ఆయనను నాయకత్వ లక్షణాలను అలవరిచింది. ఇంతింతై ఎదిగి ప్రపంచ దేశాలను ప్రభావితం చేసే పరిపాలనా ప్రతిభా సంపన్నుడిగా నిలబెట్టింది. వేలకోట్ల కుబేరత్వం లేకపోయినా ఆరు కోట్ల జనబలాన్ని సాధించే మానసిక సాధనా సంపత్తి ఉంది. అన్నిటికీ మించిన క్రమశిక్షణ ఉంది. దూరదృష్టి ఉంది. వ్యూహ చాతుర్యం ఉంది. రాష్ట్రానికి రాజైనా కన్నవారికి బిడ్డనే అనే ఆత్మజ్ఞానం ఉంది. ఆయనకు తన పరిమితులు తెలుసు, తన అపరిమితమైన బలాలూ తెలుసు. ఆ ఎరుకతోనే ఎదురులేని నాయకుడయ్యారు.

ఆయనొక... ఫీనిక్స్ పక్షి కాలిన బూడిదలోంచి, దర్జాగా లేచొస్తారు. ఆయనొక... వటవృక్షం. ఎండుకొమ్మల్ని చీల్చుకునైనా, కొత్త చిగురులేస్తారు. ఆయనొక... నిప్పు కణిక. నివురును నిలువరించి నిర్భయంగా ప్రజ్వలిస్తారు. ఎవరి జీవితంలోనైనా, వయసు పరంగా డెబ్బై అయిదు భారమైన సంఖ్యే. కానీ... అమరావతి పునర్నిర్మాణం, పోలవరానికి పరిపూర్ణ రూపం, పీ4కి రూపకల్పన, ఏఐకి కొత్త చిరునామా, రాష్ట్రానికి మరిన్ని నిధులు... ఇలా అసంఖ్యాకమైన లక్ష్యాలతో అలు పెరుగక పరిశ్రమిస్తున్న ఆ పాలకుడి పాతికేళ్ల మనసు ముందు... వంద అయినా, ఓటమిని అంగీకరించి వందనం చేయాల్సిందే! నేడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి డెబ్బై ఆరవ జన్మదినం. అఖిలాంధ్రులకు ఆనందాల సుమగంధం. సంతోషాల సుమరజం. ఆయన జీవనసాఫల్యం అజరామరం. ఆ మహా నాయకుడి జన్మదిన శుభ సందర్భాన అందిస్తున్న అభినందన అక్షరమాల.

## చంద్రయ్యా.. నువ్వు గొప్పోడివయ్యా

తెలుగు గడ్డపై జన్మించిన ఆ మేధావి మనసు.. కేవలం అధికారం కోసం కాదు –అభివృద్ధి యజ్ఞం కోసమే నిరంతరం స్పందిస్తుంది.

సాంకేతిక విప్లవానికి తెలుగు మట్టిని వేదిక చేసిన అతని దూరదృష్టి.. హైదరాబాద్‌ను సైబరాబాద్‌గా మలచిన చారిత్రక స్వప్నం –ఆయన కలల తాకిడికి నిదర్శనాలు.

పల్లెనుండి పట్టణం వరకు, రైతునుండి యువతరం వరకు –అందరినీ అభివృద్ధి పథంలో నడిపించే నాయకత్వం ఆయన సొంతం.

నవ్యాంధ్ర నిర్మాణంలో తలపడిన ఆ కృషి.. పవిత్ర మట్టిపెళ్లల మీద అమరావతిని స్వప్నపు నగరంగా చెక్కాలన్న తపన –ఆయన సంకల్పబలానికి అద్దం పడుతుంది.

పేదల కన్నీళ్లు తుడవాలన్న తహతహ.. వృద్ధులకు అండగా నిలవాలన్న ఆర్తి –ఆయన సంక్షేమ హృదయపు పరిమళం.

ఉపాధి, విద్య, వైద్యం.. ఈ మూడు స్తంభాలను బలోపేతం చేయడమే తన పాలనా లక్ష్యంగా పేర్కొన్న ఆ నాయకుడు.. –మాటకు మాటగా నిలబడే మనిషి.

ప్రతి రూపాయి సద్వినియోగం కావాలని, ప్రతి పథకం చివరి వ్యక్తికి చేరాలని నమ్మే ఆ పరిపాలనా నిపుణత –అనుభవం నుండి పుట్టిన నిజాయితీ.

నీటి పారుదల నుండి రోడ్ల నిర్మాణం వరకు, నైపుణ్య శిక్షణ నుండి పెట్టుబడుల ఆకర్షణ వరకు –ప్రతి పని వేగంగా, పారదర్శకంగా చేయగలనని నిరూపించిన నిర్మాత.


తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం జాతీయ వేదికపై గళమెత్తిన ఆ స్వరం.. ఆంధ్రప్రదేశ్ పేరును దేశంలో మిన్నగా నిలిపాలన్న సంకల్పంతో –ప్రతిధ్వనిస్తూనే ఉంటుంది.

సేవే శ్వాసగా, అభివృద్ధే ధ్యాసగా చంద్రబాబు నాయుడు తెలుగు తల్లికి అర్పించిన నిరంతర జీవన సమర్పణ.. –భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదీపమై వెలుగొందుతూనే ఉంటుంది.

నిత్యకృషీవలుడికి..

హార్దిక జన్మదిన శుభాకాంక్షలు

**శతమానం భవతి**



***ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగాన్ని కేవలం సంప్రదాయ సాగుకే పరిమితం చేయకుండా గ్లోబల్ టెక్నాలజీని పొలాల్లోకి తెచ్చిన పైరుపచ్చల దార్శనికుడు చంద్రబాబు. "సాగుఖర్చు తగ్గాలి. దిగుబడి పెరగాలి" అనే నినాదంతో ఆయన యాంత్రీకరణకు పెద్దపీట వేశారు. కూలీల కొరతను అధిగమించడానికి 50 నుంచి 80 శాతం భారీ సబ్సిడీతో ట్రాక్టర్లు, ఆధునిక పనిముట్లను అందించడమే కాకుండా సాగులో 'కిసాన్ డ్రోన్' విప్లవాన్ని తీసుకువచ్చారు. చీకటి పాలన నుంచి వెలుగు వైపునకు సాగుతున్న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగం నేడు చంద్రబాబు దూరదృష్టితో అత్యంత వేగంగా పురోగమిస్తోంది.***

# అన్నదాతకు 'నారా'యణ కవచం

**అన్నదాత సుఖీభవ: మాట తప్పని చంద్రన్న... మడమ తిప్పని హామీ!**

*కూటమి ప్రభుత్వం ఎన్నికల వేళ ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీల్లో అత్యంత ప్రధానమైన 'అన్నదాత సుఖీభవ' నేడు లక్షలాది రైతు కుటుంబాల్లో వెలుగులు నింపుతోంది. గత ప్రభుత్వ హయాంలో కేంద్రం ఇచ్చే రూ. 6వేలు 'పీఎం-కిసాన్' నిధులను కూడా తమ ఖాతాలో వేసుకుని డబ్బా కొట్టుకున్న పాలకుల మోసపూరిత రాజకీయాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శాశ్వతంగా చరమగీతం పాడారు. రైతులకు చేసే సాయం గౌరవప్రదంగా ఉండాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యం.*

*అన్నదాత సుఖీభవ పథకం ద్వారా నేడు ప్రతి రైతు కుటుంబానికీ ఏడాదికి ఏకంగా రూ.20వేలు భారీ ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం అందిస్తోంది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.14వేలు, కేంద్ర ప్రభుత్వ 'పీఎం-కిసాన్' వాటాగా రూ.6వేలు కలిపి మూడు విడతల్లో నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ చేస్తూ పెట్టుబడి కష్టాలను తీర్చుతోంది. ఇది గత ప్రభుత్వ సాయం కంటే దాదాపు 50 శాతం అదనం.*

*అంతేకాదు ఈ ప్రభుత్వం కేవలం భూ యజమానులకే కాకుండా సాగులో నిజమైన కష్టజీవులైన భూమి లేని కౌలు రైతులకు సైతం అదే స్థాయిలో రూ.20వేలు ఆర్థిక భరోసా కల్పిస్తూ పెద్దన్న పాత్ర పోషిస్తోంది. 2025-26 బడ్జెట్‌లో ఇందుకోసం రూ.6,300 కోట్లు కేటాయించి ఇప్పటికే లక్షలాది మందికి లబ్ధి చేకూర్చడం చంద్రబాబుకు రైతు సంక్షేమం పట్ల ఉన్న తిరుగులేని అంకితభావాన్ని చాటిచెప్తోంది. ఈ పథకం కేవలం ఆర్థిక సాయమే కాదు కరువులు, కష్టాల్లో ఉన్న అన్నదాతకు కూటమి ప్రభుత్వం ఇస్తున్న ధైర్య కవచం.*




"రైతు రాజు కావాలి.. వ్యవసాయం పండుగ కావాలి" అన్నది ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిరకాల స్వప్నం. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగాన్ని కేవలం సంప్రదాయ సాగుకే పరిమితం చేయకుండా గ్లోబల్ టెక్నాలజీని పొలాల్లోకి తీసుకువచ్చిన దార్శనికుడు. "సాగు ఖర్చు తగ్గాలి-దిగుబడి పెరగాలి" అనే నినాదంతో ఆయన యాంత్రీకరణకు పెద్దపీట వేశారు. కూలీల కొరతను అధిగమించడానికి 50 నుంచి 80 శాతం భారీ సబ్సిడీతో ట్రాక్టర్లు, ఆధునిక పనిముట్లను అందించడమే కాకుండా సాగులో 'కిసాన్ డ్రోన్' విప్లవాన్ని తీసుకువచ్చారు. పురుగు మందుల పిచికారీ నుంచి విత్తనాలు వెదజల్లడం వరకు డ్రోన్లను వాడటం ద్వారా సమయం, పెట్టుబడి ఆదా అయ్యేలా చర్యలు తీసుకున్నారు. A.P.A.I.M.S. 2.0 వంటి డిజిటల్ ప్లాట్‌ఫారమ్స్ ద్వారా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా రైతుకే సాంకేతిక ఫలాలను అందిస్తూ సామాన్య రైతును కూడా టెక్-సావీ (Tech-savvy) అన్నదాతగా మార్చిన ఘనత చంద్రబాబుదే.

**గణాంకాల్లో గెలుపు: 16.74% వృద్ధి లక్ష్యంతో ముందడుగు**

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మ అయిన వ్యవసాయ రంగం నారా చంద్రబాబునాయుడు దార్శనికతతో మళ్లీ జవసత్వాలు నింపుకుంది. గత వైసీపీ పాలనలో పాలకుల నిర్లక్ష్యం, ప్రణాళికా లోపం వల్ల వ్యవసాయ వృద్ధి రేటు 10.22 శాతానికి పతనమైంది. ఆ క్లిష్ట పరిస్థితుల్లో బాధ్యతలు చేపట్టిన కూటమి ప్రభుత్వం సమర్థవంతమైన విధానాలతో వ్యవసాయ రంగాన్ని తిరిగి పట్టాలెక్కించింది.

చంద్రబాబు మార్క్ సంస్కరణల ఫలితంగా అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే (2024-25) వ్యవసాయ రంగం 15.41 శాతం వృద్ధి నమోదు చేసి దేశవ్యాప్తంగా అందరి దృష్టినీ ఆకర్షించింది. ఈ దూకుడును ఇలాగే కొనసాగిస్తూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఏకంగా 16.74 శాతం వృద్ధి రేటును లక్ష్యంగా నిర్దేశించి ప్రభుత్వం పనిచేస్తోంది. కేవలం శాతం రూపంలోనే కాకుండా, రాష్ట్ర వ్యవసాయ స్థూల విలువ జోడింపు (GVA)ను రూ.6,02,728 కోట్లకు చేర్చడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ప్రభుత్వం అజేయంగా బలోపేతం చేస్తోంది. పెట్టుబడి సాయం నుంచి గిట్టుబాటు ధర వరకు ప్రభుత్వం కల్పిస్తున్న భరోసానే ఈ అసాధారణ వృద్ధికి ప్రధాన కారణమని ఆర్థిక నిపుణులు సైతం కొనియాడుతున్నారు.

**ధాన్యం సేకరణలో రికార్డు: 8 గంటల్లోనే నగదు జమ**

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ చరిత్రలో ధాన్యం సేకరణ, చెల్లింపు ప్రక్రియలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఒక సరికొత్త రికార్డు నెలకొల్పారు. గత ప్రభుత్వ హయాంలో ధాన్యం అమ్ముకున్న రైతులు సొంత డబ్బుల కోసం నెలల తరబడి కళ్లల్లో ఒత్తులు వేసుకుని నిరీక్షించాల్సిన దుస్థితి ఉండేది. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేసింది. నేడు ధాన్యం విక్రయించిన 8 గంటల్లోనే 55 శాతం చెల్లింపులు పూర్తిచేస్తూ దేశంలోనే అత్యంత వేగంగా నగదు జమ చేస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను నిలిపారు.

రైతు సంక్షేమం పట్ల ఆయనకున్న చిత్తశుద్ధికి నిదర్శనం ఏమిటంటే... గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.1,674 కోట్ల పెండింగ్ నిధులను అధికారంలోకి వచ్చిన వెంటనే విడుదల చేసి అన్నదాతలను ఆదుకున్నారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా 2024-25, 2025-26 సీజన్లలో కలిపి ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 106.79 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించి, ఏకంగా రూ.24,157.59 కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశారు. ఈ భారీ చెల్లింపుల ప్రక్రియ అన్నదాతల ఆర్థిక స్థితిగతులను మార్చడమే కాకుండా వ్యవసాయంపై వారికి మళ్లీ నమ్మకాన్ని కలిగించింది. అందుకే నేడు ప్రతి రైతు హృదయం "మా రైతు బాంధవుడు మన చంద్రన్న" అని గర్వంగా చాటుతోంది.


**అన్నదాత సుఖీభవ: మాట తప్పని చంద్రన్న... మడమ తిప్పని హామీ!**

కూటమి ప్రభుత్వం ఎన్నికల వేళ ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీల్లో అత్యంత ప్రధానమైన 'అన్నదాత సుఖీభవ' నేడు లక్షలాది రైతు కుటుంబాల్లో వెలుగులు నింపుతోంది. గత ప్రభుత్వ హయాంలో కేంద్రం ఇచ్చే రూ.6వేలు 'పీఎం-కిసాన్' నిధులను కూడా తమ ఖాతాలో వేసుకుని డబ్బా కొట్టుకున్న పాలకుల మోసపూరిత రాజకీయాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శాశ్వతంగా చరమగీతం పాడారు. రైతులకు చేసే సాయం గౌరవప్రదంగా ఉండాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యం.

అన్నదాత సుఖీభవ పథకం ద్వారా నేడు ప్రతి రైతు కుటుంబానికీ ఏడాదికి ఏకంగా రూ.20వేలు భారీ ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం అందిస్తోంది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.14వేలు, కేంద్ర ప్రభుత్వ 'పీఎం-కిసాన్' వాటాగా రూ.6వేలు కలిపి మూడు విడతల్లో నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ చేస్తూ పెట్టుబడి కష్టాలను తీర్చుతోంది. ఇది గత ప్రభుత్వ సాయం కంటే దాదాపు 50 శాతం అదనం.


*తరువాయి 3లో..*



# అన్నదాతకు ‘నారా’యణ కవచం



2వ తరువాయి ..

అంతేకాదు ఈ ప్రభుత్వం కేవలం భూ యజమానులకే కాకుండా సాగులో నిజమైన కష్టజీవులైన భూమి లేని కౌలు రైతులకు సైతం అదే స్థాయిలో రూ.20వేలు ఆర్థిక భరోసా కల్పిస్తూ పెద్దన్న పాత్ర పోషిస్తోంది. 2025-26 బడ్జెట్‌లో ఇందుకోసం రూ.6,300 కోట్లు కేటాయించి ఇప్పటికే లక్షలాది మందికి లబ్ధి చేకూర్చడం చంద్రబాబుకు రైతు సంక్షేమం పట్ల ఉన్న తిరుగులేని అంకితభావాన్ని చాటిచెప్తోంది. ఈ పథకం కేవలం ఆర్థిక సాయమే కాదు కరువులు, కష్టాల్లో ఉన్న అన్నదాతకు కూటమి ప్రభుత్వం ఇస్తున్న ధైర్య కవచం.

### ఆత్మహత్యలు లేని ఆంధ్రప్రదేశ్ దిశగా...

రాష్ట్రంలో గత ఐదేళ్ల వైసీపీ అరాచక పాలనలో రైతు బతుకు ఛిన్నాభిన్నమైంది. మద్దతు ధర లేక, అప్పుల బాధ తాళలేక అన్నదాతలు ఆత్మహత్యల అంచున నిలబడ్డారు. ఆ సమయంలో ఆంధ్రప్రదేశ్ రైతు ఆత్మహత్యల్లో దేశంలోనే 3వ స్థానానికి, కౌలు రైతుల ఆత్మహత్యల్లో 2వ స్థానానికి చేరిందంటే నాటి పాలకుల నిర్లక్ష్యం ఎంతటిదో అర్థమవుతోంది. మానవ హక్కుల సంఘాల నివేదికల ప్రకారం గత ఐదేళ్లలో దాదాపు 2,552 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారు. అంటే సగటున ఏడాదికి 400 మందికి పైగా అన్నదాతలు బలవన్మరణానికి పాల్పడ్డారు.

ఈ వినాశకర పరిస్థితుల నుంచి రాష్ట్రాన్ని కాపాడేందుకు నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టారు. ‘అన్నదాత సుఖీభవ’ వంటి పెట్టుబడి సాయం, గిట్టుబాటు ధర కల్పన, రుణ సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా రైతుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపారు. ఫలితంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన 20 నెలల్లో రైతు ఆత్మహత్యలు గణనీయంగా తగ్గిపోయాయి. గతంలో ఏడాదికి 400కి పైగా ఉన్న ఈ మరణాలు నేడు సంవత్సరానికి 100 లోపునకు పడిపోవడం చంద్రబాబు సమర్థవంతమైన పాలనకు నిదర్శనం.

అంతేకాదు మానవీయ కోణంలో ఆలోచించిన చంద్రబాబు గత ప్రభుత్వం కనికరం లేకుండా ఎగ్గొట్టిన 81 మంది రైతు కుటుంబాల బకాయిలతో సహా మొత్తం 214 బాధిత కుటుంబాలకు రూ.14.98 కోట్ల భారీ పరిహారాన్ని విడుదల చేశారు. ఇందులో 96 మంది బాధితులు వైసీపీ ప్రభుత్వ కాలానికి చెందిన వారే కావడం గమనార్హం. “ఒక్క రైతు ప్రాణం పోయినా అది రాష్ట్రానికి తీరని లోటు” అనే సంకల్పంతో చంద్రబాబు తీసుకుంటున్న చర్యలు ఆంధ్రప్రదేశ్‌ను ‘ఆత్మహత్యలు లేని రాష్ట్రం’గా మార్చే దిశగా వేగంగా అడుగులు వేయిస్తున్నాయి.

### మద్దతు ధర, ధరల స్థిరీకరణతో రైతుకు భరోసా

వ్యవసాయ రంగంలో రైతన్నకు ఎదురయ్యే అతిపెద్ద ముప్పు ప్రకృతి వైపరీత్యాలు, మార్కెట్ ధరల పతనం. ఈ రెండింటి నుంచి రైతును కాపాడటంలో గత వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. రబీ 2019 నుంచి 2022 వరకు కనీసం నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా బీమా పేరుతో రైతులను నట్టేట ముంచిన జగన్ రెడ్డి సుమారు రూ.1,990 కోట్ల అప్పుల భారాన్ని కూటమి ప్రభుత్వంపై మోపి వెళ్లారు. ఆ పాపాలను కడుగుతూ చంద్రబాబు అధికారంలోకి రాగానే ఆ పాత బకాయిలను బాధ్యతగా వాయిదాల పద్ధతిలో చెల్లిస్తూ అన్నదాతలకు భరోసా కల్పించారు. 2024 ఖరీఫ్ నుంచి ఈ-క్రాప్ ఆధారంగా ఉచిత బీమాను అమలు చేయడమే కాకుండా, రైతు భాగస్వామ్యంతో అత్యల్ప ప్రీమియం (కేవలం 1.5% నుంచి 2%) విధానాన్ని తీసుకువచ్చారు.

మార్కెట్‌లో ధరలు పడిపోయినప్పుడు రైతు కుంగిపోకుండా ఉండేందుకు ధరల స్థిరీకరణ నిధి (PSF)ని కూటమి ప్రభుత్వం అత్యంత సమర్థవంతంగా వినియోగిస్తోంది. గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం రూ.880 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తే చంద్రబాబు ప్రభుత్వం కేవలం ఒక్క ఏడాదిలోనే రూ.1,200 కోట్లకు పైగా వెచ్చించి రైతులకు ఉపశమనం కల్పించింది. ప్రకృతి వైపరీత్యాల సమయంలో కూడా ప్రభుత్వం ఉదారంగా స్పందించింది. గతంలో వరి పంట నష్టానికి కేవలం రూ.17వేలు ఇస్తే చంద్రబాబు ఆ మొత్తాన్ని రూ.25వేలకు పెంచి రైతులకు కొండంత అండగా నిలిచారు. 2026-27 సంవత్సరానికి కూడా రూ.250 కోట్లు కేటాయించారు. ప్రతి క్లెయిమ్‌ను వేగంగా పరిష్కరిస్తూ సాగును సంక్షోభం నుంచి రక్షించే కవచంలా చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం నిలుస్తోంది.

### గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా రాయలసీమ

రాయలసీమను ప్రపంచ స్థాయి ఉద్యానవన కేంద్రం (Global Horticulture Hub)గా మార్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.లక్ష కోట్ల భారీ ప్రాజెక్టులతో సమరశంఖం పూరించారు. గత జగన్ రెడ్డి ప్రభుత్వ మార్క్ నిర్లక్ష్యం వల్ల అటకెక్కిన డ్రిప్ ఇరిగేషన్ పథకాన్ని పునరుద్ధరించి సీమ రైతుల కరువు కష్టాలకు చరమగీతం పాడారు. రాయితీలు నిలిపివేయడంతో జాతీయ స్థాయిలో మొదటి స్థానం నుంచి నాలుగో స్థానానికి పడిపోయిన ఏపీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు, చంద్రబాబు రాగానే మళ్లీ ప్రాణం పోశారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు 100% సబ్సిడీ, సన్న చిన్నకారు రైతులకు 90% రాయితీ అందిస్తూ, రాయలసీమ ప్రాణం అయిన డ్రిప్ ఇరిగేషన్‌ను మళ్ళీ పట్టాలెక్కించారు.

కేవలం ఉద్యాన అభివృద్ధి కోసమే రూ.15వేల కోట్లు కేటాయించి రాయలసీమతో పాటు ప్రకాశం జిల్లాలో సాగు విస్తీర్ణాన్ని 8.4 లక్షల నుంచి 14.4 లక్షల హెక్టార్లకు పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం సాగుతోంది. 2025-26లో రూ.20,680 రికార్డు ధర కల్పించడమే కాకుండా పశ్చిమ గోదావరిని ‘కోకో హబ్’గా మార్చి చాక్లెట్ పరిశ్రమల ద్వారా యువతకు ఉపాధి, రైతుకు లాభం చేకూరుస్తున్నారు.

ఇప్పటికే 5.5 లక్షల ఎకరాలను డ్రిప్ పరిధిలోకి తెచ్చిన కూటమి ప్రభుత్వం మరో 3.75 లక్షల ఎకరాలను సాగులోకి తెచ్చేందుకు సిద్ధమైంది. ఎకరాకు రూ.లక్ష ఆదాయం వచ్చేలా 24 హార్టికల్చర్ క్లస్టర్లను ఏర్పాటు చేస్తూ కోటి ఎకరాల ఉద్యాన సాగు లక్ష్యంతో చంద్రబాబు సీమను ‘రత్నాల సీమ’గా మారుస్తున్నారు. ఆయన ‘సూక్ష్మ సేద్యం’, ఆధునిక ఆటోమేషన్ సాగు నేడు అన్నదాతల ఆదాయాన్ని రెట్టింపు చేస్తూ వ్యవసాయాన్ని పండుగలా మారుస్తోంది.

### యాంత్రీకరణలో విప్లవం-వడ్డీ లేని రుణాల భరోసా

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలంటే సాగు ఖర్చు తగ్గడమే ప్రధాన మార్గమని నమ్మిన ముఖ్యమంత్రి చంద్రబాబు, యాంత్రీకరణ మరియు ఆర్థిక తోడ్పాటుపై ప్రత్యేక దృష్టి సారించారు. గత వైసీపీ పాలనలో వ్యక్తిగత రైతులకు యంత్రాలు ఇవ్వకుండా, జఎజ పేరుతో నిధులు దారిమళ్లించి అరాచకానికి పాల్పడితే చంద్రబాబు రాగానే పారదర్శకతకు పట్టం కట్టారు.

వడ్డీ లేని రుణాలు: రైతుపై నయాపైసా వడ్డీ భారం పడకూడదనే లక్ష్యంతో, కూటమి ప్రభుత్వం ఈ పథకానికి ఏకంగా రూ.250 కోట్లు కేటాయించింది. గత ప్రభుత్వం ఎగ్గొట్టిన రూ.131.68 కోట్ల సున్నా వడ్డీ బకాయిలను సైతం బాధ్యతగా చెల్లిస్తూ బ్యాంకుల్లో రైతుల గౌరవాన్ని చంద్రబాబు కాపాడారు.

యాంత్రీకరణలో వేగం: 2024-25లోనే రూ.60.55 కోట్ల విలువైన యంత్రాలను 25,187 మంది రైతులకు 50% సబ్సిడీతో అందించి రికార్డు సృష్టించారు. 2026-27 కోసం మరో రూ.139.65 కోట్లు కేటాయించి రైతులకు అవసరమైన ట్రాక్టర్లు, నాగళ్లు, ఆధునిక పనిముట్లను రాయితీపై అందజేస్తున్నారు.

కిసాన్ డ్రోన్ల విప్లవం: సాగులో హైటెక్ విప్లవం తెస్తూ ఇప్పటికే 872 కిసాన్ డ్రోన్లను పంపిణీ చేశారు. FPO, SHG గ్రూపులకు 80% సబ్సిడీతో 1,000 డ్రోన్లు, నిరుద్యోగ అగ్రి గ్రాడ్యుయేట్లకు 50% సబ్సిడీతో 75 డ్రోన్లు అందిస్తూ సాంకేతికతను రైతు ముంగిటకు తెచ్చారు.

పారదర్శకతకు యాప్: మధ్యవర్తుల ప్రమేయానికి తావు లేకుండా, అవినీతికి చెక్ పెడుతూ APAIMS. 2.0 యాప్ ద్వారా నేరుగా రైతులకే యంత్రాలు అందేలా వినూత్న వ్యవస్థను అమలు చేస్తున్నారు.

సాంకేతికతను సాగుకు జోడించి, వడ్డీ లేని రుణాలతో ఆర్థిక అండగా నిలుస్తున్న చంద్రబాబు పాలనలో అన్నదాత నేడు ధైర్యంగా నాగలి పడుతున్నాడు.

### సాగునీటి ప్రాజెక్టులకు పూర్వ వైభవం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవనాడి అయిన సాగునీటి రంగాన్ని గత వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసింది. రూ.12 లక్షల కోట్ల బడ్జెట్ ఖర్చు చేసినా సాగునీటి ప్రాజెక్టులకు కేవలం రూ.22వేల కోట్లు మాత్రమే విదిలించి రైతుల గొంతు కోసింది. ముఖ్యంగా రాయలసీమకు రూ.2,100 కోట్లు, ఉత్తరాంధ్రకు కేవలం రూ. 650 కోట్లు కేటాయించి ఆ ప్రాంతాలను ఎడారిగా మార్చే ప్రయత్నం చేసింది. ఇసుక మాఫియా దోపిడీ వల్ల అన్నమయ్య ప్రాజెక్టు గల్లంతై 31 మంది అమాయక రైతులు ప్రాణాలు కోల్పోవడం జగన్ రెడ్డి నిర్లక్ష్యానికి పరాకాష్ట. రాష్ట్ర వరప్రదాయిని అయిన పోలవరం ప్రాజెక్టును తన ఐదేళ్ల పాలనలో కేవలం 3.4% మాత్రమే పూర్తి చేసి రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నెట్టారు.

దీనికి విరుద్ధంగా 2014-19 మధ్య రూ.72 వేల కోట్లు సాగునీటి కోసం ఖర్చు చేసిన చంద్రబాబునాయుడు పోలవరం పనులను 86% పూర్తి చేసి తన అంకితభావాన్ని చాటుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలోనే రాయలసీమకు రూ.6,613 కోట్లు, ఉత్తరాంధ్రకు రూ. 1,176 కోట్లు ఖర్చు చేస్తూ ప్రాజెక్టులకు పూర్వవైభవం తెచ్చింది. ఈ మూడేళ్ల బడ్జెట్లలో ఏకంగా రూ.35వేల కోట్లు కేటాయించి సాగునీటి రంగాన్ని పరుగులు పెట్టిస్తున్నారు. చంద్రబాబు కృషితో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి కావడమే కాకుండా, ప్రతి ఎకరాకు సాగునీరు అందుతుండటంతో రైతన్న మోములో మళ్ళీ చిరునవ్వు కనిపిస్తోంది.

చీకటి పాలన నుంచి వెలుగు వైపునకు సాగుతున్న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగం నేడు చంద్రబాబు దూరదృష్టితో అత్యంత వేగంగా పురోగమిస్తోంది. గడిచిన ఐదేళ్ల అరాచకాలను తుడిచిపెట్టి అప్పుల ఊబి నుంచి రైతును బయటకు తెచ్చి, అతనికి గౌరవప్రదమైన జీవనాన్ని అందించడమే ఈ కూటమి ప్రభుత్వ అంతిమ విజయం. సంక్షేమం, సాంకేతికత, సాగునీరు .. ఈ మూడింటి కలయికతో ఆంధ్రప్రదేశ్ మళ్ళీ దేశానికే అన్నపూర్ణగా వెలుగొందుతోంది.





- ఏలూరి సాంబశివరావు

పర్చూరు ఎమ్మెల్యే

చైతన్యరథం

సోమవారం 20 ఏప్రిల్ 2026





ప్రత్యేక సంచిక

**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పుట్టినరోజున శుభసూచకంగా ఆయన నాయకత్వంలో బీసీలకు కల్పిస్తున్న ప్రాధాన్యం, తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అన్నీ కలిపి ఒక స్పష్టమైన దిశను సూచిస్తున్నాయి. ఇది కేవలం ఎన్నికల హామీగానే ఉండకుండా పరిపాలనా వ్యవస్థలో బీసీల స్థానం బలోపేతం చేయాలనే దీర్ఘకాల దృష్టితో సాగుతున్న ప్రయాణంగా కనిపిస్తోంది.**

## చంద్రన్న నాయకత్వంలో

# బీసీ సంక్షేమానికి పెద్దపీట

### సాధికారత, అభివృద్ధికి కొత్త దిశగా కూటమి ప్రభుత్వం

*సామాజిక న్యాయపరంగా కీలకమైన అంశమైన రాజకీయ ప్రాతినిధ్యం విషయంలో కూడా ప్రభుత్వం ముందడుగు వేసింది. చట్టసభల్లో బీసీలకు 34శాతం రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపడం, స్థానిక సంస్థల్లో కూడా రిజర్వేషన్లను పెంచే దిశగా కృషి చేయడం ఈ వర్గాల రాజకీయ సాధికారతకు బలమైన పునాది వేస్తోంది. బీసీ కుల గణన చేపట్టాలనే నిర్ణయం, ఆ గణన ఆధారంగా మరింత సముచిత న్యాయం చేయాలనే లక్ష్యం. ఇవి రెండూ కలిపి భవిష్యత్ విధానాలకు డేటా ఆధారిత దిశను చూపిస్తున్నాయి. బీసీ రక్షణకు ప్రత్యేక విధానానికి తుదిరూపు ఇవ్వాలనే ప్రయత్నం కూడా ఇదే ఆలోచనలో భాగమే.*

ఆంధ్రప్రదేశ్‌లో సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి అనే ద్వంద లక్ష్యాలతో ముందుకు సాగుతోంది కూటమి ప్రభుత్వం. ముఖ్యంగా బీసీ వర్గాల సంక్షేమాన్ని కేంద్ర బిందువుగా చేసుకుని అమలు చేస్తున్న విధానాలు ప్రాధాన్యత సంతరించుకన్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజున శుభసూచకంగా ఆయన నాయకత్వంలో బీసీలకు కల్పిస్తున్న ప్రాధాన్యం, తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అన్నీ కలిపి ఒక స్పష్టమైన దిశను సూచిస్తున్నాయి. ఇది కేవలం ఎన్నికల హామీగానే ఉండకుండా పరిపాలనా వ్యవస్థలో బీసీల స్థానం బలోపేతం చేయాలనే దీర్ఘకాల దృష్టితో సాగుతున్న ప్రయాణంగా కనిపిస్తోంది.

కూటమి ప్రభుత్వం బీసీల అభ్యున్నతికి కేటాయిస్తున్న బడ్జెట్ పరిమాణం ఈ దిశలో ప్రభుత్వ ఆలోచనలకు ప్రతిబింబంగా నిలుస్తోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.39,007 కోట్లతో ప్రారంభమైన కేటాయింపులు, 2025-26లో రూ.47,456 కోట్లకు తదుపరి రూ.51వేల కోట్లకు చేరడం, అంటే మూడు బడ్జెట్‌ల్లో కలిపి ఒక బీసీ సంక్షేమానికే రూ.1.37 లక్షల కోట్లకు ఎగబాకింది. ఇది కేవలం సంఖ్యల పెరుగుదల కాదు, ప్రాధాన్యక్రమంలో వచ్చిన మార్పు. ఈ పెరుగుతున్న కేటాయింపులు బీసీల సామాజిక, ఆర్థిక స్థితిని బలోపేతం చేయడంలో ప్రభుత్వ సంకల్పాన్ని స్పష్టం చేస్తున్నాయి. అదే సమయంలో బీసీ సబ్ ప్లాన్ కింద భారీ స్థాయిలో ఖర్చు చేయడం ద్వారా కేటాయింపులు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా నేలమీద ఫలితాలుగా మారేలా చర్యలు తీసుకుంటున్నాయి.

సంప్రదాయ వృత్తుల ఆధారంగా జీవనం సాగించే బీసీ వర్గాలకు ప్రత్యేకంగా రూపొందించిన పథకాలు ప్రభుత్వ సమగ్ర దృష్టిని ప్రతిబింబిస్తున్నాయి. నాయీ బ్రాహ్మణులకు దేవస్థానాల్లో గౌరవ వేతనాలు పెంచడం, సెలూన్లకు ఉచిత విద్యుత్ యూనిట్లు అందించడం, గీత కార్మికులకు బార్లు, వైన్ షాపుల్లో 10 శాతం కేటాయింపులు వంటి చర్యలు వారి ఆదాయ వనరులను బలోపేతం చేయడంలో కీలకంగా మారుతున్నాయి. చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఇచ్చే ఆర్థిక సాయాన్ని రెట్టింపు చేయడం, భీమా మొత్తాన్ని గణనీయంగా పెంచడం, అడ్డంకిగా మారిన జీవోలను రద్దు చేయడం ఇవన్నీ జీవనోపాధి భద్రతపై ప్రత్యక్ష ప్రభావం చూపే సముచిత చర్యలు.

స్వర్ణకారుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు, చేనేత కార్మికులకు 50 ఏళ్లకే పెన్షన్, నేతన్నలకు ఉచిత విద్యుత్ వంటి చర్యలు సంప్రదాయ రంగాల



పునరుజ్జీవనానికి దోహదపడుతున్నాయి. ఆర్యవైశ్య సారూప్య వర్గాలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం ద్వారా ప్రభుత్వం తన వాగ్దానాల పట్ల నిబద్ధతను చూపుతోంది. రూ.1000 కోట్లతో "ఆదరణ 3.0" పథకం ప్రారంభం, స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించే దిశగా కీలక అడుగుగా భావించవచ్చు.

విద్యా రంగంలో బీసీ విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలు కూడా సమగ్ర అభివృద్ధి లక్ష్యాన్ని ప్రతిబింబిస్తున్నాయి. బీసీ హాస్టళ్లలో సదుపాయాల మెరుగుదలకు భారీగా నిధులు కేటాయించడం ఇన్వర్టర్లు, సీసీ కెమెరాలు, ఆర్వో ప్లాంట్లు, వంట సామగ్రి వంటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పిస్తున్నారు. ఎంజేపీ గురుకుల పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్‌లు, రెడ్‌క్రాస్ యూనిట్లు ఏర్పాటు చేయడం ద్వారా విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి, సేవాభావాన్ని కూడా పెంపొందిస్తున్నారు.

హాస్టళ్లలో ఎస్ఆర్ శంకరన్ రిసోర్స్ సెంటర్ల ఏర్పాటు, మరమ్మతులు, కొత్త గదుల నిర్మాణం, సీఎస్సార్, డీఎంఎఫ్ నిధుల వినియోగం, విభాగాల వారీగా చేసే సవరణల కంటే వ్యవస్థపరమైన మెరుగుదల వైపే దిశను చూపిస్తున్నాయి. విద్యార్థుల కోసం ట్రాక్ సూట్లు, షూస్ ఇవ్వడం నుంచి, దోమతెరల వరకు చిన్నచిన్న అంశాలను కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవడం, సంక్షేమంపై ఉన్న దృష్టిని స్పష్టం చేస్తోంది.

అత్యున్నత విద్య, పోటీ పరీక్షల కోసం బీసీ యువతను ప్రోత్సహించడంలో కూడా ప్రభుత్వం చురుకైన పాత్ర పోషిస్తోంది. సివిల్స్, డీఎస్సీ వంటి పరీక్షలకు ఉచిత కోచింగ్ సెంటర్ల ఏర్పాటు, ఆన్‌లైన్ కోచింగ్ సదుపాయం, రెండో విడతగా మరింత మంది అభ్యర్థులకు శిక్షణ, తదితరాలు బీసీ యువతను ఉన్నత స్థాయికి తీసుకెళ్లే ప్రయత్నాలు. అమరావతిలో బీసీ స్టడీ సర్కిల్, మహాత్మా జ్యోతిరావు పూలే స్మృతివనం ఏర్పాటు వంటి కార్యక్రమాలు విద్య, సాంస్కృతిక అవగాహనను పెంపొందించడంలో సహకరిస్తాయి.


గత ఐదేళ్ల పాలనలో జగన్ రెడ్డి బీసీలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేశారు. బీసీలపై దాడులు, నేతలపై అక్రమ కేసులు నమోదు చేయించాడు. వివిధ ఘటనలను ఉదాహరణలుగా చూపిస్తూ... ఆ సమయంలో ప్రభుత్వం స్పందించిన తీరుపై ప్రశ్నలు లేవనెత్తారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు తాను భిన్నంగా పనిచేస్తోందని చెప్పే ప్రయత్నంగా కూడా కనిపిస్తున్నాయి.

మొత్తంగా చూస్తే బీసీల సంక్షేమం కేవలం ఆర్థిక సహాయాలకు పరిమితం కాకుండా రాజకీయ సాధికారత, విద్య, ఉపాధి, గౌరవప్రద జీవనం అనే విభిన్న అంశాలను సమన్వయపరుస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఈ దిశగా తీసుకుంటున్న చర్యలు బీసీ వర్గాల భవిష్యత్తును మరింత స్థిరంగా, సమర్థంగా మార్చే ప్రయత్నంగా విశ్లేషకులు భావిస్తున్నారు.



**వీరంకి గురుమూర్తి**

తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు



**ప్రకృతి కన్నెర్ర చేసినా, ఆకాశానికి చిల్లు పడి ఉప్పెనలై విరుచకుపడినా వరదలు ముంచెత్తినా... ఏపీ ప్రజలకు "నేనున్నానంటూ" అండగా నిలిచే ఆపద్బాంధవుడు నారా చంద్రబాబునాయుడు. గత పదేళ్లుగా విపత్తు నిర్వహణలో అంతర్జాతీయ స్థాయిలో తనదైన ముద్ర వేసిన ఆయన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే క్షేత్రస్థాయిలో ప్రజల ప్రాణాలను, ఆస్తులను కాపాడటంలో స్థిత ప్రజ్ఞుడై అసాధారణ పోరాట పటిమను కనబరిచారు. కేవలం ఏసీ రూముల్లో కూర్చుని సమీక్షలు నిర్వహించే సంప్రదాయానికి పూర్తిస్థాయిలో స్వస్తి పలికి 70ఏళ్ల వయసునూ లెక్కచేయకుండా మోకాళ్ల లోతు బురద నీటిలో నడుస్తూ బాధితుల కన్నీళ్లు తుడిచిన తీరు నాయకుడి సలక్షణాలను సాక్షాత్కరింపజేసింది.**

# విపత్తుల్లో 'విశ్వరూపం'.. ప్రజా సేవలో ప్రభంజనం

ప్రకృతి కన్నెర్ర చేసినా, ఆకాశానికి చిల్లు పడి ఉప్పెనలై విరుచకుపడినా వరదలు ముంచెత్తినా... ఏపీ ప్రజలకు "నేనున్నానంటూ" అండగా నిలిచే ఆపద్బాంధవుడు నారా చంద్రబాబునాయుడు. గత పదేళ్లుగా విపత్తు నిర్వహణలో అంతర్జాతీయ స్థాయిలో తనదైన ముద్ర వేసిన ఆయన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే క్షేత్రస్థాయిలో ప్రజల ప్రాణాలను, ఆస్తులను కాపాడటంలో స్థిత ప్రజ్ఞుడై అసాధారణ పోరాట పటిమను కనబరిచారు. కేవలం ఏసీ రూముల్లో కూర్చుని సమీక్షలు నిర్వహించే సంప్రదాయానికి పూర్తిస్థాయిలో స్వస్తి పలికి 70ఏళ్ల వయసునూ లెక్కచేయకుండా మోకాళ్ల లోతు బురద నీటిలో నడుస్తూ బాధితుల కన్నీళ్లు తుడిచిన తీరు నాయకుడి సలక్షణాలను సాక్షాత్కరింపజేసింది.

కలెక్టరేట్‌నే తన నివాసంగా మార్చుకుని రాత్రింబవళ్లు ప్రజల మధ్యే ఉంటూ పంపిణీ వ్యవస్థను పర్యవేక్షించడం ఆయన అంకితభావానికి నిదర్శనం. ప్రతికూల పరిస్థితుల్లోనూ అధికారులను పరుగులు పెట్టించి బాధితులకు ఆహారం, మందులు అందేలా చూడటంలో ఆయన చూపిన చొరవ అద్వితీయం. సాంకేతికతను జోడించి విపత్తు ప్రభావాన్ని ముందే అంచనా వేయడం తనకు తానే సాటి అనిపించుకున్నారు. విపత్తు అనంతరం సహాయక చర్యల్లో రికార్డు స్థాయిలో నష్టపరిహారాన్ని అందించి, ఒక పాలకుడిగా కాకుండా ఇంటి పెద్దగా బాధితులకు అండగా నిలిచారు. క్లిష్ట సమయాల్లో సైతం ఆత్మవిశ్వాసం కోల్పోకుండా తనే స్వయంగా రంగంలోకి దిగి సహాయక చర్యలకు సారథ్యం వహించడం ఆయనకే సాధ్యమని ఏపీ ప్రజలు నీరాజనాలు పడుతున్నారు.

## రాజకీయ చాణక్యం.. మానవీయ దృక్పథం

*విపత్తులను రాజకీయంగా వాడుకోవడం కాకుండా విపత్తును సమర్థవంతంగా ఎదుర్కోవడం ద్వారా ప్రతిపక్షాలకు నోట మాట రాకుండా చేయడంలో బాబు సిద్ధహస్తులు. గత ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూనే వ్యవస్థలను ప్రక్షాళన చేయడం ఆయన రాజకీయ పరిణితికి నిదర్శనం. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రికార్డు స్థాయిలో నిధులు విడుదల చేసి, పేద ప్రజల ప్రాణాలను కాపాడటమే తన పరమావధి అని నిరూపించారు. కేవలం సంక్షేమ పథకాలు పంచడమే కాకుండా కష్టకాలంలో ప్రజల చేయి పట్టుకుని నడిపించే నాయకుడు ఉన్నాడన్న నమ్మకాన్ని ఈ కూటమి ప్రభుత్వం కలిగించగలిగింది. సమర్థవంతమైన నాయకత్వం, శాస్త్రీయ దృక్పథ సమ్మేళనానికి చంద్రబాబు పాలన  అద్దం పడుతోంది. విపత్తులోనూ వెరవని ధైర్యం, ఆపదలో అండగా నిలిచే గుణం ఆయన్ని ప్రజల హృదయాల్లో అసలైన 'ప్రజా నాయకుడిగా' నిలబెట్టాయి.*



## బాధితుల పాలిట ఆపద్బాంధవుడు.

విజయవాడ నగరాన్ని వరద ప్రళయకాల గర్జనలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రదర్శించిన తెగువ అద్వితీయం. అది చరిత్రలో నిలిచిపోయింది. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన బుడమేరు గండ్లు, అస్తవ్యస్తమైన డ్రైనేజీ వ్యవస్థల వల్ల నగరం జలమయమై లక్షలాది మంది నిరాశ్రయులైన వేళ ఆయన  రంగంలోకి దిగారు.  గోవర్ధనగిరిని అడ్డేసిన మాధవుడయ్యారు.  డెబ్బై ఏళ్ల వయసును కూడా లెక్కచేయకుండా కుటుంబానికి దూరంగా పది రోజుల పాటు విజయవాడ కలెక్టరేట్‌నే తన నివాసంగా, కార్యాలయంగా మార్చుకుని రాత్రింబవళ్లు ప్రజల కోసం శ్రమించారు. తెల్లవారుజామున మూడు గంటల వరకు క్షేత్రస్థాయిలో పర్యటించి మళ్లీ ఉదయాన్నే బాధితుల చెంతకు చేరి "నేనున్నాను.. భయం వద్దు" అంటూ వారిలో ధైర్యాన్ని నింపారు.

కేవలం సమీక్షలకే పరిమితం కాకుండా స్వయంగా బోట్లు, బస్సులు ఎక్కి నీటిలో మునిగిన కాలనీలకు వెళ్లి బాధితులకు ఆహారం, మందులు, తాగునీటి సరఫరాను స్వయంగా పర్యవేక్షించారు. యంత్రాంగాన్ని ఉరుకులు పరుగులు పెట్టించి, డ్రోన్ల ద్వారా ఆహార పొట్లాలు పంపిణీ చేయించి తన మార్కు సాంకేతిక పరిపాలనను విపత్తులోనూ చాటారు. బాధితులకు కేవలం హామీలకే పరిమితం కాకుండా దేశ చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా భారీ నష్టపరిహారాన్ని ప్రకటించి రాజకీయ సంచలనం సృష్టించారు. వరదల్లో మునిగిన ప్రతి ఇంటికీ రూ.10వేలు, గ్రౌండ్‌ఫ్లోర్ ఇళ్లకు రూ.25వేలు చొప్పున పంపిణీ చేయడమే కాకుండా దెబ్బతిన్న ద్విచక్ర వాహనాలు, ఆటోలకు కూడా పరిహారం అందించి ఒక సుపరిపాలకుడికి ఉండాల్సిన మానవత్వాన్ని చాటుకున్నారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి బురద నీటిలో గంటల తరబడి నడుస్తూ ప్రజల కష్టాలను స్వయంగా వినడం అనేది 'ప్రజా ప్రభుత్వం' అంటే ఎలా ఉంటుందో దేశానికి నిరూపించిన ఒక అద్భుత ఘట్టం.

## రియల్ టైమ్ గవర్నెన్స్ సాంకేతికతతో విపత్తు అడ్డుకట్ట

చంద్రబాబునాయుడు మార్క్ పాలనలో 'రియల్ టైమ్ గవర్నెన్స్' అనేది కేవలం ఒక విభాగం కాదు... అది కోట్లాది మంది ప్రజల ప్రాణాలను కాపాడే ఒక రక్షణ కవచం. తుపాన్లు, అల్పపీడనాలు రాష్ట్రాన్ని వణికిస్తున్న సమయంలో ఉపగ్రహ ఛాయాచిత్రాలు, ఇస్రో డేటా, అత్యాధునిక డ్రోన్ సాంకేతికతను అనుసంధానించి, నష్టాన్ని సెంటీమీటర్ల వారీగా ముందే అంచనా వేయడంలో ఆయన సిద్ధహస్తులు. విపత్తు ఎప్పుడు వస్తుంది? ఏ గ్రామంపై ప్రభావం చూపుతుంది? ఎంత మందిని తరలించాలి? అనే అంశాలపై ఆయనకు ఉండే కచ్చితత్వం అసాధారణం. ఈ ముందస్తు వ్యూహాల వల్లే రాష్ట్రంలో ప్రాణనష్టం గణనీయంగా తగ్గింది. ఇది ప్రపంచవ్యాప్త విపత్తు నిర్వహణ సంస్థల ప్రశంసలు అందుకుంది.

తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని చివరి వ్యక్తికి సైతం సెల్‌ఫోన్ అలర్ట్ ద్వారా హెచ్చరికలు జారీ చేయడం, లక్షలాది మందిని యుద్ధప్రాతిపదికన సురక్షిత ప్రాంతాలకు తరలించడం వెనుక చంద్రబాబు దశాబ్దాల అనుభవం, అపారమైన ముందుచూపు స్పష్టంగా కనిపిస్తాయి. మొన్నటి 'మొంథా' తుపాను సమయంలో ఆయన చూపిన చొరవ ఒక కేస్ స్టడీలా నిలిచిపోతుంది. స్వయంగా రియల్ టైమ్ గవర్నెన్స్ స్టేట్ సెంటర్లో కూర్చుని ప్రతి జిల్లా కలెక్టరేట్‌ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమన్వయం చేస్తూ యంత్రాంగాన్ని ఉరుకులు పరుగులు పెట్టించారు. గండ్లు పడే అవకాశం ఉన్న చెరువులు, కట్టలను డ్రోన్ల ద్వారా పర్యవేక్షిస్తూ ప్రమాదం జరగక ముందే ఇసుక బస్తాలను సిద్ధం చేయించి త్రుటిలో పెద్ద ప్రమాదాలను తప్పించగలిగారు.

కేవలం సమాచార సేకరణకే పరిమితం కాకుండా విపత్తు సమయంలో క్షేత్రస్థాయిలో ఉన్న ప్రతి అధికారినీ జీపీఎస్ ద్వారా ట్రాక్ చేస్తూ సహాయక చర్యల్లో ఎక్కడా జాప్యం జరగకుండా చూడటంలో ఆయన చూపిన పటిమ 'డిజిటల్ ఆంధ్రప్రదేశ్' గొప్పతనాన్ని చాటిచెప్పింది. బాధితుల డేటాను తక్షణం సేకరించి వారికి అందాల్సిన రేషన్, నగదు సాయాన్ని పారదర్శకంగా వారి చేతికి చేర్చడంలో ఆర్టీజీఎస్ వ్యవస్థను ఒక వజ్రాయుధంలా వాడారు. విపత్తు నిర్వహణలో సాంకేతికతను మానవీయ కోణంలో ఎలా ఉపయోగించవచ్చో చంద్రబాబు దేశానికి మరోసారి నిరూపించారు.

## పడిపోయిన రైతుకు కూటమి సర్కార్ ఆసరా


ప్రకృతి వైపరీత్యాల వల్ల కుదేలైన రైతులను ఆదుకోవడంలో చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సరికొత్త చరిత్ర లిఖించింది. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలను సైతం గుర్తించి ప్రస్తుత విపత్తు నష్టపరిహారంతో కలిపి యుద్ధప్రాతిపదికన నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ చేసేలా ఆయన చర్యలు చేపట్టారు. "రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది" అనే నినాదంతో గతంలో ఎన్నడూ లేని విధంగా ఎకరాకు ఇచ్చే పరిహారాన్ని భారీగా పెంచి అన్నదాతల్లో కొత్త ఆశలు చిగురింపజేశారు. కేవలం పరిహారానికే పరిమితం కాకుండా విత్తనాలు, ఎరువుల సరఫరాలో రాజకీయ జోక్యం, సిఫార్సులకు తావులేకుండా పూర్తి పారదర్శకతతో కూడిన పంపిణీ వ్యవస్థను అమలు చేసి తన పాలనా దక్షతను చాటారు.

పంట నష్టం అంచనా వేయడంలో గతంలో జరిగిన అక్రమాలకు స్వస్తి పలికి ఏ ఒక్క రైతుకూ అన్యాయం జరగకూడదన్న కఠిన ఆదేశాలతో క్షేత్రస్థాయి యంత్రాంగాన్ని ఆయన బాధ్యతాయుతంగా మార్చారు. ఈ-క్రాప్ డేటా ఆధారంగా సాంకేతికతను జోడించి అర్హులైన ప్రతి రైతుకు పైసా కూడా పక్కదారి పట్టకుండా సహాయం అందేలా పర్యవేక్షించారు. పంట దెబ్బతిన్న పొలాల్లోనే శాస్త్రవేత్తలతో పరీక్షలు చేయించి తక్షణం ప్రత్యామ్నాయ పంటల సాగుకు అవసరమైన రాయితీ విత్తనాలను అందించడంలో ప్రభుత్వం చూపిన వేగం అద్భుతం. తుపాన్లు, వరదల వల్ల సర్వం కోల్పోయిన రైతులకు 'అన్నదాత సుఖీభవ' వంటి పథకాల ద్వారా ఆర్థిక భరోసా కల్పించడమే కాకుండా, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వేగం పెంచి రైతును మధ్యవర్తుల చెర నుంచి విముక్తి చేశారు. ఆపదలో ఉన్న రైతును ఆదుకోవడానికి ప్రభుత్వం తన ఖజానాను సైతం లెక్కచేయకుండా అండగా నిలుస్తుందని చంద్రబాబు నిరూపించారు.




*నీలాయపాలెం విజయ్‌కుమార్*

*బయోడైవర్సిటీ బోర్డు ఛైర్మన్*



*సీఎం చంద్రబాబు విద్యను కేవలం ఒక శాఖగా కాకుండా రాష్ట్ర అభివృద్ధికి పునాదిగా భావించారు. గ్రామీణ స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు సమగ్ర వ్యవస్థను నిర్మించారు. ప్రతి కిలోమీటరుకు పాఠశాల, ప్రతి మండలానికి జూనియర్ కళాశాల, ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజ్ వంటి నిర్ణయాలు విద్యను ప్రజల గడప దాకా తీసుకువచ్చాయి. "అక్షర దీక్ష", "బడి పిలుస్తోంది" కార్యక్రమాల ద్వారా లక్షలాది మందికి అక్షరాస్యతను చేరవేసి విద్యను సామాజిక మార్పునకు ఆయుధంగా మలిచారు. చదువు అంటే పుస్తకాలకే పరిమితం కాదని నమ్మిన ఆయన విద్యకు సాంకేతికతను మేళవించి కొత్త దశలోకి తీసుకెళ్లారు.*

# విద్య శాఖలో 'విజనరీ' విజయాలు




విద్య లేని రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యం కాదు. ఈ సత్యాన్ని గట్టిగా నమ్మి మూడు దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ విద్యా రంగానికి కొత్త దిశను, దృఢమైన దార్శనికతను అందించారు. విద్యను కేవలం ఒక శాఖగా కాకుండా రాష్ట్ర అభివృద్ధికి పునాది అని భావించి, గ్రామీణ స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు సమగ్ర వ్యవస్థను నిర్మించారు. ప్రతి కిలోమీటరుకు పాఠశాల, ప్రతి మండలానికి జూనియర్ కళాశాల, ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజ్ వంటి నిర్ణయాలు విద్యను ప్రజల గడప దాకా తీసుకువచ్చాయి. "అక్షర దీక్ష", "బడి పిలుస్తోంది" కార్యక్రమాల ద్వారా లక్షలాది మందికి అక్షరాస్యతను చేరవేసి విద్యను సామాజిక మార్పునకు ఆయుధంగా మలిచారు.

చదువు అంటే పుస్తకాలకే పరిమితం కాదని నమ్మిన ఆయన విద్యను సాంకేతికతతో మేళవించి కొత్త దశలోకి తీసుకెళ్లారు. ఫైబర్ గ్రిడ్ ద్వారా గ్రామాలకు ఇంటర్నెట్ చేరవేయడం, వర్చువల్ క్లాస్‌రూమ్‌ల ద్వారా ప్రపంచాన్ని తరగతి గదిలోకి తీసుకురావడం-ఇవి ఆయన దూరదృష్టికి నిదర్శనం. ఈ సంస్కరణలు ప్రాథమిక స్థాయిలోనే ఆగిపోకుండా డిజిటల్ విద్యకు ప్రాధాన్యత ఇచ్చి వేలాది పాఠశాలల్లో ఆధునిక వసతులు ఏర్పాటు చేశారు. విదేశీ విద్య పథకాల ద్వారా పేద విద్యార్థులకు అంతర్జాతీయ అవకాశాలు కల్పించగా ఉపాధ్యాయ నియామకాల ద్వారా విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేశారు.

అక్షరాస్యత పెంపు నుంచి అంతర్జాతీయ విద్యా అవకాశాల దాకా ఆయన ప్రయాణం విద్యను ఒక ఉద్యమంగా మలిచింది. "బడి పిలుస్తోంది" అన్న పిలుపు కేవలం కార్యక్రమం కాదు-అది ప్రతి ఇంటికీ ఇచ్చిన ఆహ్వానం. పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదనే సంకల్పంతో విదేశీ విద్య, ఫీజు సాయం వంటి చర్యలు అనేక జీవితాలకు కొత్త దారులు చూపించాయి.

విద్యను ప్రభుత్వ బాధ్యతగా మాత్రమే కాకుండా సమాజ మార్పునకు సాధనంగా చూసిన ఆయన దృష్టిలో ప్రతి పాఠశాల ఒక మార్పు కేంద్రం, ప్రతి విద్యార్థి ఒక భవిష్యత్తు. గ్రామీణ పాఠశాలల నుంచి అంతర్జాతీయ ప్రమాణాల విశ్వవిద్యాలయాల వరకు విద్యా వ్యవస్థను ఒకే దారిలో నడిపించిన నాయకత్వం ఆయనదే.

దార్శనికుడి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అదే దిశలో అడుగులు వేస్తూ గత ప్రభుత్వంలో దెబ్బతిన్న వ్యవస్థను పునరుద్ధరిస్తోంది. అధికారం చేపట్టిన వెంటనే విద్యా వ్యవస్థను అస్తవ్యస్తం చేసిన జీవో 117 రద్దు చేసి విలువల ఆధారిత విద్యకు బలమైన పునాది వేశారు. బాల్యంలోనే వ్యక్తిత్వవికాసం, మహిళల పట్ల గౌరవభావన పెంపొందేలా పాఠ్యాంశాల్లో సంస్కరణలు తీసుకొచ్చారు. పాఠశాలల్లో రేటింగ్ విధానం ద్వారా మౌలిక వసతులను మెరుగుపరచడం, పెదబయలు, అరకు లోయల్లో ఏకలవ్య పాఠశాలలను ప్రారంభించడం, గ్రామాల్లో ఆదర్శ ప్రాథమిక పాఠశాలలను నెలకొల్పడం వంటి సంస్కరణలు అందరికీ సమాన విద్య అందించాలనే ఆయన విజన్‌కు ప్రతిబింబం. ప్రతి శనివారం "నో బ్యాగ్ డే" నిర్వహిస్తూ విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేలా సహ పాఠ్య కార్యక్రమాలను ప్రవేశపెట్టి మధ్యాహ్న భోజనంలో ప్రాంతానుసారంగా పోషకాహార మెనూలను అందిస్తూ చిన్నారుల సంక్షేమానికి తల్లిలా అండగా నిలుస్తున్నారు.

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని "తల్లికి వందనం" వంటి పథకాల ద్వారా 1 నుంచి 12వ తరగతి వరకు చదివే ప్రతి విద్యార్థికీ ఆర్థిక, విద్యా భరోసా కల్పిస్తూ చదువు మధ్యలో ఆగిపోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి పాఠశాలలో ఇంటర్నెట్ సౌకర్యం కల్పించి డిజిటల్ విద్యను విస్తరించగా... తరగతుల విలీనం, మౌలిక వసతుల అభివృద్ధి వంటి చర్యలతో విద్యా వ్యవస్థను సమగ్రంగా పునర్నిర్మిస్తున్నారు. దేశంలోనే తొలిసారిగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు భాగస్వామ్యంగా పాల్గొనే "మెగా పీటీఎం" నిర్వహించడం ద్వారా విద్యను సామూహిక బాధ్యతగా మలుస్తున్నారు. విద్యార్థుల మానసిక, శారీరక అభివృద్ధికి క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సమగ్ర వికాసానికి మార్గం సుగమం చేస్తున్నారు.


ఇంటర్మీడియట్ విద్యలో కూడా చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు సాగుతోంది. గతంలో నిలిపివేసిన పథకాలను పునరుద్ధరించి ఉచిత పుస్తకాలు, బ్యాగులు అందించడం, "సంకల్ప్" వంటి కార్యక్రమాలతో ఉత్తీర్ణత శాతాన్ని పెంచడం, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఐఐటీ-నీట్ శిక్షణతో పాటు సీబీఎస్ఈ, ఎన్‌సీఈఆర్టీ విధానాలను ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థులను జాతీయ స్థాయి పోటీకి సిద్ధం చేస్తున్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పునః ప్రారంభించి లక్షలాది విద్యార్థులకు పోషకాహార భద్రత కల్పించడం కూడా ఆయన పరిపాలనకి నిదర్శనం.

విద్యా వ్యవస్థలో ఉపాధ్యాయుల పాత్రను గుర్తించిన చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వం వారి సంక్షేమాన్ని కూడా సమానంగా ప్రాధాన్యతగా తీసుకుంది. మెగా డీఎస్సీ ద్వారా వేలాది పోస్టులను భర్తీ చేస్తూ యువ ఉపాధ్యాయులకు అవకాశాలు కల్పించడం... ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఉపాధ్యాయ వృత్తిలో అవకాశాలు విస్తరించడం, కాంట్రాక్టు లెక్చరర్ల సేవలను పునరుద్ధరించడం వంటి చర్యలతో విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నారు. SALT శిక్షణ ద్వారా ఉపాధ్యాయుల నైపుణ్యాలను పెంచుతూ అనవసర యాప్‌ల భారం వారికి సౌలభ్యం కల్పిస్తున్నారు. బదిలీలు, సీనియారిటీ వ్యవస్థలో పారదర్శకతను నెలకొల్పుతూ అవినీతిరహిత విద్యా వాతావరణాన్ని నిర్మిస్తున్నారు.


విద్యా వ్యవస్థలో లోతుగా వేళ్లూనుకున్న సమస్యలను సమర్థవంతంగా గుర్తించి పరిష్కరించారు. సంస్కరణలకు నాంది పలికి, విద్యా రంగాన్ని పూర్తిగా పునరుద్ధరించారు. విద్యా వ్యవస్థలోని సవాళ్లను సూక్ష్మంగా విశ్లేషించి వాటిని పరిష్కరిం చడంలో ఆయన చూపిన పట్టుదల, నిబద్ధత అసాధారణం. ప్రణాళికాబద్ధమైన చర్యల ద్వారా వ్యవస్థను సక్రమంగా గాడిలో పెట్టడం వల్ల ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరిగింది.

విజనరీ నాయకుడు, ఆదర్శాలను ముందుకు నడిపే ఉన్నత విద్యావంతుడికి విద్యా శాఖ బాధ్యతలు అప్పగించి విద్యా వ్యవస్థను వందేళ్ల దృష్టితో అభివృద్ధి చేశారు. ఆయన కృషి ఫలితంగా ఈ ఏడాది ఇంటర్మీడియట్ ఫలితాలు 12 ఏళ్ల రికార్డును బద్దలు కొట్టి అత్యుత్తమంగా నిలిచాయి. చంద్రబాబునాయుడు చూపిన దిశలో నేడు రాష్ట్ర విద్యా వ్యవస్థ విజ్ఞాన కేంద్రంగా రూపాంతరం చెందుతోంది. ప్రణాళికాబద్ధ నిర్ణయాలు, సాంకేతికత సద్వినియోగం, సమాన అవకాశాలపై కేంద్రీకృత దృష్టితో ఈ దార్శనిక నాయకత్వం ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామి నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దే బలమైన పునాదిని వేస్తోంది.

*యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చంద్రబాబు తెచ్చిన విశ్వవిద్యాలయాలను ఏకీకృత చట్టం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను విస్తరించడం వంటి కార్యక్రమాల ద్వారా ఉపాధి అవకాశాలకు కొత్త మార్గాలు కల్పించబడుతున్నాయి. నాస్కామ్ ఫ్యూచర్ స్కిల్స్, ఎడ్యుస్కిల్స్ వంటి సంస్థలతో భాగస్వామ్యాలు, స్కిల్ ఇంటర్నేషనల్ వంటి కార్యక్రమాలతో యువతను గ్లోబల్ స్థాయిలో పోటీకి సిద్ధం చేస్తున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించడం ద్వారా విద్యార్థుల సమస్యలను పరిష్కరించడం, ఎన్టీఆర్ విదేశీ విద్య పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించడం వంటివి చంద్రబాబుకి యువత భవితపై ఉన్న నిబద్ధతను తెలియజేస్తున్నాయి.*



వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి
కోవూరు ఎమ్మెల్యే



*యూనివర్సల్ హెల్త్ కవరేజ్ లక్ష్యం వైపు చేస్తున్న చర్యలు పేదలు, మధ్య తరగతి కుటుంబాలకు భరోసా కల్పిస్తున్నాయి. అంతేకాదు ఆరోగ్యాన్ని ప్రాథమిక హక్కుగా భావించి, తల్లి, శిశు ఆరోగ్య కార్యక్రమాలను విస్తరించారు. సీఎంఆరఎఫ్ ద్వారా వేలాది మందికి ఆర్థిక సహాయం అందించడం ద్వారా కూటమి ప్రభుత్వం ప్రజల పక్కనే నిలుస్తోందనడంలో సందేహం లేదు.*

# ఆరోగ్యాంధ్ర దిశగా.. చంద్రబాబు విజన్

ఆరోగ్యవంతమైన ప్రజలే అభివృద్ధి చెందిన రాష్ట్రానికి నిజమైన బలం. ఈ సూత్రాన్ని తన పాలనలో ప్రతిబింబింపజేస్తూ నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం 2026-27 బడ్జెట్‌లో ఆరోగ్య రంగానికి విశేష ప్రాధాన్యత ఇచ్చింది. ఆరోగ్య శాఖకు రూ.19,306 కోట్లు కేటాయించడం ద్వారా గత సంవత్సరంతో పోలిస్తే 9.5 శాతం, 2023-24తో పోలిస్తే దాదాపు 30 శాతం పెరుగుదల నమోదు చేసింది. ఇవి కేవలం సంఖ్యలు కాదు.. ప్రజల ఆరోగ్యం పట్ల చంద్రబాబు నిబద్ధతకు ప్రతీకలు.

### కుదేలైన వ్యవస్థకు కొత్త ఊపిరి

వైసీపీ హయాంలో స్తంభించిన ఆరోగ్యశ్రీ వ్యవస్థను కూటమి ప్రభుత్వం బాధ్యతగా తీసుకుని ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా వేల కోట్ల బకాయిలను చెల్లించి నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో నమ్మకాన్ని పునరుద్ధరించింది.

2024-25 సంవత్సరానికి రూ.4,290 కోట్లు ఖర్చు చేసి ఇప్పటికే రూ.3,732 కోట్లు చెల్లించడం కూటమి ప్రభుత్వం సంకల్పాన్ని చూపిస్తోంది. అంతేకాదు నెలకు సగటున రూ.400 కోట్లకు పైగా ఖర్చు చేస్తూ పేదలకు ఉచిత వైద్యం అందించడంలో ఎలాంటి వెనుకడుగు వేయలేదు. ఈ ఏడాది ఎన్టీఆర్ వైద్య సేవ పథకానికి రూ.4,000 కోట్లు బడ్జెట్ కేటాయింపు ఈ దిశలో మరో ముఖ్యమైన అడుగు.

లబ్ధిదారుల సంఖ్యలో కూడా గణనీయమైన పెరుగుదల కనిపించింది. గతంలో సంవత్సరానికి 12.53 లక్షల మంది మాత్రమే సేవలు పొందితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ సంఖ్య 13.42లక్షలకు చేరుకుంది. అంటే అదనంగా 90వేల మందికి పైగా ఉచిత చికిత్స అందించడం ద్వారా పాలనలో వచ్చిన సానుకూల మార్పును స్పష్టం చేసింది.

చంద్రబాబు నాయకత్వంలో తీసుకున్న మరో కీలక నిర్ణయం.. ఉచిత చికిత్స పరిమితిని రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచడం. అంతే కాకుండా పేదరికంలో ఉన్న 1.43 కోట్ల కుటుంబాలకు రూ.25 లక్షల వరకు హైబ్రిడ్ ఆరోగ్య భరోసా కల్పించే ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా గుండె శస్త్రచికిత్సలు, కిడ్నీ మార్పిడి, క్యాన్సర్ చికిత్సలు, కంటి ఆపరేషన్లు సహా 2,200కు పైగా ప్రత్యేక సేవలు కవర్ చేస్తున్నారు.

గ్రామీణ ప్రజలకు ఉన్నత స్థాయి చికిత్స అందించేందుకు 7,523 మంది రోగులకు రూ.124 కోట్లు విడుదల చేసి వారి ప్రాణాలను కాపాడింది ఈ



ప్రభుత్వం. జిల్లా ఆసుపత్రుల్లో ప్రత్యేక ఎన్టీఆర్ వైద్య సేవ డెస్కులు, చికిత్స అనంతర ఫాలో అప్ సదుపాయాలు ఏర్పాటు చేయడం ద్వారా పథకాన్ని మరింత మానవీయంగా మార్చింది. దీంతో పాటు యూనివర్సల్ హెల్త్ కవరేజ్ లక్ష్యం వైపు చేస్తున్న చర్యలు పేదలు, మధ్య తరగతి కుటుంబాలకు భరోసా కల్పిస్తున్నాయి. అంతేకాదు ఆరోగ్యాన్ని ప్రాథమిక హక్కుగా భావించి, తల్లి-శిశు ఆరోగ్య కార్యక్రమాలను విస్తరించారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా వేలాది మందికి ఆర్థిక సహాయం అందించడం ద్వారా కూటమి ప్రభుత్వం ప్రజల పక్కనే నిలుస్తోందనడంలో సందేహం లేదు.

### ప్రతి పౌరుడికీ నాణ్యమైన వైద్యం

ఆరోగ్య రంగంలో మూలధన వ్యయానికి రూ.3,066 కోట్లు కేటాయించడం ద్వారా చంద్రబాబు దీర్ఘకాలిక పెట్టుబడులపై దృష్టి సారించారు. గత ఏడాదితో పోలిస్తే దాదాపు వెయ్యి కోట్లు అధికంగా కేటాయింపు చేయడం ఆరోగ్య రంగంపై ఉన్న స్పష్టమైన దృష్టిని తెలియజేస్తోంది. నిలిచిపోయిన ఆసుపత్రి నిర్మాణాలను పూర్తి చేయడం, ప్రభుత్వ ఆసుపత్రుల ఆధునికీ కరణ, ఖాళీ వైద్యుల పోస్టుల భర్తీ, ఔషధాల సరఫరా వ్యవస్థను స్థిరీకరించడం వంటి చర్యలు సమగ్ర ఆరోగ్య వ్యవస్థ నిర్మాణానికి బలమైన అడుగులు వేస్తున్నాయి.

### ఆరోగ్య పాలనలో నూతన దిశ..

చికిత్స కంటే నివారణ వైద్యానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం చంద్రబాబు గారి దూరదృష్టికి నిదర్శనం. "సంజీవని" కార్యక్రమం ద్వారా ముందస్తు ఆరోగ్య స్క్రీనింగ్‌ను ప్రోత్సహిస్తూ, వ్యాధులను తీవ్రత పెరగకముందే గుర్తించే విధానాన్ని అమలు చేస్తున్నారు. కుప్పంలో ప్రారంభమైన ఈ పైలట్ ప్రాజెక్ట్‌లో 41 రకాల పరీక్షలు చేసి 63,867 మందికి సేవలు అందించి, 6,300 పైగా హైరిస్క్ కేసులను గుర్తించడం భవిష్యత్ ఆరోగ్య ఖర్చులను తగ్గించే విప్లవాత్మక అడుగు.

### డిజిటల్ హెల్త్ విప్లవం

ఆధునిక సాంకేతికతను ఆరోగ్య రంగంలో వినియోగించడం చంద్రబాబు విజన్. రాష్ట్రంలో 4.84 కోట్ల 'అభా' అకౌంట్లు సృష్టించి 96 శాతం కవరేజ్ సాధించడం ద్వారా ప్రతి పౌరుడికీ డిజిటల్ హెల్త్ గుర్తింపు కల్పించారు. ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డుల ద్వారా వ్యక్తిగత ఆరోగ్య వివరాలు అందుబాటులో ఉంచి సేవల్లో పారదర్శకతను పెంచుతున్నారు.

### ప్రతి నిమిషం ప్రాణరక్షణ

104, 108 సేవలను పునర్వ్యవస్థీకరించి ప్రాణాలను కాపాడే వ్యవస్థను బలోపేతం చేశారు. 104 వాహనాల ద్వారా ఇంటి వద్దే 47 రకాల డయాగ్నోస్టిక్ పరీక్షలు అందించడం దేశంలోనే వినూత్నం. సాధారణ 20 పరీక్షలను కేవలం రూ.195కి అందుబాటులోకి తీసుకురావడం ప్రజలకు భారీ ఉపశమనం. 108 సేవల్లో 'గోల్డెన్ అవర్' సూత్రాన్ని కచ్చితంగా అమలు చేస్తూ, కాల్ వచ్చిన గంటలోపు రోగిని ఆసుపత్రికి చేర్చడం తప్పనిసరి చేశారు. 190 కొత్త అంబులెన్సులు జోడించి మొత్తం 731 వాహనాలతో సేవలను విస్తరించారు.


### చంద్రబాబు విజన్-ఐదు స్తంభాలు

ఆర్థిక క్రమశిక్షణ, మౌలిక వసతుల బలోపేతం, నివారణ వైద్యం, డిజిటల్ పారదర్శకత, యూనివర్సల్ హెల్త్ కవరేజ్.. ఈ ఐదు స్తంభాలపై ఆరోగ్య రంగాన్ని నిర్మించడమే చంద్రబాబు గారి విజన్. ఇది తాత్కాలిక మార్పులు కాదు, భవిష్యత్ తరాలకు ఆరోగ్య భద్రతను అందించే సమగ్ర ప్రణాళిక.

సంక్షోభంలో చిక్కుకున్న ఆరోగ్య వ్యవస్థను పునరుద్ధరించి, ఆధునిక సాంకేతికతతో బలోపేతం చేసి నివారణ వైద్యాన్ని ప్రోత్సహిస్తూ ప్రతి పౌరుడికీ నాణ్యమైన వైద్యం అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్న నాయకత్వం చంద్రబాబుది. ఆయన దూరదృష్టి, ప్రణాళికాబద్ధమైన చర్యలు ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య రంగాన్ని స్థిరమైన అభివృద్ధి మార్గంలో నడిపిస్తున్నాయి. ఇది సాధారణ ఆరోగ్య పాలన కాదు. ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్యవంతమైన, అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దే చంద్రబాబు దృఢమైన సంకల్పం.




- శ్రావణిశ్రీ, ఎమ్మెల్యే




చైతన్యరథం

ప్రత్యేక సంచిక

సోమవారం 20 ఏప్రిల్ 2026




గత ఐదేళ్ల వైసీపీ పాలనలో సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసం జరిగింది.ఐదేళ్ల అంధకారాన్ని చీల్చుకుంటూ అవాంతరాలను అధిగమిస్తూ ఆయన సాగిస్తున్న ఈ ప్రయాణం ఆంధ్రప్రదేశ్ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గది. తన పుట్టినరోజున రాష్ట్ర ప్రజలకు ఆయన ఇచ్చే అతిపెద్ద కానుక 'సస్యశ్యామల ఆంధ్రప్రదేశ్'. అపర భగీరథుడిలా ఆయన చేస్తున్న ఈ కృషి ఫలించి, 2027లో గోదావరి జలాలు రాష్ట్రమంతటా సిరి సంపదలు కురిపించాలి

# 'అపర భగీరథుడు' చంద్రన్న



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థికంగా, సామాజికంగా పరిపుష్టి కావాలంటే అది ఒక్క సాగునీటి ప్రాజెక్టుల ద్వారానే సాధ్యమని నమ్మిన ధీశాలి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు. ఆయన రాజకీయ ప్రస్థానంలో ఎన్నో మైలురాళ్లు ఉన్నప్పటికీ సాగునీటి ప్రాజెక్టులను శరవేగంగా నిర్మించి పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగు, ప్రతి ఇంటికీ తాగునీరు అందించాలన్నది ఆయన స్వప్నం. ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు ఆయనకు ఒక నిర్మాణం కాదు.. అదొక భావోద్వేగం, ఐదు కోట్ల ఆంధ్రుల కల. నేడు ఆయన పుట్టినరోజు సందర్భంగా గత ఐదేళ్ల అంధకారం నుంచి పోలవరం ప్రాజెక్టును, రాష్ట్రంలోని ఇతర సాగునీటి ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసేందుకు కంకణం కట్టుకున్నారు. 2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేసే దిశగా ఆయన సాగిస్తున్న అలుపెరుగని పోరాటం ఎందరికో స్ఫూర్తిదాయకం..

**సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసం:**

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసం జరిగింది. రూ.12 లక్షల కోట్ల బడ్జెట్‌లో కేవలం రూ.19 వేల కోట్లు మాత్రమే సాగునీటికి ఖర్చు చేశారు. రాయలసీమకు రూ.2 వేల కోట్లు, ఉత్తరాంధ్రకు రూ.500 కోట్లు, వెలుగొండకు రూ.170 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. పోలవరం ప్రాజెక్టును నిర్వీర్యం చేశాడు. అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 39 మంది ని బలితీసుకున్నారు. శ్రీశైలం, తుంగభద్ర, అలగనూరు, గోరుకల్లు, ధవళేశ్వరం, ఇతర సాగునీటి ప్రాజెక్టుల మరమ్మతులకు నిధులు కేటాయించలేదు. డ్రిప్ పథకాన్ని రద్దు చేశాడు. జీవో నెం.365 తెచ్చి రాష్ట్రవ్యాప్తంగా 230 ప్రాజెక్టుల పనులు రద్దు చేశాడు. 'రివర్స్ టెండరింగ్' పేరుతో పోలవరం ప్రాజెక్టును అటకెక్కించింది. నిపుణులు వారించినా కాంట్రాక్టరును మార్చడం, డయాఫ్రం వాల్‌ను గాలికి వదిలేయడం వల్ల 2020 వరదలకు అది దెబ్బతింది. వైసీపీ ఐదేళ్ల పాలనలో జరిగిన పని కేవలం 2.84 శాతం మాత్రమే. 45.72 మీటర్ల కాంటూరును 41.15 మీటర్లకు తగ్గించి ప్రాజెక్టును ఎత్తిపోతల పథకంలా మార్చే కుట్రలు చేశారు. కేంద్రం ఇచ్చిన రూ.3,385 కోట్లను దారి మళ్లించి నిర్వాసితులకు అన్యాయం చేశాడు. ప్రాజెక్టుకు గత ప్రభుత్వం శాపంలా మారారు.

**శరవేగంగా పోలవరం:**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఐదో రోజే పోలవరాన్ని సందర్శించి పనులకు సీఎం చంద్రబాబు ప్రాణం పోశారు. గత 21 నెలల కాలంలోనే ప్రాజెక్టు మొత్తం పురోగతిని 89.70 శాతానికి తీసుకెళ్లారు. 15 నెలల్లోనే రూ.990 కోట్లు ఖర్చు చేసి డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తి చేశారు. రూ.1,220 కోట్లు ఖర్చు చేసి పోలవరం ఎడమ కాలువ పనులు దాదాపుగా పూర్తి చేసే దిశగా తీసుకొచ్చారు. పోలవరం ఆర్ అండ్ ఆర్ కింద నిర్వాసితులకు రూ.2,150 కోట్లు 21 నెలల్లోనే అందజేశారు. జూన్ నాటికి మొదటి దశ పూర్తి చేసి, డిసెంబర్ నాటికి మొత్తం ప్రాజెక్టును జాతికి అంకితం చేయాలని చంద్రబాబు గారు లక్ష్యంగా పెట్టుకున్నారు. 194 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో ఈ ప్రాజెక్టు పూర్తయితే 2.91 లక్షల హెక్టార్లకు కొత్తగా సాగునీరు అందుతుంది. 540 గ్రామాలకు తాగునీటి కష్టాలు తీరుతాయి. విశాఖపట్నం లాంటి నగరాలకు పారిశ్రామిక అవసరాలు తీరుతాయి. నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చవచ్చు.


**రాయలసీమ సాగుకు రూ.8 వేల కోట్లు ఖర్చు:**

రాయలసీమను రత్నాలసీమగా మార్చాలనే లక్ష్యంతో 21 నెలల్లో రూ.8వేల కోట్లు కేటాయించారు. గుండ్రేవుల ప్రాజెక్ట్ రూ.4,530 కోట్లతో డీపీఆర్ సిద్ధం చేశారు. హంద్రీనీవాకు రూ.3,873 కోట్లు ఖర్చు చేసి కుప్పంకు కృష్ణా జలాలను అందజేశారు. ఫేజ్ 2కి రూ.1100 కోట్లు కేటాయింపులు చేశారు. వెలిగొండను వేగంగా పూర్తి చేసేలా రూ.456 కోట్లతో ఫిడెల్ కెనాల్ పనులు ప్రారంభించారు. శ్రీశైలం, ధవళేశ్వరం, ఇతర సాగునీటి ప్రాజెక్టుల మరమ్మతులకు రూ.610 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఇతర కెనాల్, డ్రెయిన్ల మరమ్మతులకు రూ.344 కోట్లు ఖర్చు చేస్తున్నారు.

ఐదేళ్ల అంధకారాన్ని చీల్చుకుంటూ అవాంతరాలను అధిగమిస్తూ ఆయన సాగిస్తున్న ఈ ప్రయాణం ఆంధ్రప్రదేశ్ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గది. తన పుట్టినరోజున రాష్ట్ర ప్రజలకు ఆయన ఇచ్చే అతిపెద్ద కానుక 'సస్యశ్యామల ఆంధ్రప్రదేశ్'. అపర భగీరథుడిలా ఆయన చేస్తున్న ఈ కృషి ఫలించి, 2027లో గోదావరి జలాలు రాష్ట్రమంతటా సిరి సంపదలు కురిపించాలని ఆకాంక్షిద్దాం.





కాల్వ శ్రీనివాసులు, ఎమ్మెల్యే


### సాగునీటి రంగంలో నవశకం

*నవ్యాంధ్రలో సాగునీటి రంగానికి అత్యధిక ప్రాధాన్యమిస్తూ 2014-19 మధ్య చంద్రబాబు సాగునీటి రంగానికి అత్యున్నత ప్రాధాన్యతనిచ్చారు. ఐదేళ్లలో ఏకంగా రూ.68,293.94 కోట్లు ఖర్చు చేసి సాగునీటి రంగాన్ని పరుగులు పెట్టించారు. రాష్ట్రవ్యాప్తంగా 62 ప్రాజెక్టులను చేపట్టి అందులో 23 ప్రాజెక్టులను రికార్డు సమయంలో పూర్తి చేశారు. 32.02 లక్షల ఎకరాలకు ఆయకట్టు స్థిరీకరణ చేయడంతో పాటు 7 లక్షల ఎకరాలకు నూతనంగా సాగునీరు అందించారు. 93,308 చెక్ డ్యాములు, 8.4 లక్షల కుంటల నిర్మాణం ద్వారా భూగర్భ జలమట్టాన్ని 3 నుంచి 8 మీటర్ల మేర పెంచి 'నీరు-ప్రగతి'ని సాకారం చేశారు. పోలవరం ప్రాజెక్టు కేవలం ఉత్తరాంధ్ర లేదా గోదావరి జిల్లాలకే పరిమితమైన సాగునీటి ప్రాజెక్టు కాదని... ఇది రాయలసీమ రైతుల దాహార్తిని తీర్చే కృష్ణా డెల్టాను కాపాడే రాష్ట్ర జీవనాడిగా గుర్తించారు. శరవేగంగా పట్టిసీమ నిర్మించి రూ.50 వేల కోట్ల విలువైన పంటను కాపాడారు. 2014లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే చంద్రబాబు చేసిన మొదటి పని... ముంపునకు గురయ్యే ఏడు మండలాలను ఏపీలో విలీనం చేయడం. అది జరగకపోతే ఈరోజు పోలవరం కలగానే మిగిలిపోయేది. 2014-19 మధ్య 'సోమవారం పోలవరం' పేరుతో 23 సార్లు క్షేత్రస్థాయిలో పర్యటించి 90 సార్లు వర్చువల్ సమీక్షలు నిర్వహించి దాదాపు 72 శాతం పనులను పూర్తి చేశారు.*



*అఖండ మెజారిటీతో అధికారం చేపట్టిన తరువాత సమాజంలో అట్టడుగు వర్గాల వారికి సంక్షేమ పథకాలు చేరవేస్తూ వారికి సీఎం చంద్రబాబు ఆర్థిక దన్నుగా నిలబడుతున్నారు. కులాలు, మతాలు, రాజకీయాలకు అతీతంగా అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ సమసమాజ అభివృద్ధికి పాటుపడుతున్నారు. అయిదు సంవత్సరాల అంధకారాన్ని పటాపంచలు చేసి వెలుగురేఖలు నింపిన మహోన్నతుడికి మనసా వాచా కర్మణా రుణపడి ఉండాల్సిందే.*

# మైనార్టీలకు పెద్దన్న సీఎం చంద్రన్న



సమాజంలో వెనకబడిన సామాజికవర్గాల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు కృషి వెలకట్టలేనిది. నాడు జగన్ రెడ్డి పెత్తందారులకు, కాంట్రాక్టరులకు ప్రజాధనాన్ని ధారపోస్తే.. నేడు చంద్రబాబు అధికారం చేపట్టిన తరువాత సమాజంలో అట్టడుగు వర్గాల వారికి సంక్షేమ పథకాలు చేరవేస్తూ వారికి ఆర్థిక దన్నుగా నిలబడుతున్నారు. కులాలు, మతాలు, రాజకీయాలకు అతీతంగా అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ సమసమాజ అభివృద్ధికి పాటుపడుతున్నారు.

అల్లా సేవకు అంకితమయ్యే ఇమామ్, మౌజమ్‌లకు ఇప్పటి వరకు రూ.180 కోట్లు విడుదల చేసి వారికి అండగా నిలబడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 10వేల మంది లబ్ధి పొందారు. అలానే మసీదులు నిర్వహణకు నెలకు రూ.5వేలు చొప్పున ఇస్తున్నారు. హజ్ యాత్రీకులకు ఇప్పటి వరకు రూ. 14 కోట్లు కేటాయించగా.. తాజాగా రూ.6.40 కోట్లు విడుదల చేసి రాష్ట్రం నుంచి 333 మందిని హజ్ యాత్రకు ఎంపిక చేశారు. వారికి ఒక్కొక్కరికి రూ.లక్ష ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం ఇస్తోంది. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చి మత సామరస్యం పెంపొందించారు. మాజీ సీఎం జగన్ సొంత జిల్లాలో ఉండే హజ్ భవన్‌ను నాడు అసాంఘిక కార్యకలా పాలకు నిలయంగా మార్చితే.. నేడు చంద్రబాబునాయుడు అధికారం చేపట్టిన తరువాత రూ.10కోట్లు కేటాయించి త్వరలోనే ప్రారంభించి సిద్ధంగా ఉంచారు. అమరావతి, విజయవాడల్లో హజ్ హౌస్ నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

మైనార్టీ సంక్షేమానికి పెద్దపీట వేస్తూ 2026-27 బడ్జెట్‌లో రూ.6,090 కోట్లు కేటాయింపులు.. బలహీన వర్గాల పట్ల చంద్రబాబు నాయుడుకి ఉన్న ప్రత్యేక ప్రేమను తెలియజేస్తుంది. వైసీపీ ఐదేళ్లలో ఉర్దూ అకాడమీకి రూ.లక్ష మాత్రమే కేటాయించగా.. నేడు రూ.10 కోట్లు మంజూరు చేసి ఉర్దూ భాష అభివృద్ధికి కృషి చేస్తున్నారు. చంద్రబాబు పాలనలో ఇప్పటివరకు 342 షాదీ ఖానాలు నిర్మిస్తే.. జగన్ పాలనలో కేవలం రెండు మాత్రమే నిర్మించారు. నెల్లూరు బారా షాహీద్ రొట్టెల పండుగ నిర్వహణకు రూ.10 కోట్లు నిధులు కేటాయించారు. నూర్ బాషా/దూదేకుల కులస్తుల కోసం రూ.100 కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశారు.

## క్రైస్తవ సంక్షేమం:

నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత క్రైస్తవ మతస్థుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేస్తున్నారు.




పాస్టర్లకు గౌరవ వేతనం కింద ఇప్పటి వరకు మొత్తం రూ. 81 కోట్లు విడుదల చేసి 8,427 మందికి లబ్ధి చేకూర్చారు. స్వయం ఉపాధి రుణాలు కోసం రూ.22 కోట్లు విడుదల చేశారు. 2014-19 మధ్య 977 చర్చిల నిర్మాణానికి టీడీపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. సుమారు రూ.77 కోట్లు విడుదల చేసి 377 చర్చి నిర్మాణాలను పూర్తి చేసింది. ఆ తరవాత అధికారం చేపట్టిన జగన్మోహన్ రెడ్డి కనీసం ఒక్క చర్చి నిర్మాణం కూడా పూర్తి చేయలేదు. గుంటూరు లో క్రిస్టియన్ భవన్ కోసం రూ.10 కోట్లు ఖర్చు చేశారు. జెరూసలెం వెళ్లే క్రైస్తవులకు రూ.60వేలు ఇస్తున్నారు. అదే విధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇచ్చి ఆర్థికంగా అండగా నిలబడుతున్నారు.



నసీర్ అహ్మద్, ఎమ్మెల్యే

## సంక్షేమ పథకాల జాతర:

*సమాజంలో అట్టడుగువర్గాల వరకు సంక్షేమ పథకాలు చేరితేనే అభివృద్ధి సాధ్యపడుతుంది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ప్రజలకు మంచి చేయాలని కృతనిశ్చయంతో ప్రభుత్వం పనిచేస్తోంది. ముఖ్యంగా మైనార్టీ వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందించి వారికి ఆర్థిక దన్నుగా నిలబడుతుంది. ఎన్టీఆర్ భరోసా పింఛన్లలో 4.38 లక్షల ముస్లింలకు ఏడాదికి రూ.3,511 కోట్లు ఖర్చు చేస్తుంది. 4.5 లక్షల మందికి తల్లికి వందనం ఇస్తున్నారు. గతంతో పోల్చితే సుమారు 57 శాతం అధికంగా ఈ ప్రభుత్వం ఇస్తుంది. ఒక కుటుంబంలో ఐదారుగురు పిల్లలున్నా అందరికీ ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నారు. 19,215 మంది విద్యార్థులకు పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్ రూపంలో రూ.264 కోట్లు విడుదల చేశారు. దీపం-2 పథకం కింద 6.20 లక్షల మంది మైనార్టీ కుటుంబాలకు ఉచిత గ్యాస్ సిలిండర్లకు రూ.158 కోట్లు ఖర్చు చేస్తున్నారు. మైనార్టీలకు ఆర్థికంగా ప్రోత్సహించేందుకు స్వయం ఉపాధి రుణాలు కింద రూ.194 కోట్లు కేటాయించి ఆసరాగా నిలిచారు. మైనార్టీ విద్యార్థులకు టెట్, డీఎస్సీ, నీట్, ఎంసెట్ తదితర పోటీ పరీక్షల్లో ఉచితంగా కోచింగ్ ఇస్తున్నారు. గత ప్రభుత్వం రద్దు చేసిన ఏపీజే కలాం ఓవర్సీస్ పథకాని పునరుద్ధరించి రూ.20 కోట్లు విడుదల చేశారు.*






*చంద్రన్న అధికారం చేపట్టిన తరువాత విద్యుత్ రంగంలో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ట్రూ అప్ ఛార్జీలను ప్రభుత్వమే భరిస్తూ వినియోగదారులకు అండగా నిలుస్తున్నారు. దేశ చరిత్రలో తొలిసారిగా యూనిట్‌కి 13 పైసలు తగ్గించారు. ఆక్వా, చిన్నతరహా పరిశ్రమలదారులకు తక్కువ ధరకే విద్యుత్ అందించి వారికి అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నారు.*

## అంధకార బంధురమైన విద్యుత్ రంగం

# చంద్రన్న సంస్కరణలతో 'వెలుగు'మయం






### చేనేతలకు అండగా ఉచిత విద్యుత్

*జగన్ నియంతృత్వ పోకడలతో సంక్షోభంలో కూరుకుపోయిన చేనేత రంగం.. చంద్రబాబునాయుడు అధికారం చేపట్టిన తరువాత గాడిన పడుతుంది. యువ గళం యాత్రలో లోకేష్ ఇచ్చిన మాట ప్రకారం చేనేతలకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేసి మరో ముందడుగు వేశారు. చేనేత మగ్గాలకు నెలకు 200 యూనిట్లు, పవర్ లూమ్‌లకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నారు. ఈ పథకం కోసం ప్రభుత్వం ఏడాదికి రూ.150 కోట్లు ఖర్చు చేస్తోంది. ఈ నిర్ణయంతో సుమారు 1.04 లక్షల చేనేత కుటుంబాల్లో వెలుగులు నిండాయి.*

జగన్ రెడ్డి ఆర్థిక విధ్వంసంతో రాష్ట్రంలోని అనేక రంగాలతో పాటు విద్యుత్ రంగం తీవ్ర సంక్షోభం ఎదుర్కొంది. ఒక్క అవకాశం అంటూ ప్రజలను మభ్యపెట్టి అధికారంలో కూర్చొన్న జగన్ అన్ని రంగాలతో పాటు విద్యుత్ రంగాన్నీ సర్వనాశనం చేశాడు. కమీషన్ల వేటతో ఎక్కువ ధరకు విద్యుత్ కొని.. ఆ భారం ప్రజలపై వేశాడు. నేడు చంద్రన్న అధికారం చేపట్టిన తరువాత విద్యుత్ రంగంలో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ట్రూ అప్ ఛార్జీలను ప్రభుత్వమే భరిస్తూ వినియోగదారులకు అండగా నిలుస్తున్నారు. దేశ చరిత్రలో తొలిసారిగా యూనిట్‌కి 13 పైసలు తగ్గించారు. ఆక్వా, చిన్నతరహా పరిశ్రమలదారులకు తక్కువ ధరకే విద్యుత్ అందించి వారికి అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నారు.

**ప్రజలపై కరెంట్ భారం పైసా లేదు**

చంద్రబాబునాయుడు అధికారం చేపట్టిన తరువాత ఒకవైపు ఎన్నికల హామీలను నెరవేర్చుతూనే.. హామీ ఇవ్వని అనేక పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నారు. ముఖ్యంగా వినియోగదారుడికి నాణ్యమైన విద్యుత్‌ను 24 గంటలూ అందిస్తూ గృహాల్లో వెలుగులు నింపుతున్నారు. రైతులకు పగటి పూట 9 గంటలు విద్యుత్ అందించి సుమారు 22లక్షల రైతు కుటుంబాలకు లబ్ధి చేకూర్చుతున్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి వర్తించే రూ.15,790.57 కోట్ల విద్యుత్ టారిఫ్‌ను ప్రభుత్వమే భరిస్తుందని ఈఆర్సీకి ప్రభుత్వం లేఖ రాసింది. జగన్ ప్రభుత్వం పెట్టిన రూ.4,498 కోట్లు పెండింగ్ బకాయిలను భరిస్తూ ఈ 22 నెలల్లో రూ.20,288 కోట్లు ప్రభుత్వమే భరిస్తూ.. 1.30 కోట్ల మంది వినియోగదారులకు అన్ని రకాలుగా అండగా నిలిచారు. ఎస్సీ, ఎస్టీ, ఇతర బలహీన వర్గాలకు చెందిన సుమారు 22 లక్షల మంది వినియోగదారులు డీబీటీ కింద ఉచిత విద్యుత్/విద్యుత్ టారిఫ్‌లో రాయితీ పొందుతున్నారు. వాణిజ్య కేటగిరీ వినియోగదారులకు యూనిట్ ధరను రూ.12.25 నుంచి రూ.9.95కు తగ్గించి వ్యాపారస్తులకు అండగా నిలిచారు.

**ట్రూ అప్ టు ట్రూ డౌన్**

2019 నాటికి మిగులు విద్యుత్‌గా ఉన్న మన రాష్ట్రాన్ని జగన్ రెడ్డి తీవ్ర సంక్షోభంలోకి నెట్టి రూ.1.29 లక్షల కోట్లు అప్పులు చూపాడు. ఐదేళ్ల పాలనలో కరెంట్ ఛార్జీలను 9సార్లు పెంచి రూ.32,000 కోట్లు భారం వేసి ప్రజలకు కరెంట్ షాక్ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చరిత్రలో తొలిసారి యూనిట్ పై 13పైసలు తగ్గించి ట్రూ అప్ నుంచి ట్రూ డౌన్ దిశగా విద్యుత్ రంగాని తీసుకొచ్చారు. జగన్ పాలనలో యూనిట్ విద్యుత్ ధర రూ.5.19లకు కొనుగోలు చేస్తే.. నేడు రూ.4.90లకు కొనుగోలు చేస్తోంది. 2029 నాటికి ప్రజలపై పూర్తి భారం తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగానే యూనిట్ విద్యుత్ ఛార్జీ రూ.1.19 తగ్గించేలా లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోంది.

**సాగు రంగంలో దన్ను**

లాభాలు ఆర్జించకుండా ఏడాది కాలం కష్టపడేది కేవలం రైతు మాత్రమే.. అలాంటి రైతు ఆనందంగా ఉంటేనే దేశం సంతోషంగా ఉంది. అలాంటి అన్నదాతలకు అన్ని రకాలుగా చంద్రబాబు నాయుడు అండగా ఉంటున్నారు. పెట్టుబడి సాయం కింద ఏడాదికి రూ.20వేలు సాయం చేస్తూనే.. రోజుకు 9 గంటలు ఉచిత విద్యుత్ ఇస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 22 లక్షల మంది రైతులు ఉచిత విద్యుత్ పథకాన్ని వినియోగించుకుంటున్నారు. కొత్తగా 11,719 వ్యవసాయ కనెక్షన్లను మంజూరు చేసి రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకుంది. ఆక్వా రైతులకు జగన్ ప్రభుత్వం యూనిట్ విద్యుత్ రూ.3.50కు ఇస్తే.. నేడు రూ.1.50 ఇచ్చి వారికి అన్ని రకాలుగా అండగా నిలుస్తున్నారు,


**పీఎం సూర్యఘర్ పథకం**

సామాన్యుల ఇళ్లను చిన్నపాటి విద్యుత్ తయారీ కేంద్రాలుగా మార్చేందుకు తీసుకొచ్చిన పథకమే పీఎం సూర్యఘర్ ముఫ్తీ బిజిలీ యోజన. కేంద్ర ప్రభుత్వ సహకారంతో సామాన్యులకు రాయితీలు ఇస్తూ ఈ పథకం అమలు చేస్తోంది. 2027 మార్చి నాటికి 20 లక్షల ఇళ్లను సౌర విద్యుత్ కేంద్రాలుగా మార్చేందుకు ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఎస్సీ, ఎస్టీలకు ఈ పథకం కింద పూర్తి రాయితీని ప్రభుత్వమే భరిస్తుంది. బీసీ ఇతర వెనుకబడిన వర్గాలు వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గరిష్ఠంగా రూ.80 వేలు వరకు రాయితీ సదుపాయం ఇస్తుంది. ఈ పథకం కోసం దేశంలో గరిష్ఠంగా మన రాష్ట్రం నుంచే 14లక్షల దరఖాస్తులు వచ్చాయి. విద్యుత్ కొరతను నివారించేందుకు సంప్రదాయ విద్యుత్ తయారీ మార్గాలపై దృష్టి పెట్టారు. చంద్రబాబు నాయుడు దీర్ఘ దృష్టితో గ్రీన్, రిన్యూయబుల్, పవర్, విండ్ ఎనర్జీ రంగాల్లో ప్రోత్సాహకాలు ఇచ్చి పెట్టుబడులను ఆకర్షిస్తున్నారు.




**పంచుమర్తి అనురాధ**

**శాసనమండలి చీఫ్ విప్**






*50వేల మందికి పైగా యువతకు నామమాత్రపు ఫీజుతో క్వాంటం కోర్సులు అందించి నైపుణ్యాలను పెంపొందించేందుకు క్యూబిటెక్, వైజర్ సంస్థల సహకారంతో నిర్వహిస్తున్నారు. భవిష్యత్తు ఉద్యోగాల కోసం యువతను నేటి నుంచే సిద్ధం చేస్తున్నారు. పరిశోధనలకు ప్రోత్సాహంగా క్వాంటం రంగంలో విశేష ప్రతిభ కనబరిస్తే నోబెల్ స్థాయి విజయాలకు కూడా ప్రోత్సాహకాలను ప్రకటించడం ఈ రంగంపై సీఎం చంద్రబాబు ప్రభుత్వ దృష్టిని స్పష్టం చేస్తోంది.*

# దార్శనిక నాయకత్వానికి నిలువుటద్దం

# ‘క్వాంటం వ్యాలీ’




దేశం వర్తమాన అవసరాలపై దృష్టి పెట్టి ముందుకు సాగుతున్న వేళ... భవిష్యత్తును ముందుగానే నిర్మించాలనే ఆలోచన అరుదుగా కనిపిస్తుంది. అలాంటి దూరదృష్టి, భవిష్యత్‌ను ముందే గ్రహించే ఇప్పటినుంచే అందుకు తగిన సంస్కరణలు తీసుకువచ్చే నాయకత్వం అంటే గుర్తుకొచ్చేది ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు. ఐటీ విప్లవాన్ని రాష్ట్రానికి తీసుకువచ్చి హైదరాబాద్‌ను సైబరాబాద్‌గా మార్చి ఐటీ రంగానికి కేంద్రంగా మార్చారు. నేడు ప్రపంచం దృష్టి సారిస్తున్న క్వాంటం టెక్నాలజీ వైపు అడుగులు వేయడం విజన్‌కు మరో ఉదాహరణ. నాడు జీనోమ్ వ్యాలీ ద్వారా బయోటెక్ రంగంలో భారతదేశానికి గుర్తింపు తెచ్చిన విధంగానే నేడు క్వాంటం వ్యాలీ ద్వారా భవిష్యత్తు టెక్నాలజీ ప్రపంచంలో భారత్‌కు నాయకత్వం ఇవ్వాలనే లక్ష్యంతో చంద్రబాబు ముందుకువెళ్తున్నారు.

### “క్వాంటం వ్యాలీ”- భవిష్యత్తుకు నాంది

అమరావతిని గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో దేశంలోనే కాదు, దక్షిణాసియాలోనే మొట్టమొదటి క్వాంటం వ్యాలీకి శ్రీకారం చుట్టారు. 50 ఎకరాల్లో రూపుదిద్దుకుంటున్న ఈ ప్రాజెక్టు కేవలం మౌలిక వసతుల నిర్మాణం కాదు భవిష్యత్తు ఆర్థిక వ్యవస్థకు పునాది వేసే ప్రయత్నం. ఐబీఎం, టీసీఎస్, ఎల్‌డటి వంటి అంతర్జాతీయ స్థాయి సంస్థల భాగస్వామ్యంతో అమరావతిలో క్వాంటం ఎకో సిస్టమ్ నిర్మించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఇప్పటికే 25కి పైగా గ్లోబల్ కంపెనీలు పెట్టుబడులకు ముందుకు రావడం ఈ ప్రాజెక్టుపై ఉన్న నమ్మకానికి నిదర్శనం. హైదరాబాద్‌ను సైబరాబాద్‌గా మార్చి ఐటీ హబ్‌గా నిలబెట్టినట్లే, అమరావతిని క్వాంటం హబ్‌గా తీర్చిదిద్దాలన్నది చంద్రబాబు సంకల్పం.

### క్వాంటం టెక్నాలజీ రేపటి ప్రపంచానికి శక్తి

క్వాంటం కంప్యూటింగ్, క్వాంటం కమ్యూనికేషన్, క్వాంటం సెక్యూరిటీ వంటి రంగాలు... రాబోయే దశాబ్దాల్లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థను మార్చే శక్తిగా నిలవనున్నాయి. వైద్యం నుంచి వ్యవసాయం వరకు, ఫైనాన్స్ నుంచి వాతావరణ అంచనాల వరకు, క్వాంటం టెక్నాలజీ ప్రభావం విస్తృతంగా ఉండబోతోంది. అత్యంత వేగం, కచ్చితత్వం, భారీ డేటా ప్రాసెసింగ్ సామర్థ్యం... ఈ మూడు అంశాలు క్వాంటం టెక్నాలజీని విప్లవాత్మకంగా నిలబెడుతున్నాయి. ఇదే భవిష్యత్తు అని గుర్తించిన నాయకత్వమే ఈ దిశగా ముందడుగు వేసింది.

### అమరావతిలో క్వాంటం కంప్యూటర్ లాంచ్- కొత్త మైలురాయి

ఈ ప్రయాణంలో కీలక ఘట్టంగా ముఖ్యమంత్రి అమరావతిలో క్వాంటం కంప్యూటర్‌ను లాంచ్ చేయడం విశేషం. దేశంలో ఇప్పటివరకు 25–50 క్యూబిట్ సామర్థ్యంతో మాత్రమే పరిమితమైన క్వాంటం కంప్యూటింగ్ ఇప్పుడు అమరావతి క్వాంటం వ్యాలీ ప్రాజెక్టులో భాగంగా IBM భాగస్వామ్యంతో 133–క్విట్ (133-Qubit) సామర్థ్యం కలిగిన క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు చేస్తున్నారు. తాజాగా ఏప్రిల్ 14, 2026న ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీలో గరిష్ఠంగా 100 క్విట్ (100 Qubit) వరకు క్వాంటం ప్రక్రియలను పరీక్షించే సామర్థ్యాన్ని కలిగిన ‘అమరావతి 1S టెస్ట్ బెడ్ (Quantum Reference Facility)ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ప్రారంభించారు. ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ తన క్వాంటం ప్రోగ్రామ్ ద్వారా భవిష్యత్తులో జాతీయ స్థాయిలో 50–క్విట్ (50-Qubit) క్వాంటం కంప్యూటింగ్ వ్యవస్థను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.


### యువతకు అవకాశాల విస్తరణ

క్వాంటం వ్యాలీతో పాటు రాష్ట్ర యువతకు భారీ అవకాశాలు సృష్టించబడుతున్నాయి. 50వేల మందికి పైగా యువతకు నామమాత్రపు ఫీజుతో క్వాంటం కోర్సులు అందించి నైపుణ్యాలను పెంపొందించేందుకు క్యూబిటెక్, వైజర్ సంస్థల సహకారంతో నిర్వహిస్తున్నారు. భవిష్యత్తు ఉద్యోగాల కోసం యువతను నేటి నుంచే సిద్ధం చేస్తున్నారు. పరిశోధనలకు ప్రోత్సాహంగా క్వాంటం రంగంలో విశేష ప్రతిభ కనబరిస్తే నోబెల్ స్థాయి విజయాలకు కూడా ప్రోత్సాహకాలను ప్రకటించడం ఈ రంగంపై ప్రభుత్వ దృష్టిని స్పష్టం చేస్తోంది.

“ఈ రోజు కోసం కాదు... రేపటి కోసం పని చేయాలి” అనే తత్వాన్ని ఆచరణలో పెట్టే నాయకత్వమే చంద్రబాబు. ఐటీ విప్లవానికి నాంది పలికిన ఆయన, ఇప్పుడు క్వాంటం విప్లవానికి పునాది వేస్తున్నారు. దేశం వర్తమానం గురించి ఆలోచిస్తున్న వేళ, భవిష్యత్తును ముందుగానే నిర్మించే నాయకత్వం అరుదు. ఆ అరుదైన దార్శనికతే అమరావతిలో క్వాంటం వ్యాలీ రూపంలో సాకారం అవుతోంది. ఇది కేవలం ఒక ప్రాజెక్టు కాదు, ఆంధ్రప్రదేశ్‌ను నాలెడ్జ్ ఎకానమీ రాష్ట్రంగా తీర్చిదిద్దే మహత్తర ప్రయాణం. రేపటి ప్రపంచాన్ని నడిపించే సాంకేతికతను ఈ రోజు యువత అందిపుచ్చుకునేందుకు మార్గదర్శకం చేయాలన్నదే చంద్రబాబు విజన్.




**ప్రణవ్ గోపాల్**
విశాఖపట్నం మెట్రో రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (VMRDA) ఛైర్మన్





*ప్రపంచ సాంకేతికతను పుణికి పుచ్చుకొని రాబోయే తరాలకు మన్నికతో కూడిన రోడ్డు వ్యవస్థను అందించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కేవలం 21 నెలల పాలనలో చేసి చూపించారు. అధికారం చేపట్టిన ఆరు నెలల్లోనే రూ.861 కోట్లతో రాష్ట్రాన్ని గుంతల రహిత రహదారులుగా తీర్చిదిద్దే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనుకున్న సమయానికి 20,060 కి.మీ. రహదారులను బాగు చేశారు. మరో రూ.3 వేల కోట్లు కేటాయింపులు చేసి వచ్చే మే నాటికి సంపూర్ణంగా రాష్ట్రంలో గుంతల లేని రహదారులుగా మార్చే క్రతువుకు నాంది పలికారు.*


## విజన్-2047 లక్ష్యంగా మౌలిక వసతుల కల్పనకు

# పెద్దపీట వేస్తున్న చంద్రన్న ప్రభుత్వం

## 2026-27 బడ్జెట్‌లో రహదారుల అభివృద్ధికి రూ.9,856 కోట్లు కేటాయింపు

భవిష్యత్‌కు బాటలు వేయాలన్నా... గ్రామీణ ప్రాంతాలను పట్టణాలకు అనుసంధానం చేస్తూ ప్రగతి మార్గాలను రూపొందించాలన్నా రహదారులు, భవనాల శాఖ ముఖ్య భూమిక పోషించాలి. ప్రపంచ సాంకేతికతను పుణికి పుచ్చుకొని రాబోయే తరాలకు మన్నికతో కూడిన రోడ్డు వ్యవస్థను అందించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ 21 నెలల పాలనలో చేసి చూపించారు. అధికారం చేపట్టిన ఆరు నెలల్లోనే రూ.861 కోట్లతో రాష్ట్రాన్ని గుంతల రహిత రహదారులుగా తీర్చిదిద్దే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనుకున్న సమయానికి 20,060 కి.మీ. రహదారులను బాగు చేశారు. మరో రూ.3 వేల కోట్లు కేటాయింపులు చేసి వచ్చే మే నాటికి సంపూర్ణంగా రాష్ట్రంలో గుంతల లేని రహదారులుగా మార్చే క్రతువుకు నాంది పలికారు. స్వర్ణాంధ్ర విజన్-2047 లక్ష్యాలకు అనుగుణంగా 2026-27 ఆర్థిక బడ్జెట్ లో దాదాపు రూ.9 వేల కోట్లు ఆర్‌అండ్‌బీ శాఖకు కూటమి ప్రభుత్వం కేటాయింపులు చేసింది.

ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 45,378 కి.మీ. ఆర్‌అండ్‌బీ రహదారులుండగా.. రాష్ట్ర హైవేలు 12,653 కి.మీ. ప్రధాన జిల్లా రోడ్లు 32,725 కి.మీ. ఉన్నాయి. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టే నాటికి దాదాపుగా 30వేల కి.మీ. రహదారులు మరమ్మతులు చేయాల్సిన దుస్థితిలో గత ప్రభుత్వం పెట్టి వెళ్లింది. 2014-19 మధ్య కాలంలో రహదారుల నిర్మాణానికి రూ.14,312 కోట్లు కేటాయింపులు చేసి రూ.12,046 కోట్లు ఖర్చు చేశాం. అయితే జగన్ రెడ్డి పాలనలో వైసీపీ ప్రభుత్వం రూ.2,300 కోట్ల బకాయిలతో కలిపి కేవలం రూ.7,334 కోట్లు మాత్రమే రహదారుల నిర్మాణానికి ఖర్చు చేసింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే రూ.922 కోట్ల బకాయిలు అధనపు భారం పడుతున్నా రాష్ట్ర ప్రగతి కోసం చెల్లింపులు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా చిన్నచిన్న వంతెనల మరమ్మతుల పనులు మినహా దాదాపు 20వేల కి.మీ(99%)రోడ్లు గుంతలరహితంగా తీర్చిదిద్దాం. పీపీపీ కింద వైబిలిటీ స్టడీ కోసం 1,332 కి.మీ మేర 18 రోడ్లు తీసుకున్నారు. మొత్తం 18 రోడ్లలో 40% VGF (వయబిలిటీ గ్యాప్ ఫండింగ్) వైబిలిటీ ఉన్న 709 కి.మీ మేర 12 రోడ్లకు రూ.5,231 కోట్ల వ్యయం కానుంది. భూసేకరణ, ఇతర వ్యయం కోసం మరో రూ.3,083 కి.మీ ఖర్చు కానుంది. ఇప్పటి వరకు మొత్తంగా రాష్ట్ర ప్రభుత్వం రహదారులు భవనాల శాఖ రూ.7,971 కోట్ల నిధుల వ్యయంతో రోడ్లను అభివృద్ధి చేస్తోంది. చేసిన పనులకు ఇప్పటికే రూ.2,662 కోట్లు బిల్లులు




చెల్లింపులు చేశాం.

**గత ప్రభుత్వంలో నరకానికి నకలు రహదారులు:**

గడిచిన అయిదేళ్ల వైసీపీ పాలనలో రహదారుల రిపేర్లు, మరమ్మతులను నిర్లక్ష్యం చేసి అమాయక ప్రజల ఉసురుతీసిన జగన్. రోడ్లు సరిగా లేక లక్షలాది మంది రోడ్డు ప్రమాదాల బారినపడ్డారు. గత ఐదేళ్ల పాలనలో లక్షా15 వేల రోడ్డు ప్రమాదాలు జరగ్గా... 43వేల మంది ప్రాణాలు కోల్పోయారు... లక్షల కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. రహదారుల భద్రత కోసం రూ కేవలం రూ.10 కోట్లు మాత్రమే జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ఖర్చు చేశారు. రాష్ట్రంలో 6,534 కి.మీ. మేర రూ.4,944 కోట్లతో కొత్త రహదారుల నిర్మించేందుకు (ఏఐఐబీ) తో చంద్రబాబు ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటే... అధికారంలోకి వచ్చాక జగన్ రద్దు చేశాడు. అనంతపురం ఎక్స్ ప్రెస్ హైవేని ఆపేశాడు. అమరావతి రింగ్ రోడ్డు పనుల్ని నిలిపివేశాడు. రాష్ట్రవ్యాప్తంగా 30వేల కి.మీ. రహదారులు దెబ్బతిన్నా పట్టించుకోలేదు. రహదారుల మరమ్మతులకు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. భారతమాల కింద రూ.36 వేల కోట్లతో 5 జాతీయ రహదారులు, రూ.8,200 కోట్లతో నిర్మించేందుకు తలపెట్టగా ఆ పనుల్ని వైసీపీ ప్రభుత్వం ఆపేసింది. జగన్ పాలనలో బిల్లులు రావనే భయంతో రోడ్లు వేసేందుకు కూడా గుత్తేదారులు ముందుకురాలేదు. 7,600 కి.మీ. రహదారి మరమ్మతులకు రూ.2000 కోట్లను బ్యాంక్ రుణంగా తీసుకొని... ఆ రుణవాయిదాలను కూడా పెట్రోల్, డీజిల్‌పై లీటర్‌కు రూపాయి చొప్పున వాహనదారుల నుంచి సెస్ వసూలు చేసిన నీచ చరిత్ర జగన్‌ది. ఇలా రహదారులు భవనాల రంగాన్ని నిర్వీర్యం చేసి చివరకు సొంత పార్టీ ప్రజాప్రతినిధులే రోడ్ల దుస్థితి బహిరంగంగా అంగీకరించిన పరిస్థితి. ఇలా తన హయాంలో మౌలిక సదుపాయక కల్పనకు ఎటువంటి చర్యలూ తీసుకోకపోవడం మూలంగా రాష్ట్ర అభివృద్ధి కుంటుపడింది.

**జాతీయ రహదారుల సాంద్రతలో తొలిస్థానంలో ఏపీ:**

ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 8,360 కిలోమీటర్ల జాతీయ రహదారులు ఉన్నాయి. జాతీయ రహదారుల సాంద్రత విషయంలో ప్రతీ లక్ష మందికి 17.64 కి.మీతో దేశంలోనే తొలి స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉండగా... ప్రతి వెయ్యి చదరపు కి.మీ.లకు 53.65 కి.మీ.తో రెండవ స్థానంలో నిలిచింది. 2025-26 మొత్తంగా ఆంధ్రప్రదేశ్‌లో రహదారుల అభివృద్ధికి కేటాయింపుల విషయంలో రూ.5,085 కోట్లతో దేశంలో 2వ స్థానంలో ఉండగా... రూ.8,666 కోట్ల నిధులు ఖర్చు చేయడంలో 3వ స్థానంలో నిలిచింది. దాదాపు 461 కి.మీ రహదారుల నిర్మాణంతో 4 వ స్థానంలో నిలవడం కూటమి ప్రభుత్వానికే గర్వకారణం. 2024-25 ఆర్థిక సంవత్సరంలో సుమారు 770 కిలోమీటర్ల జాతీయ రహదారులు రూ.11,325 కోట్ల వ్యయంతో నిర్మాణాలు పూర్తిచేసుకున్నాయి. 2025--26 ఆర్థిక సంవత్సరానికి రూ.12,500 కోట్ల అంచనా వ్యయంతో 789 కి.మీ జాతీయ రహదారుల నిర్మాణమే లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటివరకు దాదాపు రూ.8,961 కోట్ల నిధులు ఖర్చు చేసి... 482 కి.మీ పూర్తి చేశాం. ప్రస్తుతం మొత్తంగా రాష్ట్రంలో జాతీయ రహదారులు (NH) రూ. 55,506 కోట్ల వ్యయంతో 2,487 కి.మీ మేర 111పనులు వివిధ దశల్లో జరుగుతున్నాయి. ఇందులో ప్రస్తుతం రూ.42,194 కోట్ల వ్యయంతో 2006 కి.మీ మేర 97 పనులు పురోగతిలో ఉన్నాయి. రూ.6,971 కోట్ల వ్యయంతో 234 కి.మీ మేర 10 పనులకు ఒప్పందాలు కుదిరి ,పనులు ప్రారంభించేందుకు 2025-26 ఆర్థిక సంవత్సరంలో (భారత జాతీయ రహదారుల సంస్థ) NHAIకి సంబంధించి రూ.86,048 కోట్లు ఓ మోrాకు సంబంధించి రూ.12,587 కోట్లతో మొత్తంగా రూ. 98,635 కోట్ల వ్యయంతో 1902 కి.మీ మేర 49 పనులు పూర్తి చేసే లక్ష్యంతో పనిచేస్తున్నాం.


**అయితాబత్తుల ఆనందరావు**
**అమలాపురం ఎమ్మెల్యే**






## సంక్షేమానికి సరికొత్త రూపం

# చంద్రన్న పాలనలో సువర్ణాధ్యాయం

### విద్యార్థులకు భద్రత, విద్యకు భరోసా, భవిష్యత్తుకు గ్యారంటీ



ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమ పాలన గురించి మాట్లాడేటప్పుడు అది కేవలం పథకాల పరిమితిలోనే ఉండకుండా వ్యవస్థాత్మక మార్పుల దిశగా ఎలా తీసుకెళ్తున్నారన్నది కీలకంగా మారింది. ముఖ్యంగా సాంఘిక సంక్షేమ రంగంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో జరుగుతున్న మార్పులు ఒక స్పష్టమైన పాలనా దిశను సూచిస్తున్నాయి. ఇది ఒక సెగ్మెంట్‌కే పరిమితం కాక సమాజంలోని బలహీన వర్గాలందరినీ కవర్ చేసే సమగ్ర దృష్టికోణం.

ఈ పాలనలో ప్రధానంగా కనిపించే మార్పు ఏమిటంటే... "సంక్షేమం అంటే సాయం" అనే పాత భావన నుంచి "సంక్షేమం అంటే సాధికారత" అనే కొత్త దిశలోకి మార్పు. సాంఘిక సంక్షేమ హాస్టళ్లు, అంబేద్కర్ గురుకులాలు, దివ్యాంగుల సంక్షేమ పథకాలు, వృద్ధుల సేవలు... ఇవన్నీ ఒకే లక్ష్యంతో అనుసంధానమవుతున్నాయి. సమాజంలోని వెనుకబడిన వర్గాలకు స్థిరమైన భవిష్యత్తు ఇవ్వడం.

విద్యా రంగం ఈ మార్పునకు కేంద్ర బిందువుగా నిలుస్తోంది. రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ వసతిగృహాలు, అంబేద్కర్ గురుకులాలు ఇప్పుడు కేవలం చదువు చెప్పే స్థలాలు కాదు-విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధికి కేంద్రాలుగా మారుతున్నాయి. విద్య, ఆరోగ్యం, భద్రతపై రాజీపడొద్దని ప్రభుత్వం ఇచ్చిన స్పష్టమైన మార్గదర్శకాలు, వాటి అమలులో కనిపిస్తున్న కట్టుదిట్టమైన పర్యవేక్షణ-ఈ వ్యవస్థలో వచ్చిన మార్పును స్పష్టం చేస్తున్నాయి.

వసతిగృహాల్లో సీసీ కెమెరాలు, 24 గంటల వైద్య సేవలు, స్టాఫ్ నర్సుల నియామకం, ప్రత్యేక వైద్య అధికారులు వంటి చర్యలు విద్యార్థుల భద్రతను పెంచడమే కాకుండా, తల్లిదండ్రుల్లో నమ్మకాన్ని కూడా పెంచుతున్నాయి. అనారోగ్యానికి గురైన విద్యార్థులకు ప్రభుత్వం ప్రత్యక్షంగా వైద్యం అందించడం వంటి చర్యలు ఈ వ్యవస్థలో మానవతా కోణాన్ని ప్రతిబింబిస్తున్నాయి.



ఇక విద్యా నాణ్యతపరంగా చూస్తే... పోటీ పరీక్షలకు సిద్ధం చేసే విధానంలో పెద్ద మార్పు తీసుకువచ్చారు. ఐఐటీ, నీట్ ఎక్సలెన్సీ సెంటర్ల విస్తరణ, లాంగ్‌టర్మ్ కోచింగ్, సివిల్స్‌కు ఉచిత శిక్షణ వంటి చర్యలు విద్యార్థులను జాతీయ స్థాయి పోటీకి సిద్ధం చేస్తున్నాయి. ఇటీవల జేఈఈ మెయిన్స్ అర్హతలు, ఇంటర్ ఫలితాల్లో వచ్చిన పురోగతి-ఈ విధానాల ప్రభావాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి.

అదే సమయంలో విద్యార్థుల వ్యక్తిత్వవికాసంపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టడం గమనార్హం. "ముస్తాబు" వంటి కార్యక్రమాల ద్వారా వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య అలవాట్లను పెంపొందించడం, కాస్మోటిక్ కిట్స్ పంపిణీ చేయడం వంటి చర్యలు విద్యార్థుల జీవితశైలిలో గుణాత్మక మార్పులకు దారి తీస్తున్నాయి. ఇది చిన్న అంశంలా కనిపించినా, దీర్ఘకాలంలో వ్యక్తిగత అభివృద్ధికి కీలకం.

మౌలిక వసతుల అభివృద్ధి కూడా ఈ వ్యవస్థలో కీలక భాగంగా మారింది. వసతిగృహాల మరమ్మతులు, కొత్త హాస్టళ్ల నిర్మాణం, ఆర్వో ప్లాంట్ల ఏర్పాటు, మెకనైజ్డ్ కిచెన్ల ద్వారా పోషకాహారం అందించడం వంటి చర్యలు విద్యార్థుల జీవన ప్రమాణాలను పెంచుతున్నాయి. గతంలో నిర్లక్ష్యానికి



గురైన ఈ రంగం, ఇప్పుడు ప్రాధాన్యత పొందడం ఒక కీలక మార్పు.

సాంఘిక సంక్షేమాన్ని కేవలం విద్యతో పరిమితం చేయకుం డా, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి వైపు కూడా విస్తరించారు. ముఖ్యంగా దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్స్ కోసం ఉచిత ఆన్‌లైన్ శిక్షణ కార్యక్రమాలు, డిజిటల్, కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి-వారిని ఉద్యోగ అవకాశాలకు దగ్గర చేస్తోంది. ఇది సంక్షేమం నుంచి ఆర్థిక స్వావలంబన దిశగా తీసుకెళ్తున్న కీలక అడుగు.

దివ్యాంగుల కోసం అమలు చేస్తున్న పథకాలు కూడా ఈ పాలనలో ప్రత్యేక స్థానం పొందాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వీరి కోసం ఇంద్రధనస్సు పథకాన్ని ప్రవేశపెట్టింది. అందులో ఒక్కటైన ఉచిత బస్సు ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి దివ్యాంగులకు కొండంత అండగా నిలిచారు. పెన్షన్ పెంపు, త్రిచక్ర వాహనాల పంపిణీ, ప్రత్యేక మౌలిక వసతులు-ఇవి దివ్యాంగుల జీవన ప్రమాణాలను పెంచే దిశగా ఉన్నాయి. ఈ చర్యలు కేవలం ఆర్థిక సహాయం కాదు, గౌరవప్రదమైన జీవనానికి మార్గం చూపుతున్నాయి.

ఇక పరిపాలనా విధానంలో "స్వర్ణ గ్రామం-స్వర్ణ వార్డు" వ్యవస్థ ఒక ముఖ్యమైన అడుగు. గ్రామస్థాయిలో సేవలను అందించడం, స్థానిక యువతకు అవకాశాలు కల్పించడం, పాలనను ప్రజల దగ్గరికి తీసుకురావడం-ఈ వ్యవస్థ ద్వారా సాధ్యమవుతోంది. ఇది వికేంద్రీకృత పాలనకు మంచి ఉదాహరణగా నిలుస్తోంది.


డిజిటల్ గవర్నెన్స్ పరంగా కూడా గణనీయమైన పురోగతి కనిపిస్తోంది. జ్ఞానభూమి వంటి ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా స్కాలర్‌షిప్స్, అడ్మిషన్లు, కోచింగ్ సేవలను రియల్ టైమ్‌లో అందించడం-సాంఘిక సంక్షేమాన్ని మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మార్చింది. దీనికి జాతీయ స్థాయిలో వచ్చిన గుర్తింపు ఈ వ్యవస్థ నాణ్యతను తెలియజేస్తుంది.

మొత్తం మీద చూస్తే... ఈ పాలనలో సాంఘిక సంక్షేమం రెండు స్థాయిల్లో పనిచేస్తోంది. ఒకటి తక్షణ అవసరాలకు స్పందించే సంక్షేమ చర్యలు. రెండోది, దీర్ఘకాలిక అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్న సాధికారత విధానాలు. ఈ రెండింటి సమన్వయం వల్లే ఈ వ్యవస్థ స్థిరంగా నిలబడే అవకాశం ఉంది.

చివరగా చెప్పాలంటే... సాంఘిక సంక్షేమాన్ని ఓ రాజకీయ నినాదంగా కాకుండా, ఒక వ్యవస్థాత్మక అభివృద్ధి నమూనాగా తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతోంది. ఈ మార్గం కొనసాగితే సమాజంలోని బలహీన వర్గాల జీవితాల్లో గుణాత్మక మార్పు రావడం అనివార్యం. ఇదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనలో కనిపిస్తున్న అసలు దిశ, అసలు బలం.



మద్దిపాటి వెంకటరాజు, ఎమ్మెల్యే



*"సూపర్ సిక్స్" పథకాలు కేవలం సంక్షేమం మాత్రమే కాకుండా, ఆర్థిక స్థిరత్వం, సామాజిక భద్రత, ఉపాధి సృష్టి అనే మూడు ప్రధాన లక్ష్యాలను సమన్వయం చేస్తున్నాయి. సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఈ పథకాలు ప్రజల జీవితాల్లో ప్రత్యక్ష మార్పును తీసుకువస్తున్నాయి. ఆయన పుట్టినరోజు సందర్భంగా ఆ ప్రగతి ప్రస్థానాన్ని ప్రస్థావించుకోవడం తెలుగు ప్రజలకు శుభదాయకం. ఈ పథకాల అమలు ఒక సాధారణ పరిపాలనా అంశం కాదు, ప్రజల జీవితాల్లో విశ్వాసం, భరోసా, అభివృద్ధి కలగలిపిన మార్పునకు ప్రతీకగా నిలుస్తోంది.*

## సూపర్ సిక్స్ అమలు, నమ్మకానికి నాంది

# సీబీఎన్ పాలనా ప్రస్థానంలో సాధించిన ప్రగతి

ఎన్నికల్లో బహిరంగంగా ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది. అర్హత ఉన్న ప్రతి కుటుంబాన్ని లక్ష్యంగా పెట్టుకుని మ్యానిఫెస్టో హామీలను అమలు చేస్తూ నిజాయితీ, భరోసా, ప్రజలకు ప్రాధాన్యతనిచ్చే పరిపాలనపై తిరిగి నమ్మకాన్ని పునరుద్ధరించింది. పిల్లలు, తల్లులు, రైతులు, యువత, ఉద్యోగం చేసే మహిళలు, గృహిణులు, ప్రతి వర్గానికీ ఈ పథకాలు ప్రత్యక్ష ప్రయోజనం అందిస్తున్నాయి.

**విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది తల్లికి వందనం**

'తల్లికి వందనం' పథకం ద్వారా 1వ తరగతి నుండి 12వ తరగతి (ఇంటర్మీడియట్) వరకు చదువుతున్న విద్యార్థులకు ఒక్కో విద్యార్థికి ప్రభుత్వం ఏటా రూ.15,000 అందిస్తోంది. ఈ పథకం 2024 జూన్ 12న ప్రారంభమై, అత్యధిక శాతం లబ్ధిదారులైన కుటుంబాలకు చేరింది. రాష్ట్రవ్యాప్తంగా 42.69 లక్షల మంది తల్లులకు రూ.10,000 కోట్ల మేర సాయం అందడం ఈ పథకం విస్తృత స్థాయిని తెలియజేస్తోంది.

**అన్నదాత సుఖీభవ రైతుకు రూ.20,000ల భరోసా**

రాష్ట్రంలోని ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20,000ల ఆర్థిక సహాయం అందించేలా ఈ పథకం రూపొందించారు. సాగు ఖర్చులు తగ్గించుకోవడం, ముందస్తు పెట్టుబడులు అందించడం వ్యవసాయ ప్రణాళికలను సులభంగా అమలు చేసుకోవడం కోసం ఈ సాయం ఉపయోగపడుతోంది. ఈ మొత్తాన్ని మూడు విడతలుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తోంది ప్రభుత్వం. 2025, ఆగస్టు 2వ తేదీన ప్రారంభమైన ఈ పథకం కింద ఇప్పటికే తొలి ఏడాది రూ.20 వేలను విజయవంతంగా రైతుల ఖాతాల్లో జమ చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రైతుల ఖాతాల్లో రూ.8,985.41 కోట్లు జమయ్యాయి. ఇందులో రాష్ట్ర వాటా రూ.6,510.18 కోట్లు, కేంద్ర వాటా రూ.2,425.23 కోట్లు. మొత్తం 46,85,838 మంది రైతులకు లబ్ధి చేకూరింది. విడతల వారీగా సాయం అందడం వల్ల అధిక వడ్డీ రుణాలపై ఆధారపడాల్సిన అవసరం తగ్గింది. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులకు రెండు విడతల్లో రూ.14,000 అందడం వల్ల ఆర్థిక ఒత్తిడి అంతగా కనిపించని స్థాయికి తగ్గింది.






**స్త్రీ శక్తి, మహిళల ఉచిత ప్రయాణం, ఆర్థిక ఆదా :**

స్త్రీశక్తి పథకం ద్వారా ఏపీఎస్ ఆర్టీసీకి చెందిన ఐదు రకాల బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తున్నారు. ఆగస్టు 15న ప్రారంభమైన ఈ పథకం విశేష ఆదరణ పొందింది. ఇప్పటివరకు 50 కోట్లకు పైగా ప్రయాణాలు నమోదయ్యాయి. ప్రతిరోజూ సగటున 7 లక్షల మంది మహిళలు ఈ సౌకర్యాన్ని వినియోగిస్తున్నారు. ఉద్యోగానికి వెళ్లే మహిళలకు నెలకు రూ.600 నుంచి రూ.2,000 వరకు ఆదా అవుతోంది. విద్యార్థినుల విషయంలో, ప్రయాణ దూరాన్ని బట్టి సంవత్సరానికి రూ.1,485 నుంచి రూ.8,760 వరకు ఆదా కనిపిస్తోంది. ఇది పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తోంది.

**దీపం-2తో మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు**

పెరుగుతున్న ఎల్పీజీ ధరల భారం నుంచి కుటుంబాలను ఆదుకోవడానికి సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించేలా దీపం-2 పథకం అమలులోకి తీసుకువచ్చారు. ఫిబ్రవరి 8 వరకు 3.64 కోట్లకు పైగా సిలిండర్లు పంపిణీ అయ్యాయి. ఇప్పటివరకు రూ.2,891 కోట్లు ఖర్చు అయ్యాయి.

**యువగళం నిధి, ఉపాధి, నిరుద్యోగ భృతి :**

యువత కోసం రూపొందించిన యువగళం నిధి పథకం ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల లక్ష్యంతో ముందుకు సాగుతోంది. State Investment Promotion Board (SIPB) ఇప్పటికే 12 సమావేశాలు నిర్వహించి రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులకు అనుమతులు ఇచ్చింది. ఇవి సుమారు 26 లక్షల ఉద్యోగ అవకాశాలను సృష్టించే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ఇప్పటివరకు 6.28 లక్షల ఉద్యోగాలు సాకారమయ్యాయి.

**అడబిడ్డ నిధి, నెలకు రూ.1,500 ఆర్థిక సాయం:**

18 ఏళ్లు పైబడిన మహిళలకు నెలకు రూ.1,500 అందించేలా ఈ పథకం రూపొందించారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి మందికి పైగా మహిళలకు లబ్ధి చేకూర్చడం లక్ష్యం. ఈ పథకం ఇంకా ప్రారంభ దశలో ఉన్నప్పటికీ అమలు వ్యవస్థ ఇప్పటికే సిద్ధమైంది.

**ఎన్టీఆర్ భరోసా, లబ్ధిదారుల కళ్లల్లో ఆనందం :**

మొత్తం 65.49 లక్షల మంది లబ్ధిదారులకు 21 నెలల్లోనే రూ.60 వేల కోట్లకు పైగా ప్రభుత్వం ఖర్చు చేసింది.

సామాజిక పింఛన్ రూ.3,000 నుంచి రూ.4,000కు, దివ్యాంగులకు రూ.6,000కు పెంచింది. కిడ్నీ, తలసేమియా బాధితులకు రూ.10,000, మంచానికే పరిమితమైన వారికి రూ.15,000 అందిస్తున్నారు.

**అన్న క్యాంటీన్లు, రూ.5కే భోజనం :**


2014-19లో ప్రారంభమైన అన్న క్యాంటీన్లను తిరిగి పునరుద్ధరించి ప్రస్తుతం 107 నగరాల్లో 207 క్యాంటీన్లు ప్రారంభించారు. రోజూ 2.10 లక్షల మంది భోజనం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మరో 62 క్యాంటీన్లు ప్రారంభించారు. మొత్తంగా 269 క్యాంటీన్ల ద్వారా పేదలకు రూ.5కే భోజనం అందుతోంది.

**సంక్షేమం దాటి సమగ్రాభివృద్ధి వైపు :**

మొత్తంగా "సూపర్ సిక్స్" పథకాలు కేవలం సంక్షేమం మాత్రమే కాకుండా, ఆర్థిక స్థిరత్వం, సామాజిక భద్రత, ఉపాధి సృష్టి అనే మూడు ప్రధాన లక్ష్యాలను సమన్వయం చేస్తున్నాయి. సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఈ పథకాలు ప్రజల జీవితాల్లో ప్రత్యక్ష మార్పును తీసుకువస్తున్నాయి. ఆయన పుట్టినరోజు సందర్భంగా ఈ పథకాల అమలు ఒక సాధారణ పరిపాలనా అంశం కాదు, ప్రజల జీవితాల్లో విశ్వాసం, భరోసా, అభివృద్ధి కలగలిపిన మార్పునకు ప్రతీకగా నిలుస్తోంది.



గురజాల మాల్యాద్రి
చైర్మన్, తెలుగుదేశం పార్టీ నాలెడ్జి సెంటర్




ప్రత్యేక సంచిక

**ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించడంలో చంద్రబాబునాయుడు కృషి చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఒకప్పుడు వలసలకు నిలయమైన ఈ ప్రాంతం కూటమి ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలతో నేడు లక్షల మందికి ఉపాధి కల్పించే ప్రాంతంగా మారుతోంది. విశాల తీర ప్రాంతం కలిగిన ఈ ప్రాంతంలో వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ మౌలిక సదుపాయాల కల్పనకు చంద్రబాబునాయుడు పెద్ద పీట వేస్తున్నారు. విశాఖపట్నాన్ని ఆర్థిక నగరంగా తీర్చిదిద్దుతూ తీర ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తున్నారు. ప్రశాంతతకు మారుపేరుగా నిలిచే ఉత్తరాంధ్రను వైసీపీ నాయకులు గంజాయికి, గొడవలకు, భూ కబ్జాలకు, బెదిరింపులకు కేంద్రంగా మార్చారు. ఐదేళ్లు అధికారం అడ్డం పెట్టుకొని ఉత్తరాంధ్రలో ఇసుక నుంచి మైనింగ్ వరకు అక్రమంగా దోచుకున్నారు.**

## చంద్రన్న విజన్.. పెట్టుబడిదారులకు ప్రో విజన్

# జాబ్ క్రియేటివిటీ హబ్‌గా ఉత్తరాంధ్ర




ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించడంలో చంద్రబాబునాయుడు కృషి చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఒకప్పుడు వలసలకు నిలయమైన ఈ ప్రాంతం కూటమి ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలతో నేడు లక్షల మందికి ఉపాధి కల్పించే ప్రాంతంగా మారుతోంది. విశాల తీర ప్రాంతం కలిగిన ఈ ప్రాంతంలో వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ మౌలిక సదుపాయాల కల్పనకు చంద్రబాబునాయుడు పెద్ద పీట వేస్తున్నారు. విశాఖపట్నాన్ని ఆర్థిక నగరంగా తీర్చిదిద్దుతూ తీర ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తున్నారు. పెట్టుబడులు సదస్సులతో లక్షల కోట్లు రూపాయలు ఆకర్షించి ఐటీ హబ్‌గా తీర్చిదిద్దుతున్నారు.

**భోగాపురం ఎయిర్ పోర్టు:**

ఉత్తరాంధ్ర ప్రజల కలల ప్రాజెక్టు భోగాపురం ఎయిర్ పోర్టు. 2015లోనే ఈ ప్రాజెక్టుకు చంద్రబాబు నాయుడు గారు నాంది పలికారు. భూసేకరణకు నోటిఫికేషన్ ఇచ్చి సుమారు 2500 ఎకరాలు సేకరించి.. అభివృద్ధి పనులకు పునాది రాయి వేశారు. ఆ తరువాత వచ్చిన జగన్ ప్రభుత్వం సుమారు 500 ఎకరాలు తగ్గించింది. నిధులు సమకూర్చకపోవడంతో పనులు నత్తనడకన సాగాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత మరల భోగాపురం ఎయిర్ పోర్టులు పురోగతి ఊపందుకున్నాయి. ఇప్పటికే ట్రయల్ రన్ పూర్తి చేయగా.. ఈ జూలై నాటికి ప్రారంభించడానికి సిద్ధంగా ఉంది.

**గూగుల్ డేటా సెంటర్ :**

విశాఖ నగరానికి తలమానికం గూగుల్ డేటా సెంటర్.. చంద్రబాబునాయుడు బ్రాండ్, లోకేష్ గారి కృషికి దక్కిన గొప్ప విజయం ఈ డేటా సెంటర్. సుమారు రూ.1.25 లక్షల కోట్ల పెట్టుబడితో ప్రపంచంలో రెండో అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటుకు విశాఖ తీరాన్ని ఆ సంస్థ ఎంపిక చేసుకుంది. అనకాపల్లిలో ఆర్సెలార్ మిత్తల్ స్టీల్ ప్లాంట్ రూ.1.36 లక్షల కోట్లు పెట్టుబడితో ముందుకు రాగా.. ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు భూమి పూజ చేశారు. టీసీఎస్, కాగ్నిజెంట్, రహేజా, సత్వా వంటి బహుళ కంపెనీలు వేల కోట్లు పెట్టుబడులు పెడుతున్నాయి. నాడు జగన్ విధ్వంసంతో తరలిపోయిన అనేక కంపెనీలు నేడు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నాయి. ఈ కంపెనీల రాకతో ఉత్తరాంధ్ర భవిష్యత్ పూర్తిగా మారిపోనుంది.

**విశాఖలో పెట్టుబడి సదస్సు :**

వైసీపీ ప్రభుత్వ విధాన పరమైన నిర్ణయాలతో దెబ్బతిన్న రాష్ట్ర బ్రాండ్‌ను చంద్రబాబునాయుడు పునరుద్ధరిస్తున్నారు. తిరిగి పునరుద్దరిస్తున్నారు. విశాఖ సీఐఐ సదస్సుతో ప్రపంచ దృష్టిని ఆకర్షించి సుమారు రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులతో 613 ఒప్పందాలు చేసుకున్నారు. వీటితో సుమారు 16 లక్షలపైనా ఉద్యోగాలు రానున్నాయి. అలానే జగన్ విధ్వంసంతో ఉత్తరాంధ్ర నుంచి తరలిపోయిన అనేక కంపెనీలతో సంప్రదింపులు జరిపి తిరిగి పెట్టుబడులు పెట్టేలా కృషి చేస్తున్నారు. రిషికొండ ఐటీ హబ్‌లో తరలిపోయిన అనేక పరిశ్రమలు నేడు చంద్రబాబు నాయుడు మీద ఉన్న నమ్మకంతో తిరిగి వస్తున్నాయి.

ఉత్తరాంధ్ర రూపురేఖలు మార్చిన చంద్రన్న : ఒకప్పుడు వలసలకు కేరాఫ్‌గా ఉండే ఉత్తరాంధ్రను నేడు చంద్రబాబు నాయుడు సమూలంగా అభివృద్ధి చేస్తున్నారు. రోడ్లు, పోర్టులు అభివృద్ధి చేసి రవాణా సదుపాయాలు కల్పిస్తున్నారు. ఎన్నికల లబ్ధి కోసం మూలపేట పోర్టుకు జగన్ శంకుస్థాపన చేసి నిధులు సమకూర్చక పోవడంతో కేవలం 22శాతం పనులు మాత్రమే జరిగాయి. నేడు చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టిన తరువాత పనులు పరుగులు పెట్టించారు. ప్రస్తుతం 75శాతం పనులు పూర్తి చేసుకొని ప్రారంభానికి సిద్ధంగా ఉంది. మత్స కారులకు వేట నిషేద సమయంలో ఆర్థిక ఇబ్బందులు ఉండకూడదని రూ.20వేలు ఇస్తున్నారు. సబ్సిడీపై డీజిల్ ఇచ్చి జెట్టీలు, మరబోటులు సైతం రాయితీ కింద ఇచ్చి వారికి అన్ని రకాలుగా ఆర్థిక దన్నుగా నిలబడుతున్నారు. ఈ విధానాలతో ఉత్తరాంధ్రలో అనేక వేల మత్స కారుల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయి.

మౌలిక సదుపాయాల కల్పన: వెనుకబడిన ఉత్తరాంధ్రలో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ.. ఈ ప్రాంతాన్ని అన్నీ రకాలుగా అభివృద్ధి చేస్తున్నారు. ముఖ్యంగా విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు కృషి చేసి.. పరిపాలన భవనం పూర్తి చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను ఆర్థికంగా ఆదుకునేందుకు కేంద్రం నుంచి రూ.11,440 కోట్లు నిధులు సాధించారు. అరకు కాఫీ సాగు విస్తరణ లక్ష ఎకరాల నుంచి 2లక్షల ఎకరాలకు పెంచి రూ.526 కోట్లు ఖర్చు చేశారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పనులు పరుగులు పెట్టించి... 2027 నాటికి ఉత్తరాంధ్రకు గోదావరి జలాలను తీసుకొస్తున్నారు. విజయనగరంలో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం, శ్రీకాకుళంలో ఐఐఐటీ, భావనపాడు ఓడరేవు, డయాలసిస్ కేంద్రాలు, కిడ్నీ ఆస్పత్రి, వంశధార--బాహుదా అనుసంధానం, వంశధార రిజర్వాయర్ పూర్తి, చీపురుపల్లి ప్లై ఓవర్ ఇలా అనేక ప్రాజెక్టులు పూర్తి కావడంలో చంద్రబాబు నాయుడు కృషి ఉన్నతమైంది.


**ఉత్తరాంధ్రలో వైసీపీ దోపిడి :**

ప్రశాంతతకు మారుపేరుగా నిలిచే ఉత్తరాంధ్రను వైసీపీ నాయకులు గంజాయికి, గొడవలకు, భూ కబ్జాలకు, బెదిరింపులకు కేంద్రంగా మార్చారు. ఐదేళ్లు అధికారం అడ్డం పెట్టుకొని ఉత్తరాంధ్రలో ఇసుక నుంచి మైనింగ్ వరకు అక్రమంగా దోచుకున్నారు. అడవులను చెరపట్టి అక్రమ మైనింగ్ చేసి.. విలువైన వృక్ష సంపదను కాజేశారు. మూడు రాజధానుల పేరుతో జగన్ రెడ్డి ప్రజలను మోసం చేసి, రుషి కొండలో రూ.500 కోట్లతో విలాసవంతమైన ప్యాలస్‌లు నిర్మించుకున్నాడు. చదరపు అడుగుకు ఏకంగా రూ.35,000 వేలు వరకు ఖర్చు చేశాడు. ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులపై చంద్రబాబు నాయుడు రూ.1,832 కోట్లు ఖర్చు చేయగా... వైసీపీ ప్రభుత్వం వాటిని గాలికి వదిలింది. రైల్వే జోన్, మెట్రో ప్రాజెక్టులు, భోగాపురం ఎయిర్‌పోర్టు, ట్రైబల్ యూనివర్సిటీ వంటి కీలక ప్రాజెక్టులను జగన్ ప్రభుత్వం అటకెక్కించింది.



గౌతు శిరీష, ఎమ్మెల్యే

చైతన్యరథం
ప్రత్యేక సంచిక
సోమవారం 20 ఏప్రిల్ 2026

**కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు కేవలం సంఖ్యల ప్రదర్శనగా కాకుండా, సమాజంలోని ప్రతి వర్గాన్ని స్పృశించే విధంగా రూపుదిద్దుకున్న సమగ్ర విధానంగా కనిపిస్తున్నాయి. ఆర్థిక పరిమితులు, గతంలో ఏర్పడిన అప్పుల భారాన్ని ఎదుర్కొంటూనే ఈ స్థాయిలో సంక్షేమం కొనసాగించడం ఒకవైపు పరిపాలనా సామర్థ్యాన్ని, మరో వైపు ప్రణాళికాబద్ధమైన ఆర్థిక నిర్వహణను స్పష్టంగా చూపిస్తోంది.**

## సంక్షేమ ఫలాల రథసారథి.. అభివృద్ధి తీరాల వారధి

# చంద్రబాబు పాలన.. ఆనందాల అవధి




ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు కేవలం పథకాల విస్తరణగా కాకుండా ఒక సమగ్ర పాలనా నమూనాగా రూపుదిద్దుకుంటున్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం చేపట్టిన చర్యలు ఒకవైపు తక్షణ సామాజిక అవసరాలను తీర్చుతూ మరోవైపు దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వం, అభివృద్ధి లక్ష్యాలను సమాంతరంగా ముందుకు తీసుకెళ్తున్నాయి.

ప్రత్యేకంగా పెన్షన్ పంపిణీ, రైతు మద్దతు పథకాలు, మహిళా సంక్షేమ కార్యక్రమాలు, విద్యార్థులకు ఆర్థిక భరోసా, ఆరోగ్య భద్రత, ఉపాధి సృష్టి, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అన్ని రంగాల్లో ప్రభుత్వం భారీ స్థాయిలో నిధులను వినియోగిస్తోంది. సంక్షేమాన్ని కేవలం రాజకీయ హామీగా కాకుండా, ఒక వ్యవస్థీకృత ఆర్థిక, సామాజిక మద్దతు నిర్మాణంగా మార్చే ప్రయత్నం స్పష్టంగా కనిపిస్తోంది.

ఈ నేపథ్యంలో... వివిధ పథకాల కింద ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులు, అమలు పరిధిని పరిశీలిస్తే రాష్ట్రంలో సంక్షేమ వ్యయం కొత్త స్థాయికి చేరినట్టు అర్థమవుతోంది. కింది వివరాలు ఈ పథకాల ఆర్థిక పరిమాణాన్ని, విస్తృతిని స్పష్టంగా తెలియజేస్తాయి.

22 నెలల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనలో కూటమి ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలోనూ అనేక విజయాలు సాధించింది. సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం, సుపరిపాలనతో పతనం నుండి ప్రగతివైపు... రాష్ట్ర పునర్నిర్మాణం కోసం అనునిత్యం పనిచేస్తోంది. అనేక సవాళ్లను అధిగమించి ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ పునరుద్ధరణతో ప్రజల ఆశలు నెరవేర్చుతూ స్వర్ణాంధ్ర విజన్ 2047 ద్వారా తలసరి ఆదాయం రూ.55 లక్షల పెంపునకు బాటలు వేస్తోంది. 22 నెలల్లోనే సూపర్ సిక్స్ హామీలు 90 నెరవేర్చింది. గత ప్రభుత్వం 85 శాతం హామీలు ఎగనామం పెట్టింది.

**తల్లికి వందనం:** రూ.10,090 కోట్లు తల్లుల ఖాతాల్లో జమ. 67.27 లక్షల మంది విద్యార్థులకు సాయం

స్త్రీ శక్తి: 50 కోట్లకు పైగా ఉచిత బస్సు ప్రయాణాలు. రూ.1,532 కోట్లు ఖర్చు.

**దీపం-2 పథకం :** ఏడాదికి 3 ఉచిత సిలిండర్ల పంపిణీ. ఇప్పటికి 3.64 కోట్ల సిలిండర్లు అందజేత. ఇందుకు రూ.2,891 కోట్లు వ్యయం (ఫిబ్రవరి 8, 2026 వరకు)

**అన్నదాత సుఖీభవ:** 46 లక్షల మంది రైతులకు... తొలి ఏడాది మూడు విడతల్లో రూ.8,985.41 కోట్లు

**మెగా డీఎస్సీ:** ముఖ్యమంత్రి తొలి సంతకం. 15,941 టీచర్ పోస్టుల భర్తీ- 5,757 కానిస్టేబుళ్ల నియామకం- రూ.21 లక్షల కోట్ల పెట్టుబడుల ఆకర్షణ-25 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన

పీ4: 10 లక్షల మంది మహిళలకు రూ.50 వేల నుండి రూ.2 లక్షల వరకు లబ్ధి చేకూర్చింది.

**ఎన్టీఆర్ భరోసా :** ప్రతి నెలా 63 లక్షల మందికి పింఛన్లు. 22 నెలల్లో రూ.60వేల కోట్లు వ్యయం. దేశంలో అత్యధిక మొత్తంలో అత్యధిక మందికి పింఛన్లు ఇస్తున్న రాష్ట్రంగా రికార్డు.

దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం. వీరు ఎక్కడైనా పింఛను తీసుకునే అవకాశం.

**మత్స్యకార సేవ:** ఏడాదికి 20 వేల చొప్పున 1.25 లక్షల మందికి రూ.250 కోట్లు.

నాయీ బ్రాహ్మణులకు నెలకు రూ.25వేలు. జూనియర్ లాయర్లకు రూ.10వేలు గౌరవ వేతనం చెల్లింపు.

**నేతన్నలకు ఉచిత విద్యుత్:** మర మగ్గాలకు నెలకు 500 యునిట్ల ఉచిత విద్యుత్తు-11,488 మందికి లబ్ధి, మగ్గాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు- 93 వేల మందికి లబ్ధి

గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపుల కేటాయింపు

స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు

ఆటో డ్రైవర్ల సేవలో ఏడాదికి రూ.15,000. రూ.436 కోట్లు జమ, 2.90 లక్షల మందికి లబ్ధి

అన్న క్యాంటీన్లు: రాష్ట్రవ్యాప్తంగా నగరం, పట్టణాల్లో 207, గ్రామీణ ప్రాంతాల్లో 62 అందుబాటులో ఉన్నాయి.

**ఎస్సీ వర్గీకరణ:** వివాదాలకు తావివ్వకుండా అన్ని వర్గాలకు సమన్యాయం

8,427 మంది పాస్టర్లకు నెలకు రూ.5,000 చొప్పున గౌరవ వేతనం

ఇమామ్‌లకు నెలకు రూ.10,000, మౌజన్లకు రూ.5,000 చొప్పున గౌరవ వేతనం

అర్చకులకు వేతనం నెలకు రూ.15,000కు పెంపు

పాఠశాల విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు, సర్వేపల్లి రాధాకృష్ణ కిట్లు పంపిణీ

**సంజీవని ప్రాజెక్టు :** ఈ యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా రాష్ట్రంలోని ప్రతి పౌరునికీ రూ.2.5 లక్షల సమగ్ర ఆరోగ్య బీమా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న 1.43 కోట్ల కుటుంబాలకు రూ.25 లక్షల వరకు ఆరోగ్య భద్రత

సివిల్ సప్లయిస్ బలోపేతం నాణ్యమైన సరుకులు పంపిణీ ప్రజలకు అందుబాటులో రేషన్ దుకాణాలు జొన్నలు, రాగులు, గోధుమలు, కందిపప్పు... వంటి పౌష్టికాహారం పంపిణీ, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ.

“వన్ ఫ్యామిలీ – వన్ ఎంటర్ప్రెన్యూర్‌లో భాగంగా తొలి దశలో లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలు

20 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్. బీసీలకు రూ.20వేల అదనపు సాయం

అంగన్వాడీ కార్యకర్తలు, ఆశాలకు గ్రాట్యుటీ అమలు- బాలింతలకు ఎన్టీఆర్ బేబీ కిట్లు

వాట్సప్ గవర్నెన్స్-మన మిత్ర ద్వారా 921 సేవలు

దాదాపు 90 కేంద్ర పథకాల పునరుద్ధరణ... కేంద్ర నిధుల సద్వినియోగం.. పేద వర్గాలకు మేలు.

మహిళలకు లక్ష కుట్టు మిషన్ల పంపిణీ- కుప్పంలో 5,555 ఈ-సైకిళ్లు (రూ.11వేల సబ్సిడీ)

రికార్డ్ స్థాయిలో ధాన్యం సేకరణ, 24 గంటల్లో డబ్బులు జమ. 2024-25లో 55లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ - టమోటా రూ.13వేల కోట్లు రైతులకు జమ-2025-26 ఖరీఫ్ లో 44లక్షల టన్నుల ధాన్యం సేకరణ

ఆర్థిక కష్టాలు ఉన్నా ప్రభుత్వ ఉద్యోగులకు, బకాయిలు, డిఎ, టిఎ, సరెండర్ లీవ్‌లు, బెనిఫిట్స్ చెల్లింపు - ఆరోగ్యశ్రీ, పెండింగ్ బిల్లుల వంటి రూ.40వేల కోట్ల బకాయిలు చెల్లింపు.

ఇక్కడ గమనించాల్సిన ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈ పథకాలు ఏదో ఒక విభాగానికి పరిమితమైనవి కావు. పెన్షన్ పంపిణీ నుండి వ్యవసాయం వరకు, విద్య నుంచి ఆరోగ్యం వరకు, మహిళా సంక్షేమం నుంచి ఉపాధి సృష్టి వరకు అన్ని రంగాల్లో సమాంతరంగా అమలు జరుగుతోంది. ఇది సంక్షేమాన్ని విడివిడిగా అమలు చేసే పద్ధతి కాకుండా ఒక సమగ్ర పాలనా నిర్మాణంగా అమలు చేసే ప్రయత్నాన్ని సూచిస్తోంది.


మొత్తం పరిశీలిస్తే... కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు కేవలం సంఖ్యల ప్రదర్శనగా కాకుండా, సమాజంలోని ప్రతి వర్గాన్ని స్పృశించే విధంగా రూపుదిద్దుకున్న సమగ్ర విధానంగా కనిపిస్తున్నాయి. ఆర్థిక పరిమితులు, గతంలో ఏర్పడిన అప్పుల భారాన్ని ఎదుర్కొంటూనే ఈ స్థాయిలో సంక్షేమం కొనసాగించడం ఒకవైపు పరిపాలనా సామర్థ్యాన్ని, మరో వైపు ప్రణాళికాబద్ధమైన ఆర్థిక నిర్వహణను స్పష్టంగా చూపిస్తోంది.

ప్రత్యేకంగా మహిళలు, రైతులు, కార్మికులు, విద్యార్థులు, వృద్ధులు వంటి వర్గాల అవసరాలను సమాంతరంగా పరిష్కరించే విధంగా తీసుకున్న నిర్ణయాలు సంక్షేమాన్ని ఒక స్థిరమైన అభివృద్ధి పునాదిగా మార్చే దిశగా సాగుతున్నాయి. తక్షణ ఉపశమనం కలిగించే పథకాలతో పాటు ఉపాధి సృష్టి, పెట్టుబడుల ఆకర్షణ, మౌలిక వసతుల అభివృద్ధి వంటి దీర్ఘకాలిక లక్ష్యాలను కలిపి అమలు చేయడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వం తీసుకురావాలనే స్పష్టమైన దిశ కనిపిస్తోంది.

ఇది చూసినప్పుడు, “సంక్షేమం-అభివృద్ధి” అనే ద్వంద్వ లక్ష్యాలను సమన్వయం చేస్తూ, సమాజంలోని ప్రతి వర్గానికీ చేరువయ్యే పాలనా విధానం అమలులో ఉందని అర్థమవుతుంది. ప్రజల జీవితాల్లో ప్రత్యక్ష మార్పులు తీసుకురావడమే కాకుండా, రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన ఆర్థిక, సామాజిక పునాది వేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలో మన చంద్రన్న నాయకత్వంలో కొనసాగుతున్న ఈ సంక్షేమ యజ్ఞం కేవలం ప్రస్తుత అవసరాలను తీర్చడమే కాకుండా, రానున్న తరాలకు ఒక స్థిరమైన, సమాన అవకాశాల ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి మార్గదర్శకంగా నిలుస్తోందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.



**బైరెడ్డి శబరి, నంద్యాల ఎంపీ**





**'నారీ శక్తి వందన'కు చంద్రబాబు పిలుపు**
**రాజకీయాలకు అతీతమైన మేలుకొలుపు**
**ఈ నేపథ్యంలో మహిళా సాధికారతపై తన స్థిరమైన నిబద్ధతను మరొకసారి చాటుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు రాసిన లేఖ ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది. మహిళలకు చట్టసభల్లో మూడో వంతు రిజర్వేషన్లు కల్పించే 'నారీ శక్తి వందన్ అధినియమ'కు పార్లమెంట్‌లో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.**

# మహిళా శక్తి వికాసానికి దిక్సూచి సీబీఎన్





"యత్ర నార్యస్తు పూజ్యతే రమంతే తత్ర దేవతాః" అని భారతీయ సంప్రదాయం చెప్పిన విలువలను పాలనలో ప్రతిబింబింపజేసిన నాయకుల్లో చంద్రబాబు ముందుంటారు. మహిళా సంక్షేమం అనే పరిమితిని దాటి మహిళలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా బలోపేతం చేయాలన్న సమగ్ర దృష్టితో ఆయన తీసుకున్న నిర్ణయాలు ఆంధ్రప్రదేశ్‌ను దేశానికి ఆదర్శంగా నిలిపాయి. మహిళలు "లబ్ధిదారులు" మాత్రమే కాదు "సంపద సృష్టికర్తలు" కావాలన్న భావన ఆయన పాలనలో స్పష్టంగా కనిపిస్తుంది. ఈ దృక్పథం వల్లే గ్రామీణ కుటుంబాల నుంచి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ వరకు మహిళల పాత్ర గణనీయంగా పెరిగింది.

## సేవింగ్స్ నుంచి స్టార్టప్స్ వరకు డ్వాక్రా మహిళల ఆర్థిక విప్లవం

గ్రామీణ మహిళల జీవితాల్లో అసలైన మార్పు తీసుకువచ్చింది స్వయం సహాయక సంఘాల ఉద్యమం. ఉమ్మడి రాష్ట్రంలోనే 4.73 లక్షల డ్వాక్రా సంఘాలు, సుమారు 65.11 లక్షల మహిళా సభ్యులతో ఏర్పడడం ఒక సామాజిక విప్లవం. దేశవ్యాప్తంగా ఉన్న ూ౦+ సభ్యుల్లో సగం వరకూ ఆంధ్రప్రదేశ్ నుంచే ఉండటం ఆ ఉద్యమం వ్యాప్తిని తెలియజేస్తుంది. బ్యాంకు లింకేజీ ద్వారా మహిళలకు రూ.68,830 కోట్లకు పైగా రుణాలు అందించగా, 2014–19 కాలంలో 98% రుణాలు తిరిగి చెల్లించడం మహి ళల ఆర్థిక క్రమశిక్షణకు నిదర్శనం. 'చేయూత' కింద 86.04 లక్షల మహిళలకు రూ.8,604 కోట్లు, 'పసుపు–కుంకుమ' కింద 97.94 లక్షల మహిళలకు రూ.9,794 కోట్లు అందించడం ద్వారా ఒక్కో సభ్యురాలికి రూ.20,000 వరకు నేరుగా ఆర్థిక సాయం అందింది. ఈ విధానాలు మహిళలను పొదుపు దశ నుంచి సూక్ష్మ వ్యాపారాలు, చిన్న పరిశ్రమల దిశగా తీసుకెళ్లాయి.

## సంక్షేమం బాటలో భద్రత, మహిళల జీవితాల్లో మార్పు

మహిళా సాధికారతను సమగ్రంగా చూడటం చంద్రబాబు పాలన ప్రత్యేకత. 'దీపం' పథకం ద్వారా ఉమ్మడి రాష్ట్రంలోనే 32.68 లక్షల గ్యాస్ కనెక్షన్లు, తర్వాతి దశల్లో కలిపి 40 లక్షలకు పైగా కుటుంబాలకు అందించడం మహిళల ఆరోగ్యాన్ని కాపాడింది. మాతా–శిశు సంక్షేమంలో 'అన్న అమృతహస్తం' ద్వారా లక్షలాది గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించగా, 'తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్' కింద 279 వాహనాల ద్వారా వేలాది మహిళలకు సురక్షిత రవాణా కల్పించారు. విద్యా రంగంలో 15.96 లక్షల బాలికలకు కిశోరి వికాసం శిక్షణ, 5.63 లక్షల సైకిళ్ల పంపిణీ వంటి కార్యక్రమాలు విద్యావ్యాప్తికి దోహదపడ్డాయి. అంగన్వాడీ వర్కర్ల వేతనాలను రూ.7,500 నుంచి రూ.11,500కు, ఆశా వర్కర్ల వేతనాలను రూ.1,200 నుంచి రూ.3,000కు పెంచడం ద్వారా లక్షలాది మహిళా కార్మికులకు గౌరవప్రద జీవనం కల్పించారు. 2024 తర్వాత బడ్జెట్‌లో మహిళా సంక్షేమానికి రూ.4,582 కోట్లు, 'తల్లికి వందనం' కింద 42.69 లక్షల తల్లులకు రూ.8,745 కోట్లు, ఉచిత బస్సు పథకం ద్వారా రోజుకు 15–25 లక్షల మహిళలకు ప్రయోజనం కల్పించడం కొనసాగుతున్న దృష్టిని చూపిస్తున్నాయి.

## రాజకీయ సాధికారత-నిర్ణయాధికారంలో మహిళల ఎదుగుదల

మహిళల నిజమైన సాధికారత రాజకీయ భాగస్వామ్యంతోనే సాధ్యం. ఈ దిశగా స్థానిక సంస్థల్లో, విద్య–ఉద్యోగాల్లో 33.33% రిజర్వేషన్ అమలు చేయడం ద్వారా లక్షలాది మహిళలు ప్రజా ప్రతినిధులుగా ఎదిగారు. రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా మహిళా ప్రాతినిధ్యం పెరగడంలో ఈ విధానాలు ప్రభావం చూపాయి. ఒకప్పుడు ఇంటికే పరిమితమైన మహిళలు నేడు సర్పంచ్‌లు, మేయర్లు, ప్రజా ప్రతినిధులుగా నిర్ణయాల్లో భాగస్వాములవుతున్నారు. మహిళా భద్రతలో కూడా టెక్నాలజీ వినియోగం.. షీటీంల బలోపేతం, జీపీఎస్ పర్యవేక్షణ, వేగవంతమైన స్పందన వ్యవస్థలు.. మహిళల్లో నమ్మకాన్ని పెంచాయి. మహిళలపై నేరాలు 3.81% తగ్గడం, గౌరవానికి భంగం కలిగించే ఘటనలు 7.7% తగ్గడం భద్రతా చర్యల ఫలితంగా చూడవచ్చు.

మహిళలను లబ్ధిదారులుగా చూడటం సులభం... వారిని శక్తిగా మార్చడం నాయకత్వం. ఆర్థిక స్వావలంబన నుంచి సామాజిక భద్రత, అక్కడి నుంచి రాజకీయ సాధికారత వరకు మహిళలను ప్రతి దశలో ముందుకు నడిపించే సమగ్ర దృష్టి చంద్రబాబు పాలనలో కనిపించింది. మహిళా శక్తిని నమ్మిన నాయకత్వం సమాజాన్ని ఎలా మార్చగలదో ఆంధ్రప్రదేశ్ అను భవం చెప్తోంది. మహిళలు బలపడితే కుటుంబం బలపడుతుంది. కుటుంబం బలపడితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. ఆ మార్గాన్ని చూపించిన దూరదృష్టి నాయకత్వానికి ఈ సందర్భంలో సమీక్షతో పాటు గుర్తింపు అవసరం అని చంద్రబాబు చాటిచెప్పారు.

పార్టీ వ్యవస్థలో కూడా మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పించిన నాయకుడిగా చంద్రబాబు గుర్తింపు పొందారు. తెలుగుదేశం పార్టీలో మహిళల పాత్రను కేవలం సభ్యత్వానికి పరిమితం చేయకుండా నిర్ణయాత్మక స్థాయిల్లోనూ భాగస్వామ్యం కల్పించేలా చర్యలు తీసుకున్నారు.

పార్టీ కమిటీల్లో మహిళలకు గణనీయమైన ప్రతినిధిత్వం కల్పించారు. రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిల్లో మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించారు. మహిళలను పార్టీ కీలక పదవుల్లో నియమించి పాలనలో వారి పాత్రను పెంచారు. మహిళా విభాగాన్ని బలోపేతం చేసి స్వతంత్రంగా కార్యక్రమాలు నిర్వహించేలా అవకాశాలు ఇచ్చారు. ఈ విధంగా పార్టీ అంతర్గత వ్యవస్థలో కూడా మహిళలకు అవకాశాలు పెంచడం ద్వారా, రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యాన్ని విస్తృతం చేయడంలో చంద్రబాబు కీలక పాత్ర పోషించారు.

## 'నారీ శక్తి వందన్'కు చంద్రబాబు పిలుపు రాజకీయాలకు అతీతమైన మేలుకొలుపు


ఈ నేపథ్యంలో మహిళా సాధికారతపై తన స్థిరమైన నిబద్ధతను మరొకసారి చాటుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు రాసిన లేఖ ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది. మహిళలకు చట్టసభల్లో మూడో వంతు రిజర్వేషన్లు కల్పించే 'నారీ శక్తి వందన్ అధినియమ్'కు పార్లమెంట్‌లో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.

ఏప్రిల్ 16ను భారత ప్రజాస్వామ్యంలో చారిత్రాత్మక దినంగా పేర్కొంటూ... ఈ చట్టం సమానత్వానికి బాటలు వేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళల భాగస్వామ్యం పెరిగినప్పుడే నిజమైన ప్రగతి సాధ్యమని స్పష్టం చేశారు. ఇది రాజకీయాలకు అతీతమైన జాతీయ బాధ్యత అని ఆయన లేఖలో పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు, ఎంపీలు ఈ చారిత్రాత్మక అవకాశాన్ని వినియోగించుకోవాలని, మహిళా సాధికారతకు ఒకే స్వరం వినిపించాలని కోరారు.

ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో ఈ బిల్లు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొంటూ... మహిళా శక్తికి గౌరవం తెలిపే ఈ చట్టాన్ని సమష్టిగా బలపరుద్దామని ఆయన విజ్ఞప్తి చేశారు. మహిళలు బలపడితేనే దేశం బలపడుతుందన్న భావనను మరోసారి ఆయన గుర్తు చేశారు.



కావలి గ్రీష్మ, ఎమ్మెల్సీ




క్లిష్ట పరిస్థితుల్లో, అపారమైన పాలనా అనుభవం కలిగిన నవ్యాంధ్ర నిర్మాత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర పగ్గాలు చేపట్టిన వెంటనే రెవెన్యూ వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేసేందుకు నడుం బిగించారు. ప్రభుత్వానికి అందుతున్న ప్రజా ఫిర్యాదుల్లో ఏకంగా 70 శాతం కేవలం భూ వివాదాలకు సంబంధించినవే ఉండటం చూస్తుంటే గత ప్రభుత్వ పెద్దల నీడలో ఆస్తుల అన్యాక్రాంతం ఏ స్థాయిలో 'సంస్థాగత దోపిడీ'గా మారిందో స్పష్టంగా అర్థమవుతోంది. వ్యవస్థలను ధ్వంసం చేసిన పాలకుల వల్ల చెదిరిపోయిన నమ్మకాన్ని పునరుద్ధరిస్తూ చంద్రబాబునాయుడు తీసుకువచ్చిన విప్లవాత్మక సంస్కరణలు నేడు ప్రతి భూ యజమానికీ ఒక ఉక్కు కవచంలా మారాయి.

# ఆంధ్రప్రగతికి 'రెవెన్యూ' రక్షణ కవచం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో చీకటిపాలన అంతమై, ధర్మం పునరుద్ధరించబడే సరికొత్త వ్యవస్థల పునర్నిర్మాణ విప్లవం మొదలైంది. గత ఐదేళ్ల వైసీపీ అరాచక పాలనలో సామాన్యుడి ఆస్తికి రక్షణ కరువై, సొంత భూమిపై హక్కు కోసం సామాన్యుడు రోదించాల్సిన దుస్థితి నెలకొంది. అటువంటి క్లిష్ట పరిస్థితుల్లో, అపారమైన పాలనా అనుభవం కలిగిన నవ్యాంధ్ర నిర్మాత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర పగ్గాలు చేపట్టిన వెంటనే రెవెన్యూ వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేసేందుకు నడుం బిగించారు. ప్రభుత్వానికి అందుతున్న ప్రజా ఫిర్యాదుల్లో ఏకంగా 70 శాతం కేవలం భూ వివాదాలకు సంబంధించినవే ఉండటం చూస్తుంటే గత ప్రభుత్వ పెద్దల నీడలో ఆస్తుల అన్యాక్రాంతం ఏ స్థాయిలో 'సంస్థాగత దోపిడీ'గా మారిందో స్పష్టంగా అర్థమవుతోంది. వ్యవస్థలను ధ్వంసం చేసిన పాలకుల వల్ల చెదిరిపోయిన నమ్మకాన్ని పునరుద్ధరిస్తూ చంద్రబాబునాయుడు తీసుకువచ్చిన విప్లవాత్మక సంస్కరణలు నేడు ప్రతి భూ యజమానికీ ఒక ఉక్కు కవచంలా మారాయి. రాజకీయ చైతన్యం తో కూడిన ఆయన వ్యూహాలు కేవలం దోపిడీని అడ్డుకోవడమే కాకుండా, భావితరాలకు వివాదరహిత ఆస్తులను అందించే మహోన్నత లక్ష్యంతో సాగుతున్నాయి. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాత్మక అడుగులు రాష్ట్ర రెవెన్యూ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయానికి నాంది పలికాయి.

**వైసీపీ భూ దందాలకు చెక్: ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు**

ప్రజల వ్యక్తిగత ఆస్తులపై సైతం కుట్రలు పన్నిన వైసీపీ ప్రభుత్వం, 'ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్' ద్వారా భూ యజమానుల ను సివిల్ కోర్టుల నుంచి దూరం చేసింది. కేవలం రాజకీయ జోక్యంతో భూములు లాక్కోవడమే లక్ష్యంగా సాగిన ఆ 'బ్లాక్ చట్టాన్ని' చంద్రబాబు అధికారంలోకి రాగానే రద్దు చేశారు. గతంలో జగన్ తన హెలిప్యాడ్ కోసం ఉండవల్లి రైతుకు చెందిన 10 ఎకరాల భూమిని సైతం 22(ఎ)లో పెట్టి కబ్జా చేసిన వైనం, ఆ ప్రభుత్వ నియంతృత్వానికి పరాకాష్ట. 13.59 లక్షల ఎకరా లను ఫ్రీహోల్డ్ చేసి, అందులో దాదాపు 5.74 లక్షల ఎకరాల్లో అవకతవకలకు పాల్పడ్డ వైసీపీ చీకటి కోణాలను కూటమి ప్రభుత్వం ఇప్పుడు వెలుగులోకి తెస్తోంది.




**'ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్-2024': కబ్జాదారులకు ఇక జైలు శిక్షే!**

గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని అసైన్డ్ భూముల్లో 45 శాతం (4.21 లక్షల ఎకరాలు) అన్యాక్రాంతమైనట్లు రెవెన్యూ శాఖ నిర్ధారించింది. ఈ భూ దోపిడీని అడ్డుకోవడానికి చంద్రబా బునాయుడు గారు 'ఆంధ్రప్రదేశ్ భూ ఆక్రమణల నిరోధక చట్టం –2024' తీసుకువచ్చారు. దీని ప్రకారం భూ కబ్జాదారులకు 10 నుంచి 14 ఏళ్ల వరకు కఠిన జైలు శిక్ష విధించేలా నిబంధనలు రూపొందించారు. ప్రత్యేక కోర్టుల ఏర్పాటు ద్వారా 6 నెలల్లోనే తీర్పు వచ్చేలా చేసి, ఆక్రమణకు గురైన భూమిని తిరిగి అసలైన యజమానికి అప్పగించేలా చట్టానికి పదును పెట్టారు. ఇది రాష్ట్రంలోని భూ మాఫియా పాలిట మరణశాసనంగా మారింది.

**రీ-సర్వే 2.0: హడావిడి లేదు.. అంతా శాస్త్రీయత!**

గత ప్రభుత్వం కేవలం 135 రోజుల్లో సర్వే పూర్తి చేయాలని అధికారులపై ఒత్తిడి తెచ్చి గందరగోళం సృష్టించగా చంద్రబాబు గారు నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ 223 రోజుల సమయాన్ని కేటాయించారు. సర్వే రాళ్లపై ఫొటోల కోసం రూ.700 కోట్లు, పత్రాలపై ముఖచిత్రాల కోసం రూ.13 కోట్లు దుర్వినియోగం చేసిన జగన్ పాలనకు భిన్నంగా కూటమి ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా ముందుకు సాగుతోంది. ఇప్పటికే 7,926 గ్రామాల్లో రీ సర్వే పూర్తవగా, మరో 2,998 గ్రామాల్లో పనులు వేగంగా సాగుతున్నాయి. జాయింట్ ఎల్పీఎమ్ (ప్రావీ) సమస్యల్లో పేరుకుపోయిన 7.5 లక్షల కేసుల్లో ఇప్పటికే 2.98 లక్షల సమస్యలను పరిష్కరించి రైతుల్లో నమ్మకం కలిగించారు.

కొత్త పాస్ పుస్తకాల పంపిణీ: రైతుకు రాజగౌరవం

రైతు సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న కూటమి ప్రభుత్వ పాలనలో, భూ యజమానుల ఆత్మగౌరవాన్ని పునరుద్ధరించే మరో చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పట్టాదారు పాస్ పుస్తకాలపై రాజకీయ నాయకుల ఫొటోలు ముద్రించి, రైతుల ఆస్తులను తమ సొంత జాగీరులుగా చిత్రీకరించే ప్రయత్నం చేయగా, ఆ సంకుచిత రాజకీయ సంస్కృతికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చరమగీతం పాడారు. ప్రజల ఆస్తులు పాలకుల దయాభిక్ష కాదని, అవి వారి కష్టార్జితమని నమ్మే చంద్రబాబు జనవరి 2, 2026 నుంచి రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది రైతులకు అత్యంత ప్రతిష్టాత్మకంగా, ఉచితంగా కొత్త పాస్ పుస్తకాలను పంపిణీ చేసే మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

ఈ సంస్కరణలో భాగంగా గతంలో ఉన్న వ్యక్తిగత ముఖచిత్రాల స్థానంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారిక 'రాజముద్ర'ను పునరుద్ధరించారు. ఇది కేవలం ఒక మార్పు మాత్రమే కాదు... భూమిపై సర్వాధికారాలు రైతువేనని, ప్రభుత్వం కేవలం వాటికి రక్షణగా మాత్రమే ఉంటుందని చాటిచెప్పిన గొప్ప ప్రజాస్వామ్య విలువ. సాంకేతికతను పాలనలో మేళవించడంలో దిట్ట అయిన చంద్రబాబు, ప్రతి పాస్ పుస్తకానికి అత్యాధునిక క్యూఆర్ కోడ్ కేటాయించారు. దీనివల్ల రికార్డులను తారుమారు చేయడం లేదా ట్యాంపరింగ్ చేయడం ఎవరికీ సాధ్యం కాదు. భూ మాఫియా గుండెల్లో రైళ్లు పరిగెత్తించేలా రికార్డుల భద్రతను అజేయంగా మార్చారు. ఇప్పటికే 19 లక్షల పుస్తకాలు పంపిణీకి సిద్ధంగా ఉండటం, కూటమి ప్రభుత్వం యొక్క వేగానికి, రైతుల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనం. చంద్రబాబు తీసుకున్న ఈ నిర్ణయం రైతులకు కేవలం ఒక పుస్తకాన్ని మాత్రమే కాకుండా, వారి ఆస్తిపై శాశ్వత భరోసాను, సమాజంలో తిరుగులేని రాజగౌరవాన్ని అందించింది.

**గ్రామ సభలే పరిష్కార వేదికలు.. ప్రజలే న్యాయమూర్తులు!**


కోర్టుల చుట్టూ తిరిగే బాధ లేకుండా, ప్రతి గ్రామంలో సభలు నిర్వహించి భూ వివరాలను అందరి ముందూ చదివి వినిపిస్తున్నారు. గతంలో వచ్చిన 2.79 లక్షల ఫిర్యాదుల్లో ఇప్పటికే 98 శాతం పరిష్కరించడం చంద్రబాబు అంకితభావానికి నిదర్శనం. అలాగే, గృహ నిర్మాణ సాయాన్ని రూ.4 లక్షలకు పెంచడంతో పాటు, నిరుపేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల పట్టా భూమి ఇవ్వాలని నిర్ణయించి పేదల సంక్షేమానికి పెద్దపీట వేశారు. నాలా, రిజిస్ట్రేషన్ ఛార్జీల మినహాయింపు ద్వారా ఎకరాకు రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు సబ్సిడీ అందిస్తూ రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారు.

**అభివృద్ధికి చంద్రోదయం**

జిల్లాల పునర్వ్యవస్థీకరణను కేవలం రాజకీయ ప్రక్రియగా కాకుండా... ప్రతి జిల్లాను ఒక ఎకనామిక్ హబ్‌గా మార్చే వ్యూహంతో చంద్రబాబు ముందుకు సాగుతున్నారు. గత ఐదేళ్ల వినాశన కాలం పోయి వ్యవస్థల ప్రక్షాళనతో ఆంధ్రప్రదేశ్ మళ్ళీ 'స్వర్ణాంధ్ర'గా మారే రోజులు దగ్గరపడ్డాయి. భూ యజమానులకు అండగా నిలుస్తూ అక్రమార్కుల భరతం పడుతున్న చంద్రబాబు నాయుడు పాలన రాష్ట్ర చరిత్రలో ఒక సువర్ణాధ్యాయం.



*గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే*





*నాయకత్వానికి కొత్త అర్థం ఇచ్చిన విజనరీ నాయకుడు చంద్రబాబు. గ్రామీణాభివృద్ధి, రహదారులు, పాఠశాలలు, నీటి వనరుల విస్తరణ ద్వారా ప్రతి పల్లెను అభివృద్ధి దిశగా నడిపించడంలో ఆయన పాత్ర కీలకం. ప్రతి గ్రామానికి బస్సులు చేరే స్థాయికి మౌలిక వసతులను అందించిన నాయకత్వం ఆయనదే.*

# సురక్షిత ఆంధ్రకు శక్తివంతమైన నాయకత్వం

*సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తూ "స్మార్ట్ పోలీసింగ్"కు కొత్త రూపం ఇచ్చారు. గంజాయి, డ్రగ్స్ వంటి నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటూ, యువత భవిష్యత్తును రక్షించే దిశగా ముందుకు సాగుతున్నారు. మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా వేగవంతమైన న్యాయం అందేలా వ్యవస్థను బలోపేతం చేశారు.*






పల్లె గుండెలో పుట్టి, ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడు నారా చంద్రబాబునాయుడు. సేవనే దైవంగా భావించి స్పష్టమైన విజన్‌తో ముందుకు సాగి విద్యార్థుల భవిష్యత్తుకు ఆశాజ్యోతి అయ్యారు. అభివృద్ధికి కొత్త నిర్వచనం ఇచ్చి కష్టకాలంలో కల్పవృక్షంలా అండగా నిలిచారు. ఉమ్మడి రాష్ట్రంలో వెలుగులు నింపి, నేటి నవ్యాంధ్రకు దీపంగా మారిన ప్రజా నాయకుడు చంద్రబాబు.

నాయకత్వానికి కొత్త అర్థం ఇచ్చిన విజనరీ నాయకుడు చంద్రబాబు. గ్రామీణాభివృద్ధి, రహదారులు, పాఠశాలలు, నీటి వనరుల విస్తరణ ద్వారా ప్రతి పల్లెను అభివృద్ధి దిశగా నడిపించడంలో ఆయన పాత్ర కీలకం. ప్రతి గ్రామానికి బస్సులు చేరే స్థాయికి మౌలిక వసతులను అందించిన నాయకత్వం ఆయనదే.

నాయకత్వం అంటే అధికార ప్రదర్శన కాదు, సేవ, దూరదృష్టి మరియు అభివృద్ధి సృష్టి అని చేసి చూపించారు. ఫ్యాక్షనిజం, మత ఘర్షణలు, కుల రాజకీయాలు విస్తరించిన కాలంలో బాధ్యతలు చేపట్టి, రాష్ట్రానికి శాంతి భద్రతల నిజమైన అర్థం చూపించారు. రాయలసీమలో గొడ్డళ్ల స్థానంలో నాగళ్లు పట్టేలా సామాజిక మార్పు తీసుకొచ్చారు.

చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ శాంతి భద్రతల రంగంలో గణనీయమైన పురోగతి సాధించింది. సాంకేతిక ఆధునికీకరణ, మహిళల భద్రత, నేర నియంత్రణలో సానుకూల ఫలితాలు కనిపించాయి. రాజకీయ కుట్రలు, కుతంత్రాలను అధిగమించి, శాంతి భద్రతలను బలోపేతం చేయడంలో ఆయన చూపిన చొరవ ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోని సురక్షిత రాష్ట్రాల్లో ఒకటిగా నిలబెట్టింది.

పోలీసు వ్యవస్థను ఆధునికీకరించడం, సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించడం, మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించడం ఆయన నాయకత్వ శైలికి సుస్పష్టమైన నిదర్శనం. సుదీర్ఘ రాజకీయ అనుభవంతో చంద్రబాబు పోలీస్ స్టేషన్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, మహిళా బాధితులు నేరుగా ఫిర్యాదు చేసేందుకు 'ఐ క్లిక్' కియోస్కులు, పోలీసులు-ప్రజల మధ్య సమన్వయం కోసం మైత్రి సంఘాలు, నక్సలిజాన్ని అరికట్టడానికి లొంగిపోయిన వారికి పునరావాసం, సత్వర న్యాయం కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, ఖైదీల విచారణకు దేశంలోనే మొదటిసారిగా వీడియో కాన్ఫరెన్స్ వంటి వినూత్న చర్యలతో రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలిపారు.

నక్సలైట్లు లొంగిపోయేలా ప్రోత్సహించి వారికి పునరావాస పథకాల ద్వారా సామాజిక జీవితంలో తిరిగి స్థిరపడే అవకాశం కల్పించారు. ఈ విధానం రాష్ట్రంలో మావోయిస్టు ప్రభావాన్ని గణనీయంగా తగ్గించడంలో కీలకపాత్ర పోషించింది.

విభజన తర్వాత వచ్చిన సవాళ్లను అధిగమించి, రాష్ట్రంలో సురక్షిత వాతావరణాన్ని సృష్టించడానికి చంద్రబాబు అవిశ్రాంతంగా కృషి చేశారు. ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో స్థిరమైన అభివృద్ధి సాధించాలంటే శాంతి భద్రతలు అత్యంత కీలకమని ఆయన గట్టిగా నమ్ముతారు. "జీరో టాలరెన్స్" విధానంతో నేరాలను అణచివేస్తూ, మహిళల భద్రత కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా త్వరిత న్యాయం అందేలా వ్యవస్థను బలోపేతం చేశారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం హత్యలు, అత్యాచారాలు, దాడులు, మహిళలపై నేరాలు గణనీయంగా తగ్గాయి.

గత ప్రభుత్వ రాక్షస పాలన నీడ నుంచి ప్రజలను బయటకి తీసుకురావడానికి అధికారం చేపట్టగానే శాంతిభద్రతలకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చి అరాచక శక్తులపై ఉక్కుపాదం మోపారు. పోలీసు వ్యవస్థను ఆధునిక సాంకేతిక జోడించి రాష్ట్రాన్ని ప్రశాంతంగా ఉంచడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణే పరిపాలన యొక్క మొదటి బాధ్యత అన్న నమ్మకంతో చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారు.

పోలీసు బలగాలను మరింత శక్తివంతం చేయడానికి చంద్రబాబునాయుడు 5,757 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ చేశారు. సోషల్ మీడియాలో వికృత చేష్టలకు పాల్పడుతున్న దుష్టశక్తులపై కఠిన చర్యలు తీసుకుంటూ, సమాజంలో బాధ్యతాయుత డిజిటల్ వాతావరణాన్ని నెలకొల్పే దిశగా అడుగులు వేస్తున్నారు. 16 ఏళ్లలోపు పిల్లలను సోషల్ మీడియా ప్రభావం నుంచి దూరంగా ఉంచేందుకు చట్టపరమైన విధానాలపై కూడా చంద్రబాబు నాయుడు దృష్టి సారించారు.


ఆధునిక నేరాలపై సమర్థవంతమైన పోరాటం కోసం ప్రతి జిల్లాలో ప్రత్యేక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ల ఏర్పాటు, డిజిటల్ అరెస్టులు, ఆన్‌లైన్ మోసాల నివారణకు ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేయడం వంటివి చంద్రబాబునాయుడు ముందు చూపునకు నిదర్శనం. కృత్రిమ మేధస్సు (AI), డ్రోన్లు, సీసీ టీవీ నెట్‌వర్క్‌లు, ఆధునిక కమ్యూనికేషన్ వ్యవస్థలతో పోలీసు వ్యవస్థను సాంకేతికంగా దృఢంగా తీర్చిదిద్దుతున్నారు. భవిష్యత్ పోలీసింగ్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని 94 ఎకరాల్లో కొత్త ఏపీ పోలీస్ అకాడమీ స్థాపనకు కూడా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారు.

2014-2019 మధ్య ఆయన పాలనలో రాష్ట్రం సాధించిన శాంతి భద్రతల స్థిరత్వం, పెట్టుబడులకు అనుకూల వాతావరణం దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. అదే స్ఫూర్తితో ఇప్పుడు కూడా రాష్ట్రాన్ని మరింత సురక్షితంగా, అభివృద్ధికి అనుకూలంగా మార్చేందుకు చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నిర్ణయాత్మకంగా ముందుకు సాగుతోంది. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ శాంతియుత సమాజ నిర్మాణమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోంది.


ఫ్యాక్షనిజం, నక్సలిజం, రౌడీయిజం వంటి సామాజిక రాక్షసాలను ధైర్యంగా ఎదుర్కొని, ఆంధ్రప్రదేశ్ పోలీస్ ఫోర్స్‌ను ఒక మోడల్ ఫోర్స్‌గా మార్చారు. క్నాలజీ ఆధారిత పోలీసింగ్, ఇంటెలిజెన్స్ లెడ్ ఆపరేషన్స్, శక్తి టీమ్స్, శక్తి యాప్ వంటి వినూత్న చర్యలతో మహిళల భద్రతను బలోపేతం చేశారు. గత సంవత్సరంతో పోలిస్తే రాష్ట్రంలో మొత్తం నేరాలు 6% తగ్గాయి. మహిళలపై నేరాలు, POCSO కేసులు, డ్రగ్స్ నెట్‌వర్క్‌లు గణనీయంగా తగ్గాయి. ఇది కేవలం గణాంకాలు కాదు-రాష్ట్రంలోని ప్రతి తల్లి, సోదరి, యువతి ముఖంలో వెలిగే భద్రతా భావనే ఆయన కృషికి నిదర్శనం. చంద్రబాబునాయుడు కేవలం అభివృద్ధి నాయకుడు మాత్రమే కాదు, ప్రజల భద్రతకు కవచం కూడా.

నేరాలపై "జీరో టాలరెన్స్" విధానాన్ని అవలంబిస్తూ, రాష్ట్రంలో శాంతిభద్రతల కాపాడేందుకు కట్టుబడి ఉన్న చంద్ర బాబు పాలనకు నిదర్శనం ఇండియా జస్టిస్ రిపోర్ట్-2025 ప్రకారం, క్రిమినల్ జస్టిస్ డెలివరీలో ఏపీ రెండో స్థానంలో నిలిచింది.

"మా రాష్ట్రంలో ఇప్పుడు భయం తగ్గి, భద్రత పెరిగింది. ఇది చంద్రబాబు నాయుడు గారి కృషి ఫలితం అని ఈ రోజు ప్రతి ఆంధ్రుడు, ప్రతి తల్లి, ప్రతి సోదరి గర్వంగా చెప్పుకుంటున్నారు.



ఉగ్రనరసింహారెడ్డి, ఎమ్మెల్యే




ప్రత్యేక సంచిక

చైతన్యరథం

సోమవారం 20 ఏప్రిల్ 2026






# రాయలసీమ ప్రగతి ప్రదాత 'చంద్రన్న'

కరువు కాటకాలకు నిలయమై... అత్యంత వెనకబడిన ప్రాంతం నేడు అభివృద్ధి పథకంలో దూసుకుపోతోంది. పరిశ్రమలు లేక ఉద్యోగాలు, ఉపాధికి కష్టంగా మారిన ప్రాంతంలో నేడు లక్షలాది మందికి ఉపాధి కల్పించి రూ.వేల కోట్లు పెట్టుబడులు పెట్టే కంపెనీలు, పరిశ్రమలు తరలి వస్తున్నాయి. సాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడి వర్షాలపై ఆధారపడిన నేల ఇప్పుడు మిగులు జలాలతో జలసిరులు కురిపిస్తోంది. ఎడారికి నిలయమైన అనంతపురం జిల్లా నేడు డ్రిప్ ఇరిగేషన్‌లో దేశంలోనే నెం.1 స్థానంలో నిలిచి ప్రధాని నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్'లో ప్రశంసలు అందుకునే విధంగా అభివృద్ధి చెందింది. ఇవన్నీ ఒక్క చంద్రబాబునాయుడు కృషి, సంకల్పం ఫలితంగా సాధ్యమైన విజయాలు. అహర్నిశలూ శ్రమించి సీమ ప్రగతికి పూలబాటలు వేశారు. రాయలసీమ బిడ్డగా ఏ ముఖ్యమంత్రీ చేయని విధంగా సీమను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పథంలో నిలిపిన ప్రగతి ప్రదాత మన చంద్రన్న.

నీళ్లు ఇస్తే బంగారం పండించే రాయలసీమ రైతులను రాజులుగా మార్చేందుకు ప్రతి ఎకరాను తడిపేందుకు అపర భగీరథుడిలా కృషి చేస్తున్నారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. రాజకీయ ప్రస్థానంలో ఎన్నో మైలురాళ్లు ఉన్నా, తన పుట్టినగడ్డ అయిన రాయలసీమపై ఆయనకున్న మమకారం, ఆ ప్రాంత అభివృద్ధిపై ఆయనకున్న దార్శనికత అద్వితీయం. హంద్రీనీవా, తెలుగుగంగ, గాలేరు నగరి వంటి అనేక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది తెలుగుదేశం ప్రభుత్వమే. వెనకబడిన అనంతపురంలో కియా పరిశ్రమ తీసుకొచ్చి వేలాది ఉద్యోగాలు కల్పించినా... డ్రిప్ ఇరిగేషన్‌లో రాయలసీమ అగ్రగ్రామిగా నిలబెట్టినా అది చంద్రబాబు దార్శనికతకు నిదర్శనం. ఒకప్పుడు కరువు కాటకాలు, ఫ్యాక్షన్ రాజకీయాలు, వలసలకు నిలయంగా ఉన్న రాయలసీమను.. నేడు పారిశ్రామిక హబ్‌గా, హార్టికల్చర్ హబ్‌గా, ప్రపంచ స్థాయి సౌర విద్యుత్ కేంద్రంగా తీర్చిదిద్దుతున్న ఘనత చంద్రబాబుకే దక్కింది.




## చుక్క నీటి కోసం భగీరథ యత్నం

రాయలసీమ అభివృద్ధికి సాగునీరే ప్రాణాధారం అని నమ్మిన చంద్రబాబు గతంలో తెలుగు గంగ, గాలేరు-నగరి, హంద్రీనీవా వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను ప్రారంభించి వాటిని ఒక కొలిక్కి తెచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే హంద్రీనీవా పనుల కోసం రూ.3,873 కోట్లు ఖర్చు చేసి కుప్పానికి కృష్ణా జలాలను తరలించారు. ఫేజ్-2కి రూ.1,100 కోట్లు కేటాయించారు. ఒక్క హంద్రీనీవా ద్వారానే సీమలోని ఉమ్మడి నాలుగు జిల్లాలకు ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందుతోంది. గోదావరి జలాల్లోని 200 టీఎంసీలను నల్లమల సాగర్ ద్వారా ప్రకాశం, నెల్లూరు అలాగే రాయలసీమకు తరలించేలా రూ.58 వేల కోట్ల భారీ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. ఇది సీమ రూపురేఖలను మార్చే అద్భుత ప్రయత్నం. తుంగభద్ర డ్యామ్ గేటు కొట్టుకుపోయిన సమయంలో యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేయించి 30 టీఎంసీల నీటిని కాపాడారు. భవిష్యత్తు కోసం 33 కొత్త గేట్ల ఆధునికీకరణకు రూ.75 కోట్లు కేటాయించారు.

## వైసీపీ ఐదేళ్ల విధ్వంసం - సీమకు శాపం

చంద్రబాబు ప్రాజెక్టులు కడుతుంటే గత ప్రభుత్వం వాటిని నాశనం చేసింది. 2021లో కడప జిల్లాలో అన్నమయ్య ప్రాజెక్ట్ కొట్టుకుపోయి 39 మంది ప్రాణాలు కోల్పోయినా గత ప్రభుత్వం ఒక్క బాధితుడినీ పరామర్శించలేదు. రూపాయి కూడా ఖర్చు చేయకుండా నిర్లక్ష్యం వహించింది. చిత్రావతి మరమ్మతులకు రూ.11 కోట్లు కూడా ఇవ్వని దుస్థితి నెలకొంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నిర్వహణను గాలికి వదిలేసి ఎన్నికల వేళ 'రాయలసీమ ఎత్తిపోతల' అంటూ నాటకాలాడారు. ఐదేళ్ల పాలన సీమ సాగునీటి రంగానికి తీరని ద్రోహం చేశాడు. రూ.12 లక్షల కోట్ల బడ్జెట్ ప్రకటించి సీమ ప్రాజెక్టులకు గత వైసీపీ ప్రభుత్వం రూ.2వేల కోట్లు కూడా సక్రమంగా ఖర్చు చేయలేదు. శ్రీశైలం, తుంగభద్ర, గోరుకల్లు, అలగనూరు వంటి ఇతర ప్రాజెక్టుల మరమ్మతులకు కూడా నిధులు కేటాయించలేదు. 2021లోనే రాయలసీమ లిఫ్ట్‌ను ఎన్జీటీ నిలుపుదల చేస్తే... నాలుగేళ్లు కౌంటర్ కూడా దాఖలు చేసిన అసమర్థ ప్రభుత్వం పాలన సాగించింది.

## డ్రిప్ ఇరిగేషన్ దేశానికే రోల్ మోడల్

సీమలో తక్కువ నీటితో ఎక్కువ సాగు చేయాలనే లక్ష్యంతో చంద్రబాబు ప్రవేశపెట్టిన మైక్రో ఇరిగేషన్ పథకాన్ని వైసీపీ రద్దు చేసింది. కూటమి ప్రభుత్వం రాగానే మళ్లీ సబ్సిడీలు పునరుద్ధరించింది. నేడు 6 లక్షల హెక్టార్లలో బిందు సేద్యం అమలు చేస్తూ, ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే మొదటి స్థానంలో నిలిపారు. ముఖ్యంగా అనంతపురం జిల్లాను డ్రిప్ ఇరిగేషన్‌లో దేశానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దారు. రాయలసీమను 'ఉద్యాన వన పంటల రాజధాని'గా మార్చాలన్నది చంద్రబాబు గారి విజన్. రాయలసీమను దేశంలోనే నెంబర్ వన్ హార్టీకల్చర్ హబ్‌గా మార్చేందుకు రూ.40వేల కోట్లు కేటాయించారు. రాబోయే ఆరు ఏళ్లలో ఉద్యాన పంటలకు ప్రోత్సాహకాలు అందించే మహా క్రతువుకు చంద్రబాబు శ్రీకారం చుట్టారు.


## పారిశ్రామిక హబ్‌గా సీమ:

కూటమి పాలనతో రాయలసీమ పారిశ్రామికంగా పరుగులు పెడుతోంది. ఒకప్పుడు ఫ్యాక్షన్ బాంబుల మోత వినిపించిన ప్రాంతంలో నేడు నేడు సైరన్ల మోత వినిపిస్తోంది. రూ.5వేల కోట్లతో కర్నూలు జిల్లా ఓర్వకల్లు, కడప జిల్లా కొప్పర్తిలో పారిశ్రామికవాడగా అభివృద్ధి చేస్తున్నాం. రాయలసీమలో మొత్తం రూ.5.59 లక్షల కోట్ల పెట్టుబడులతో 1.56 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించేలా భారీ పరిశ్రమల స్థాపనకు బాటలు వేశారు. తిరుపతి జిల్లా శ్రీసిటీలో రూ.40,341 కోట్ల పెట్టుబడు లతో 17 ప్రఖ్యాత కంపెనీలను తెచ్చి 70,000 పైగా ఉద్యోగాలను సృష్టించారు. రాయలసీమను పవర్ హబ్‌గా మారుస్తూ 27 భారీ సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులను తెచ్చారు. మేఘా (Megha), ఎకోరెన్ (Ecoren), SAEL వంటి సంస్థల ద్వారా వేల కోట్ల పెట్టుబడులు, లక్షలాది ఉపాధి అవకాశాలను కల్పించారు. పత్తికొండలో టమోటా రైతుల కష్టాలు తీర్చేందుకు జ్యూస్ ఫ్యాక్టరీని తీసుకొచ్చారు. 10 కొనుగోలు కేంద్రాల ద్వారా ఏటా 50 వేల టన్నుల టమోటా కొనుగోలుకు ప్రణాళిక రచించారు. మిరప, అరటి, మామిడి వంటి 11 పంటల కోసం 24 క్లస్టర్లు ఏర్పాటు చేశారు. ఉద్యానవన రైతుకు ఏటా ఎకరానికి రూ.లక్ష ఆదాయం పొందేలా రూ.500 కోట్ల సబ్సిడీలను అందిస్తున్నారు.

## మెరుగైన రవాణా సౌకర్యం:


రవాణా సౌకర్యాలు మెరుగుపడితేనే అభివృద్ధి సాధ్యమని నమ్మిన చంద్రబాబు ఓర్వకల్లులో నైట్ ల్యాండింగ్ సౌకర్యం, కడప విమానాల సంఖ్య పెంపునకు చర్యలు తీసుకున్నారు. బద్వేలు-నెల్లూరు మధ్య రూ.3,653 కోట్లతో నాలుగు వరుసల జాతీయ రహదారి పనులు వేగంగా సాగుతున్నాయి. సామాజిక న్యాయం విషయంలోనూ ఆయన వెనకడుగు వేయలేదు. కర్నూలు ప్రజల దశాబ్దాల కోరికను మన్నిస్తూ హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. రాజకీయం ఏదైనా అభివృద్ధిలో వివక్ష చూపని చంద్రబాబు, పులివెందులలోని 299 గ్రామాలకు రూ.480 కోట్లతో వాటర్ గ్రిడ్ ద్వారా తాగునీరు అందిస్తూ తన గొప్పతనాన్ని చాటుకున్నారు.

ఒకప్పుడు ఎడారిని తలపించిన రాయలసీమలో నేడు అభివృద్ధి ఫలాలు కురుస్తున్నాయి. తాగునీటి గ్రిడ్ల నుంచి భారీ పరిశ్రమల వరకు.. సాగునీటి కాల్వల నుంచి సోలార్ పవర్ ప్లాంట్ల వరకు.. రాయలసీమ ప్రగతిలో ప్రతి అంగుళం చంద్రబాబు విజన్ కనిపిస్తోంది. రాయలసీమ ఆత్మగౌరవాన్ని కాపాడి ఆర్థిక శక్తిగా మారుస్తున్న అపర భగీరథుడు మన చంద్రన్న. ఈ అభివృద్ధి యజ్ఞం ఇలాగే కొనసాగితే సీమ రతనాల సీమగా వెలగక మానదు.




బీటెక్ రవి

తెలుగుదేశం పార్టీ పులివెందుల ఇన్‌చార్జి





**వైసీపీ హయాంలో యువతను గంజాయి, డ్రగ్స్ బానిసలుగా మార్చారు. ఉపాధి కల్పించాల్సి నాటి సర్కారు యువతను మత్తులో నెట్టింది. మన్యం జిల్లాలో విస్తారంగా గంజాయి సాగును పరోక్షంగా ప్రోత్సహించింది. గిరిజన యువతను డ్రగ్స్ మాఫియాకు దగ్గర చేసింది. చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే గంజాయి బ్యాచ్‌పై ఉక్కుపాదం మోపింది. ఈగల్ అనే ప్రత్యేక వ్యవస్థను తీసుకొచ్చి గంజాయి, మాదకద్రవ్య క్రయ, విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకుంది. అరకు కాఫీ బ్రాండ్ ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లింది.**

# దళితుల ఆత్మగౌరవ పతాక చంద్రన్న

**కూటమి ప్రభుత్వంలో గిరిజనుల సంక్షేమం:**

*కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గిరిజన గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టింది. ఎస్టీల సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్‌లో రూ. 8,159 కోట్లు కేటాయించింది. విద్యుత్ పునరుద్ధరణ కోసం 84 చెంచు గిరిజన గూడేల్లో రూ. 2.22 కోట్లతో పనులు చేపట్టిం ది. బాబూజగజ్జీవన్‌రామ్ పథకం కింద 200 యూనిట్ల ఉచిత కరెంట్ అందిస్తోంది. రూ. 3.45 కోట్లతో బీఎస్ఎన్ఎల్ టవర్లు ఏర్పాటు చేసింది. ఎస్టీ విద్యార్థులకు ప్రీ మెట్రిక్, పోస్టు మెట్రిక్ వేతనాలకు రూ. 89 కోట్లు విడుదల చేసింది. గిరిజన మహిళలకు దీపం-2 పథకం ద్వారా 23,912 మందికి 14.2 ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లు ఇచ్చింది. గిరిజన మహిళలకు ప్రయాణ భారం కాకూడదని స్త్రీ శక్తి పథకం అమలు చేసింది. తల్లికి వందనం కింద స్కూల్‌కి వెళ్లిన ప్రతీ బిడ్డకు రూ. 15వేలు ఇచ్చింది. గిరిజన గ్రామాల్లో డోలి మోతలు ముగింపే లక్ష్యంగా.. మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగా 'అడవి తల్లి బాట' కార్యక్రమం తీసుకొచ్చింది. గిరిజన గ్రామాల్లో రూ. 1005 కోట్లలతో సుమారు 1,069 కి.మీ. రోడ్లు విస్తరించింది. ఈ కార్యక్రమంతో 625 గ్రామాలను అనుసంధానం చేశారు. దీంతో చాలా గ్రామాలకు బస్సులు, అంబులెన్సులు సులువుగా వెళ్లగలుగుతున్నాయి. గిరిజనులు వారి ఉత్పత్తులను బహిరంగ మార్కెట్‌లకు తీసుకొచ్చి మద్దతు ధరకు అమ్ముకుంటున్నారు. గిరిజన గూడెంలో కనెక్టివిటీ పెరుగుతుంది.*




దళిత బిడ్డల సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో చూస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న దళితుల ఆత్మగౌరవం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి దళితుల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చింది. రాష్ట్ర బడ్జెట్‌లో ఎన్నడూ లేని విధంగా నిధులు కేటాయించి దళితుల అభివృద్ధికి పెద్దపీట వేశారు. దళిత యువతకు ఉపాధి అవకాశాలు కల్పించింది టీడీపీ ప్రభుత్వం. దళిత బిడ్డలను కేవలం ఓటు బ్యాంక్ సాధనంగా ఉపయోగించుకున్న గత వైసీపీ ప్రభుత్వం వారి సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేసింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వాటిని పునర్ధించింది. వారి సంక్షేమానికి అనేక కొత్త పథకాలు తీసుకొచ్చింది.

**కూటమి ప్రభుత్వంలో ఎస్సీల అభివృద్ధి**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు ఏళ్లలోనే ఎస్సీలకు రూ. 59,422 కోట్లు కేటాయించారు. వైసీపీ హయాంలో 5 ఏళ్లకు కలిపి ఎస్సీలకు రూ. 64,261 కోట్లు కేటాయించి దానిలో రూ. 28 వేల కోట్లను దారిమళ్లించారు. ఎస్సీ లకు ఫీజు రీయింబర్స్‌మెంట్, పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్, ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తున్నాం. జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ఎస్సీ, ఎస్టీలపై దమనకాండ జరిగింది. వారిని ప్రోత్సహించే విధానాలను రద్దు చేసి అణచివేసే విధానాలకు శ్రీకారం చుట్టారు. దళిత యువకులు విదేశాల్లో విద్యను అభ్యసించేలా రాయతీ ఇచ్చే పథకాన్ని చంద్రబాబు తీసుకొచ్చారు. చంద్రబాబు ఎస్సీ, ఎస్టీలకు ఇన్నోవా కార్లు ఉచితంగా ఇచ్చి డ్రైవర్లను ఓనర్లుగా నిలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎస్సీలకు గృహ నిర్మాణానికి అదనంగా రూ. 50వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నాం. ఎస్సీ కాలనీల్లో రోడ్లు, ఇతర సదుపాయాలకు రూ. 238.38 కోట్లు ఇచ్చాం. గత ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రూ. 341 కోట్లు బడ్జెట్‌లో కేటాయించాం. 29 ఎస్సీ హాస్టళ్ల నిర్మాణానికి రూ. 100 కోట్లు ఖర్చు. రూ. 143 కోట్లతో సంక్షేమ వసతి గృహాల మరమ్మతులు పూర్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎపిఎస్‌డబ్ల్యూఆర్‌ఇ ఐఎస్‌లో నీట్ కోచింగ్ కేంద్రాలు 3 నుంచి 10కి పెంచారు. బాబూజగ్జీవన్‌రామ్ పథకం కింద ఎస్సీలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నారు. ఎస్సీ ఉపవర్గీకరణ కింద గ్రూప్-1లో 12 ఉపకులాలకు 1శాతం, గ్రూపు-2లో 18 ఉపకులాలకు 6.5శాతం, గ్రూపు-3లో 29 ఉప కులాలకు 7.5 శాతం రిజర్వేషన్లు అమలుకు కృషి చేశారు. ఉన్నతి పథకం కింద ఎస్సీ మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నారు. డాక్టర్ సుధాకర్ కుమారుడికి డిప్యూటీ తహసీల్దారుగా పదోన్నతి. కుటుంబానికి రూ.కోటి ఆర్థిక సాయం.

**ఆత్మగౌరవ చర్యలు:**

దళితులు దేనిలోనూ తక్కువ కాదు అని ముందుకు నడిపించేలా కృషి చేశారు. అదే విధంగా రాజధానిలో జగ్జీవన్‌రామ్ స్మృతివనం ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. కేఆర్ నారాయణన్ రాష్ట్రపతిగా, బాలయోగిని లోక్‌సభ స్పీకర్‌గా, కె.ప్రతిభాభారతిని శాసనసభ స్పీకర్‌గా, మహేంద్రనాథ్‌ని ఆర్థిక శాఖ మంత్రి, కాకి మాధవరావుని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా తెలుగుదేశం ప్రభుత్వాల్లోనే నియమించడమైంది. జస్టిస్ పున్నయ్య కమిషన్ 42 సిఫార్సులను యథాతథంగా ఆనాడు ఆమోదించిన దళిత బాంధవుడు చంద్రన్న. ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధానికి, కేసుల సత్వర పరిష్కారానికి చంద్రన్న ప్రభుత్వం 22 మొబైల్ కోర్టులు, 23 స్పెషల్ కోర్టులను మంజూరు చేసింది. తెలుగుదేశం లీడ్ చేసిన నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వ హయాంలోనే అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చి గౌరవించారు.

**నాటి గంజాయి వనాలే.. నేడు కాఫీ తోటలు :**

వైసీపీ హయాంలో యువతను గంజాయి, డ్రగ్స్ బానిసలుగా మార్చారు. ఉపాధి కల్పించాల్సి నాటి సర్కారు యువతను మత్తులో నెట్టింది. మన్యం జిల్లాలో విస్తారంగా గంజాయి సాగును పరోక్షంగా ప్రోత్సహించింది. గిరిజన యువతను డ్రగ్స్ మాఫియాకు దగ్గర చేసింది. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే గంజాయి బ్యాచ్‌పై ఉక్కుపాదం మోపింది. ఈగల్ అనే ప్రత్యేక వ్యవస్థను తీసుకొచ్చి గంజాయి, మాదకద్రవ్య క్రయ, విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకుంది. అరకు కాఫీ బ్రాండ్ ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లింది. గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ (GCC) ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా కాఫీ స్టాల్ ఏర్పాటు చేసి.. గిరిజన యువతకు ఉపాధి కల్పించింది. గతంతో పోల్చితే 2.5 లక్షల ఎకరాల కాఫీ సాగును విస్తరించింది. నాడు గంజాయి పండించిన వనాలు నేడు కాఫీ తోటలుగా వెలుగొందుతున్నాయి.

**కూటమి ప్రభుత్వంలో గిరిజన యువతకు ఉపాధి**

వైసీపీ ప్రభుత్వ హయాంలో మన్యం యువతను గంజాయి స్మగ్లర్లుగా మార్చింది. గిరిజన సంక్షేమ శాఖ ద్వారా అందించే స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను నిర్వీర్యం చేసింది. యువతకు విద్య, ఉపాధి అవకాశాలు లేకుండా చేసింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కొత్తగా డీఎస్సీ ఇచ్చి 90కిపైగా పోస్టులు గిరిజనులకు కేటాయించింది. కొత్తగా 700 కోయభారతి టీచర్స్ పోస్టులను భర్తీ చేసింది. కానిస్టేబుల్ నోటిఫికేషన్ పూర్తి చేసి అందులో కొన్ని పోస్టులు గిరిజన యువతకు ఇచ్చింది. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్స్ పునరుద్ధరించింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 16 నెలలోనే రాష్ట్ర యువతకు 4 లక్షల ఉద్యోగాలు కల్పించి.. అందులో గిరిజనులకు పెద్దపీట వేసింది. ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపేర్ వారికి ఉచిత కోచింగ్ అందించింది.




మోక ఆనంద్ సాగర్
తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి

చైతన్యరథం

ప్రత్యేక సంచిక

సోమవారం 20 ఏప్రిల్ 2026





ఒకే రాజధాని అభివృద్ధి వికేంద్రీకరణ కూటమి ధ్యేయం అమరావతి కేవలం ఒక రాజధాని కాదు... ఇది ఆంధ్రప్రదేశ్ కల. ఐదు కోట్ల ఆంధ్రులు కలలుకన్న రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే ప్రక్రియ విజయవంతమై శాశ్వత రాజధానిగా నిలదొక్కుకుంది. అమరావతి అభివృద్ధికి కేంద్ర స్థాయి నుంచీ చట్టబద్ధమైన రక్షణ లభించింది. పొరుగు రాష్ట్రాలకు ధీటైన రాజధానిగా అమరావతి శాశ్వతంగా రూపుదిద్దుకుంటుంది. 13 జిల్లాల అభివృద్ధికి ఆదాయ వనరులు, 175 నియోజకవర్గాల యువతకు ఉద్యోగాల కల్పవల్లి మన అమరావతి. ప్రతి పంచాయతీ సంక్షేమానికి నిక్షేపం మన ప్రజా రాజధాని.

# ప్రజా రాజధాని

# నిర్మాణ తేజోవిరాజిత చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా నది ఒడ్డున ఉన్న అమరావతి, 2,200 ఏళ్లకు పైగా గొప్ప చారిత్రక, బౌద్ధ, ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన పురాతన నగరం. శాతవాహనుల రాజధానిగా, ప్రపంచ ప్రసిద్ధ బౌద్ధ స్థూపానికి నిలయంగా వెలిగి, ప్రస్తుతం ఆధునిక ఆంధ్రప్రదేశ్ రాజధానిగా రూపుదిద్దుకుంటోం ది. మానవ జాతి మూలాల నుంచి నేటి వరకు మన సంస్కృతితో మన చారిత్రక వైభవాన్ని తెచ్చి ప్రపంచానికి నాగరికతను నేర్పిన ఆ పేరే అమరావతి. ఆ పేరు తలచుకుంటే చాలు ప్రజల నరనరాల్లోని ఆనందం ఉప్పొంగుతోంది. 2019-24 మధ్యకాలంలో విధ్వంస పాలకుల చేతిలో శిథిలమైన అమరావతి స్వప్నం తిరిగి పునరుజ్జీవం దిశగా వడివడిగా అడుగులు వేస్తూ అమరావతి పునర్నిర్మాణ పనులకు మే 2న దేశ ప్రధాని, రాష్ట్ర ముఖ్యమంత్రి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిచిన నాటి అమరావతే నేడు ఆంధ్రుల ఆధునిక రాజధాని నగరంగా మారబోతోంది. ఆ మలుపునకు కారణం, కార్యము కూడా తానే అయి నిలిచిన గొప్ప వ్యక్తి నారా చంద్రబాబునాయుడు

### 2014 భూ సమీకరణ-ఒక చారిత్రాత్మక ప్రజా ఉద్యమం

జనవరి 1, 2015న విశిష్టమైన భూ సమీకరణ పథకానికి సీఆర్డీఏ రూపకల్పన చేసింది. కేవలం 60-90 రోజుల్లోనే 28,538 మంది రైతుల నుంచి 34,395.50 ఎకరాల భూమిని స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇచ్చారు. రైతుకు భూమి ఆస్తి కాదు... అది భావోద్వేగం, గుర్తింపు, జీవనాధారం అయినప్పటికీ ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం దానిని త్యాగం చేశారు. బలవంతం లేదు. స్వాధీనం లేదు. కేవలం నమ్మకంతో ముందుకు వచ్చి ఇచ్చారు. దేశంలోనే కాకుండా ప్రపంచ చరిత్రలోనే ఇంత భూమిని ఏ నాయకుడు సమీకరించలేదు. ఇది ఒక ప్రపంచ స్థాయి గ్రీన్‌ఫీల్డ్ రాజధానిగా అంతర్జాతీయ సలహాదారులతో సుస్థిరమైన, భవిష్యత్ డిజైన్‌తో అమరావతి రూపింపబడింది.



### ఒకే రాజధాని వికేంద్రీకరణ

ఒకే రాజధాని అభివృద్ధి వికేంద్రీకరణ కూటమి ధ్యేయం అమరావతి కేవలం ఒక రాజధాని కాదు... ఇది ఆంధ్రప్రదేశ్ కల. ఐదు కోట్ల ఆంధ్రులు కలలుకన్న రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే ప్రక్రియ విజయవంతమై శాశ్వత రాజధానిగా నిలదొక్కుకుంది. అమరావతి అభివృద్ధికి కేంద్ర స్థాయి నుంచీ చట్టబద్ధమైన రక్షణ లభించింది. పొరుగు రాష్ట్రాలకు ధీటైన రాజధానిగా అమరావతి శాశ్వతంగా రూపుదిద్దుకుంటుంది. 13 జిల్లాల అభివృద్ధికి ఆదాయ వనరులు, 175 నియోజకవర్గాల యువతకు ఉద్యోగాల కల్పవల్లి మన అమరావతి. ప్రతి పంచాయతీ సంక్షేమానికి నిక్షేపం మన ప్రజా రాజధాని.

### అమరావతి రైతుల నిరసన-ఒక త్యాగాల గాథ

మూడు రాజధానుల ప్రతిపాదన తర్వాత భారతదేశంలోని అత్యంత సుదీర్ఘమైన ప్రజాస్వామ్య నిరసన జరిగింది. మహిళలు పగలూ రాత్రి రోడ్లపై నిలబడ్డారు. వృద్ధులు పాదయాత్రలు చేశారు. దళిత రైతులపై అక్రమ కేసులు పెట్టడమే కాకుండా దళితులపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు బనాయించి వారి చేతులకు బేడీలు వేసి జైళ్లకు తరలించి హింసించారు. పోలీసు కేసులు, లాఠీచార్జీలు, మహిళలపై దారుణమైన దాడులు, అవమానాలు, వేధింపులకు గురయ్యారు. ఇన్ని నిర్బంధాల్లో సైతం 1631 రోజుల పాటు నిర్విరామంగా రాజధాని రైతులు పోరాటాలు చేశారు. ఈ సుదీర్ఘ పోరాటంలో 230కి పైగా రైతులు వేధింపులు తాళలేక ప్రాణాలొదిలారు. ఇది కేవలం నిరసన మాత్రమే కాదు. ఇది ఆత్మగౌరవం కోసం చేసిన పోరాటం. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ప్రజలు అమరావతికి మద్దతు తెలిపారు. రాయలసీమ నుంచి ఉత్తరాంధ్ర వరకు ఇది ఒక ప్రజా ఉద్యమంగా మారింది. రైతుల ప్రాణత్యాగాలు ఓవైపు పోరాటాలు మరోవైపు... న్యాయస్థానాల జోక్యంతో రాజధాని అమరావతి చెక్కు చెదరకుండా అలా నిలబడింది.

### అడ్డంకులు సైతం అజరామరం


అమరావతికి అడుగడుగునా అడ్డంకులు ఎదురైనా అంతిమంగా మాత్రం అడుగు బలంగా పడింది. రాజధాని అంటే కేవలం పరిపాలనా రాజధానిగా కాకుండా ప్రతి తెలుగువాడు మాకు అమరావతి గొప్ప రాజధాని ఉందని గర్వంగా తలెత్తుకు నేలా ప్రపంచ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మించాలని సీఎం చంద్రబాబు సర్వశక్తులూ ఒడ్డుతున్నారు. ప్రపంచంలో టాప్-5 నగరాల్లో ఒకటిగా అమరావతిని నిర్మించాలని నిర్ణయిం చారు. జనావాసాలతో, విశాలమైన రహదారులు, అత్యుత్తమ ప్రజా రవాణా, హాయిగొలిపే పచ్చదనం, ఆహ్లాదాన్నిచ్చే వినోద కేంద్రాలు, క్రీడా మైదానాలు, అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వ్యర్థాల శుద్ధి కేంద్రాలు... ఇలా అమరావతిని సర్వశ్రేష్ఠ నగరంగా ప్రపంచ పటంలో నిలపడానికి తొమ్మిది థీమ్ సిటీలను, 27టౌన్ షిప్‌లుగా అమరావతి నగర నిర్మాణ ప్రణాళికలు రూపొందించారు.

అమరావతి నగరం ప్రత్యేకత. వెయ్యేళ్ల ముందుచూపుతో పకడ్బందీ వ్యూహాలతో సమకాలీన భారతదేశంలో నిర్మితమైన నగరాలు, రాజధానులు ఎదుర్కొన్న ఇబ్బందులు సమస్యలు, తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకొంటున్నారు. అందుకు సులభ, సుస్థిర జీవనానికి కావాల్సిన ప్రతి అంశాన్నీ ప్రాధాన్యతగా తీసుకొని ప్రజా రాజధానిని నిర్మిస్తున్నారు. అందుకు అనుగుణంగా రాజధానిలో పరిపాలన, న్యాయ, ఆర్థిక, విజ్ఞాన, ఎలక్ట్రానిక్స్, ఆరోగ్య, క్రీడా, మీడియా, పర్యాటకవంటి తొమ్మిది థీమ్ సిటీలను నిర్మించబోతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ప్రపంచానికే గర్వకారణం కానున్నది. ప్రతి తెలుగు వాడు తలెత్తుకునేలా రాజధాని అమరావతి నిర్మించే దార్శనికుడు, పాలనాదక్షుడు చంద్రబాబు.






నక్కా ఆనంద్‌బాబు, ఎమ్మెల్యే



ప్రత్యేక సంచిక

*పర్యాటక రంగాన్ని కేవలం ఒక వినోద సాధనంగా కాకుండా, రాష్ట్రానికి ఆదాయం తెచ్చే ప్రధాన వనరుగా సీఎం చంద్రబాబు మారుస్తున్నారు. బీచ్ టూరిజం నుంచి ఆధ్యాత్మిక యాత్రల వరకు, పెట్టుబడుల నుంచి లక్షలాది ఉద్యోగాల వరకు సీఎం వేస్తున్న ప్రతి అడుగు ఆంధ్రప్రదేశ్‌ను పర్యాటక రంగంలో ప్రపంచ శిఖరాగ్రాన నిలబెడుతోంది.*

# సీఎం చంద్రబాబు చొరవతో పర్యాటకంలో కొత్త పుంతలు



ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగం ప్రపంచ పటంలో సరికొత్త వెలుగులు సంతరించుకుంటోంది. రాష్ట్ర సహజ వనరులను, సాంస్కృతిక వారసత్వాన్ని ఆర్థిక శక్తిగా మార్చే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో రూపొందించిన వినూత్న విధానాలు నేడు పర్యాటక రంగాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టాయి. ఆంధ్రప్రదేశ్ అంటే కేవలం వ్యవసాయం, పరిశ్రమలే కాదు. అద్భుతమైన ప్రకృతి సౌందర్యం, సుదీర్ఘ తీరప్రాంతం, ఆధ్యాత్మిక కేంద్రాల నిలయం. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో వెనుకబడిన పర్యాటక రంగానికి సీఎం చంద్రబాబు కొత్త జవసత్వాలు ఇచ్చారు. "పర్యాటకం ద్వారా ఉపాధి, అభివృద్ధి" అనే నినాదంతో టూరిజం పాలసీ రూపొందించారు. పర్యాటక రంగంలో 20 శాతం వృద్ధి రేటును సాధించడమే లక్ష్యంగా ఆయన వేస్తున్న అడుగులు నేడు సత్ఫలితాలు ఇస్తున్నాయి.

**బీచ్ టూరిజం: అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు**

ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతాన్ని ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దడంలో చంద్రన్న అద్భుత విజయాన్ని సాధించారు. విశాఖపట్నంలోని రుషికొండ బీచ్‌కు అంతర్జాతీయ ప్రమాణాల గుర్తింపు అయిన బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్‌ను పునరుద్ధరించడం ద్వారా విదేశీ పర్యాటకుల దృష్టిని ఆంధ్రప్రదేశ్ వైపు మళ్లించారు. బాపట్ల, చీరాల తీర ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు స్వదేశీ దర్శన్ పథకం కింద రూ.97.52 కోట్ల నిధులను మంజూరు చేయించారు. సూర్యలంక బీచ్‌ను అన్ని రకాల సదుపాయాలతో ఆకర్షణీయమైన పర్యాటక స్పాట్‌గా మార్చుతున్నారు.

**నూతన టూరిజం పాలసీ: రూ.25వేల కోట్ల లక్ష్యం**

రాష్ట్రాన్ని పర్యాటక హబ్‌గా మార్చేందుకు చంద్రబాబు నాయుడు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన టూరిజం పాలసీని రూపొందించారు. పర్యాటకుల సౌకర్యార్థం రాష్ట్రవ్యాప్తంగా 50 వేల డిజిటల్ గదుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ నూతన పాలసీ ద్వారా దాదాపు రూ.25వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది. ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతం ఇవ్వడమే కాకుండా పర్యాటక రంగంపై ఆధారపడిన వేలాది కుటుంబాలకు భరోసా ఇస్తుంది.

**ఉపాధి కల్పనలో రికార్డు: 1.22 లక్షల ఉద్యోగాలు**

విశాఖలో నిర్వహించిన సీఐఐ (CII) సమ్మిట్ ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగానికి ఒక మైలురాయిగా నిలిచింది. పర్యాటక రంగంలో ఏకంగా రూ.18వేల కోట్ల పెట్టుబడులకు సంబంధిం చిన ఒప్పందాలు జరిగాయి. 21 నెలల పాలన పర్యాటక శాఖలో రూ.6,671 కోట్ల పెట్టుబడులను సాధించి ఇప్పటివరకు 1,22,631 ఉద్యోగాల కల్పనకు పునాది వేశారు. పర్యాటక రంగం అంటే కేవలం విహారయాత్రలు మాత్రమే కాదని, అది యువతకు ఒక గొప్ప ఉపాధి మార్గమని ఆయన నిరూపిస్తున్నా రు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పర్యాటక అభివృద్ధికి పెద్దపీట వేస్తూ బడ్జెట్‌లో రూ.800 కోట్లు కేటాయించడం ఆయన చిత్తశుద్ధికి నిదర్శనం. పర్యాటకులకు కేవలం సందర్శనే కాకుండా ఒక మధురమైన అనుభూతిని అందించేలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. కొండపల్లి, మంగళగిరి, కూచి పూడి, కడియం, చీరాల, బాపట్ల, అరకు వంటి 14 ప్రాంతాల్లో ఈ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. అరకు కాఫీకి గ్లోబల్ బ్రాండ్ ఇమేజ్ తెచ్చేందుకు 150 కాఫీ స్టాళ్లను ఎక్స్‌పీరియన్స్ సెంటర్ల తరహాలో తీర్చిదిద్దుతున్నారు. అరకు, గండికోట సహా ఆరు ప్రాంతాల్లో 180 టెంట్లతో టెంట్ సిటీలను ఏర్పాటు చేస్తున్నారు. పర్యాటక ప్రాంతాల్లో కొత్తగా పదిచోట్ల రోప్ వేల నిర్మాణానికి చర్యలు చేపట్టారు.

**ఆధ్యాత్మిక పర్యాటకం: కేంద్ర నిధుల సాధన**

రాష్ట్రంలోని పుణ్యక్షేత్రాలను అభివృద్ధి చేయడంలో చంద్రబాబు గారికి కేంద్రం నుంచి గొప్ప సహకారం లభిస్తోంది. కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ అలాగే సాస్కీ స్కీమ్‌ల ద్వారా రూ. 441 కోట్ల నిధులను ఆయన సాధించారు. ఈ నిధులతో సింహాచలం, అహో బిలం, అన్నవరం వంటి ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రాలతో పాటు, 'అఖండ గోదావరి' ప్రాజెక్టును అత్యంత సుందరంగా అభివృద్ధి చేస్తున్నారు. భక్తులకు కనీస సౌకర్యాల నుంచి మొదలుకొని మౌలిక వసతుల కల్పన వరకు అన్ని పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నారు.

**గోదావరి పుష్కరాలు 2027: వైభవానికి సన్నద్ధం**

హిందువులకు అత్యంత పవిత్రమైన గోదావరి పుష్కరాల నిర్వహణపై కూటమి ప్రభుత్వం అప్పుడే యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసింది. వచ్చే పుష్కరాలను దేశం గర్వించేలా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహించేందుకు రూ.904 కోట్లతో భారీ వ్యూహాన్ని రూపొందించారు. ఘాట్ల నిర్మాణం, రవాణా సౌకర్యాలు అలాగే పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించారు. 2026-27 బడ్జెట్‌లో రూ.60 కోట్లు నిధులు విడుదల చేసి గోదావరి పుష్కర ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారు.

**వైసీపీ ప్రభుత్వంలో పర్యాటక రంగం నిర్వీర్యం:**

2019-24 మధ్య పర్యాటక రంగం పూర్తిగా నిర్వీర్యమైంది. అభివృద్ధిని విస్మరించిన గత ప్రభుత్వం, ఉన్న వనరులను తన స్వార్థం కోసం ధ్వంసం చేసింది. విశాఖపట్నంలోని రుషికొండ పర్యాటక కేంద్రం ద్వారా నెలకు రూ.60 లక్షల ఆదాయం వస్తుండగా... అప్పటి సీఎం తన విలాసవంతమైన నివాసం కోసం ఆ భవనాలను ధ్వంసం చేశాడు. నిబంధనలను తుంగలో తొక్కి రూ.500 కోట్లతో నిర్మించిన ఆ భవనాలు నేడు పర్యాటకానికి గానీ, ప్రజలకు గానీ దేనికీ ఉపయోగపడకుండా మిగిలిపోయాయి. బీచ్‌లను అభివృద్ధి చేయాలనే ఆలోచన కంటే, అక్కడి ఇసుకను ఎలా కొల్లగొట్టాలి, తీర ప్రాంతాల్లో పేకాట క్లబ్ లు ఎలా పెట్టాలనే ధ్యాసలో వైసీపీ నేతలు ఉండేవారు. ఐదేళ్లలో పర్యాటక అభివృద్ధికి కనీసం తట్టెడు మట్టి కూడా ఎత్తని అసమర్థతను గత పాలకులు ప్రదర్శించారు. 48 వేల ఉద్యోగాలి స్తామని నమ్మబలికిన జగన్ రెడ్డి, ఐదేళ్లలో కనీసం 48 ఉద్యో గాలు కూడా ఇవ్వలేక యువతను వంచించారు.

పర్యాటక రంగాన్ని కేవలం ఒక వినోద సాధనంగా కాకుండా, రాష్ట్రానికి ఆదాయం తెచ్చే ప్రధాన వనరుగా సీఎం చంద్రబాబు మారుస్తున్నారు. బీచ్ టూరిజం నుంచి ఆధ్యాత్మిక యాత్రల వరకు, పెట్టుబడుల నుంచి లక్షలాది ఉద్యోగాల వరకు సీఎం వేస్తున్న ప్రతి అడుగు ఆంధ్రప్రదేశ్‌ను పర్యాటక రంగంలో ప్రపంచ శిఖరాగ్రాన నిలబెడుతోంది. సంక్షేమం-అభివృద్ధిని సమపాళ్లలో నడిపిస్తూ, పర్యాటక వికాసానికి మరిన్ని బాటలు వేస్తున్నారు. గండికోటకు యునెస్కో గుర్తింపు తెచ్చేలా చర్యలు చేపట్టడంతో పాటు, డాల్ఫిన్ షోలు, అరకు కాఫీ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ల వంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.




**కలిశెట్టి అప్పలనాయుడు**
విజయనగరం ఎంపీ

చైతన్యరథం

ప్రత్యేక సంచిక

సోమవారం 20 ఏప్రిల్ 2026





*అడవులు పర్యావరణానికి ఊపిరితిత్తులు.. మనం లేకుంటే అడవులు ఉండొచ్చు గానీ.. అవి లేకుంటే మన మనుగడ ప్రశ్నార్ధకమే. ప్రతి ఒక్కరూ విధిగా అడవులతో పాటు వన్యప్రాణులు, పర్యావరణాన్ని రక్షించుకోవాలని సందర్భం వచ్చిన ప్రతిసారీ చంద్రబాబునాయుడు గుర్తు చేస్తారు. 2047 నాటికి రాష్ట్రంలో 50 శాతం గ్రీన్ కవర్ సాధించాలని లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. అందుకోసం 32.60 లక్షల ఎకరాల్లో మొక్కలు నాటాలని సంకల్పించారు. మధ్యంతర లక్ష్యంగా 2030 నాటికి 37 శాతం గ్రీన్ కవర్ సాధించాలని సంకల్పించారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 30శాతం గ్రీన్ కవర్ ఉంది. మరో 9 లక్షల హెక్టార్లలో చెట్లు నాటితే అనుకున్న లక్ష్యం చేరుకుంటాం. అడవులు అనేవి దేశ సంపద వాటి రక్షణ అందరి బాధ్యతని నొక్కి చెబుతూ.. ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు.*

# సుస్థిరాభివృద్ధికి పచ్చని తివాచీ

# చంద్రబాబు పాలనలో వెల్లివిరిసిన పర్యావరణం

**50 శాతం గ్రీన్ కవర్ లక్ష్యం**

*అడవులు పర్యావరణానికి ఊపిరితిత్తులు.. మనం లేకుంటే అడవులు ఉండొచ్చు గానీ.. అవి లేకుంటే మన మనుగడ ప్రశ్నార్ధకమే. ప్రతి ఒక్కరూ విధిగా అడవులతో పాటు వన్యప్రాణులు, పర్యావరణాన్ని రక్షించుకోవాలని సందర్భం వచ్చిన ప్రతిసారీ చంద్రబాబునాయుడు గుర్తు చేస్తారు. 2047 నాటికి రాష్ట్రంలో 50 శాతం గ్రీన్ కవర్ సాధించాలని లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. అందుకోసం 32.60 లక్షల ఎకరాల్లో మొక్కలు నాటాలని సంకల్పించారు. మధ్యంతర లక్ష్యంగా 2030 నాటికి 37 శాతం గ్రీన్ కవర్ సాధించాలని సంకల్పించారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 30శాతం గ్రీన్ కవర్ ఉంది. మరో 9 లక్షల హెక్టార్లలో చెట్లు నాటితే అనుకున్న లక్ష్యం చేరుకుంటాం. అడవులు అనేవి దేశ సంపద వాటి రక్షణ అందరి బాధ్యతని నొక్కి చెబుతూ.. ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు.*




ఆవరణ వ్యవస్థలు విచ్ఛిన్నం కాకుండా ఉంటేనే మానవ మనుగడ ఉంటుందని బలంగా నమ్మే నాయకుడు చంద్రబాబు నాయుడు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సాకారంతో అడవులు, పర్యావరణ పరిరక్షణే పరమావధిగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. అందుకు తగినట్టుగా స్వర్ణ ఆంధ్ర విజన్ 2047 రూపొందించి అందులో పర్యావరణ సంక్షేమంపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు.

**పర్యావరణ పరిరక్షణ:**

సముద్ర తీర ప్రాంతం వెంబడి 5 కి.మీ. వెడల్పుతో గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. ఏపీని మడ అడవుల సంరక్షణలో రోల్ మోడల్‌గా తీర్చిదిద్ది.. MISHTI పథకం కింద అడవుల శాతాన్ని పెంచుతున్నారు. 2026–27 బడ్జెట్‌లో అటవీ, పర్యావరణ, సైన్స్–టెక్నాలజీ శాఖకు రూ.713 కోట్లు కేటాయించి పర్యావరణంపై ప్రత్యేక ప్రేమ చాటుకున్నారు. ఎకో–టూరిజాన్ని అభివృద్ధి చేస్తూ.. తద్వారా గిరిజన యువతకు ఉపాధి కల్పిస్తున్నారు. జూ పార్కుల నిర్వహణకు నిధులు కేటాయించి మూగ జీవులను సంరక్షిస్తున్నారు. వాయు కాలుష్యం నియంత్రణ, తీర ప్రాంతాల్లో పెనుగాలులు నుంచి మత్స కార గ్రామాలు రక్షించడానికి ప్రత్యేక మొక్కలు పెంచుతున్నారు. సోలార్, విండ్ ప్రాజెక్టులను ప్రోత్సహించి కాలుష్య నియంత్రణ చేస్తున్నారు. వర్షపు నీటి సంరక్షణ, చెరువుల పునరుద్ధరణ పనులు చేపట్టి పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తున్నారు.

**హనుమాన్ ప్రాజెక్టు :**

మానవ–వన్యప్రాణి సంఘర్షణను తగ్గించి వన్యప్రాణుల సంరక్షణను బలోపేతం చేయడానికి రూపొందించిన సమగ్ర సైన్స్ టెక్నాలజీ ఆధారిత కార్యక్రమమే హనుమాన్ ప్రాజెక్టు (Healing and Nurturing Units for Monitoring, Aid and Nursing of Wildlife). 2026 మార్చి 3న ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా ఈ ప్రాజెక్టు ప్రారంభించారు. 93 ర్యాపిడ్ రెస్పాన్స్ వాహనాలు, 7 వన్యప్రాణి అంబులెన్సులతో మొత్తం 100 వాహనాలను అందుబాటులోకి తెచ్చారు. ఇవి GPS సామర్థ్యం కలిగి, ఆన్–సైట్ వెటర్నరీ సహాయం అందించి గాయపడిన జంతువులను రక్షిస్తాయి. 'హనుమాన్' డిజిటల్ యాప్ ద్వారా అటవీ సరిహద్దు గ్రామాల వారికి హెచ్చరికలు జారీ చేస్తారు. 'వజ్ర' బృందాలు, కుంకి ఏనుగులు, స్వచ్ఛంద సేవకుల నెట్‌వర్క్‌తో సమన్వయం చేస్తారు.


వైసీపీ పాలనలో పర్యావరణ వ్యవస్థలు విచ్ఛిన్నం: ఒక్క ఛాన్స్ అంటు ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి.. ల్యాండ్ నుంచి శాండ్.. మైన్ నుంచి వైన్ వరకు వాళ్ల నాయకులకు దోచిపెట్టాడు. అడవులు, ఖనిజ సంపద దోచుకుని పర్యావరణ వ్యవస్థలను విచ్ఛిన్నం చేశారు. శేషాచలం అడవుల నుంచి విలువైన ఎర్రచందనం కలపను అక్రమంగా ఖండా తరాలకు తరలించారు. కాకినాడలో మడ



అడవులను అక్రమంగా నరికివేసి పర్యావరణానికి తీవ్ర నష్టం చేకూర్చారు. కొండపల్లి రిజర్వ్ ఫారెస్ట్‌లో చెట్లు నరికి బొమ్మల తయారీకి వాడే కలపను అక్రమంగా తరలించారు. చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి సుమారు 30ఎకరాల అటవీ భూమిని ఆక్రమించి విలాసవంతమైన ఫాంహౌస్ నిర్మించుకున్నారు. అనంతపురంలో కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి సుమారు 20 ఎకరాల చెరువు భూమిని ఆక్రమించి ప్యాలస్ నిర్మించారు.



**నాదెండ్ల బ్రహ్మం**
**కమ్మ కార్పొరేషన్ చైర్మన్**





**చంద్రబాబునాయుడు కేవలం ఒక రాష్ట్ర నాయకుడు మాత్రమే కాదు... ప్రపంచ స్థాయిలో అభివృద్ధి, సాంకేతికత, పారదర్శక పరిపాలనకు మార్గదర్శకుడిగా నిలిచిన దూరదృష్టి కలిగిన నాయకుడు. రాష్ట్రాభివృద్ధికి ఆయన చూపిన విజన్, అమలు చేసిన సంస్కరణలు, నిర్మించిన అభివృద్ధి మోడల్ అనేవి ప్రపంచానికి ఒక ప్రేరణగా నిలిచాయి.**

# ఐటీ విప్లవ మార్గదర్శకుడు

# చంద్రబాబును వరించిన 'విజనరీ' అవార్డులు

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశలో స్పష్టమైన దృక్పథంతో ముందుకు నడిపించిన నాయకుడిగా, ఐటీ విప్లవానికి మార్గదర్శకుడిగా, పారదర్శక పాలనకు ప్రతీకగా నిలిచిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు దేశవ్యాప్తంగా మాత్రమే కాదు అంతర్జాతీయ వేదికలపై కూడా విశిష్ట గుర్తింపు పొందారు. ఆయనకు లభించిన అనేక గౌరవాలు, అవార్డులు కేవలం వ్యక్తిగత ప్రతిభకు పరిమితం కావు. అవి ఆయన అమలు చేసిన అభివృద్ధి విధానాలు, సాంకేతికత ఆధారిత పాలన, ప్రజా సంక్షేమంపై చూపిన కట్టుదిట్టమైన నిబద్ధతకు ప్రపంచం ఇచ్చిన గౌరవంగా నిలిచాయి.


హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటీ హబ్‌గా తీర్చిదిద్దడంలో ఆయన చూపిన దూరదృష్టి, ఈ-గవర్నెన్స్‌కు శ్రీకారం చుట్టిన సంస్కరణలు, పెట్టుబడులను ఆకర్షించే పారదర్శక విధానాలు- ఇవన్నీ కలిసి చంద్రబాబు నాయుడిని ఒక ఆధునిక పరిపాలన సాధకుడిగా నిలబెట్టాయి. ప్రపంచ ఆర్థిక వేదికలు, అంతర్జాతీయ సంస్థలు, ప్రముఖ విశ్వవిద్యాలయాలు ఆయన నాయకత్వాన్ని ప్రశంసిస్తూ అనేక అవార్డులు ప్రదానం చేయడం దీనికి నిదర్శనం.

ఈ గౌరవాలు ఒక వ్యక్తి విజయాన్ని మాత్రమే ప్రతిబింబించవు. ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే ఆయన సంకల్పానికి, రాష్ట్రాన్ని జ్ఞాన ఆర్థిక వ్యవస్థగా మలచాలనే విజన్‌కు ప్రపంచం తెలిపిన గౌరవ సూచకంగా భావించాలి. సుస్థిర అభివృద్ధి, సాంకేతికత ఆధారిత పరిపాలన, ప్రజాకేంద్రీకృత నిర్ణయాల ద్వారా ఒక రాష్ట్రాన్ని ఎలా రూపాంతరం చేయవచ్చో చంద్రబాబునాయుడు చూపించిన మార్గం ఇవి ప్రతిబింబిస్తున్నాయి. ఆయనకు లభించిన జాతీయ, అంతర్జాతీయ గుర్తింపులు ఆంధ్రప్రదేశ్ ప్రతిష్టను ప్రపంచ పటంలో నిలబెట్టడమే కాకుండా భవిష్యత్ నాయకత్వానికి ఒక ప్రేరణగా నిలుస్తున్నాయి.

**జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక అవార్డులు:**

ఆధునిక అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని ముందుకు నడిపించిన దూరదృష్టి కలిగిన నాయకుడిగా నారా చంద్రబాబునాయుడు జాతీయ స్థాయిలో అనేక ప్రతిష్టాత్మక గౌరవాలు అందుకున్నారు. ఈ అవార్డులు ఆయన పరిపాలనా సామర్థ్యం, ఆర్థిక సంస్కరణలు, సాంకేతికత ఆధారిత అభివృద్ధి మోడల్‌కు దేశవ్యాప్తంగా లభించిన విశ్వసనీయ గుర్తింపుగా నిలిచాయి.

1998లో ప్రముఖ ఆర్థిక పత్రిక The Economic Times చంద్రబాబునాయుడును Business Person of the Yearగా సత్కరించింది. పెట్టుబడులను ఆకర్షించే విధానాలు, పరిశ్రమలకు అనుకూల వాతావరణం సృష్టించడం, ఆర్థిక సంస్కరణల్లో ఆయన చూపిన చొరవకు ఇది గుర్తింపుగా నిలిచింది.




2000లో India Today Group నిర్వహించిన ఓటింగ్‌లో ఆయన్ను IT Indian of the Millenniumగా ఎంపిక చేశారు. హైదరాబాద్‌ను సైబరాబాద్‌గా మలచడం, ఐటీ రంగాన్ని వ్యవస్థీకృతంగా అభివృద్ధి చేయడం, డిజిటల్ ఇండియా ఆలోచనలకు ముందుగానే పునాది వేయడం వంటి చర్యలకు ఈ బిరుదు లభించింది. దేశంలో ఐటీ విప్లవానికి ఆయన చేసిన సేవలకు ఇది ఒక మైలురాయి గుర్తింపుగా నిలిచింది.

2016లో Bharatiya Chhatra Sansad, MIT School of Government కలిసి చంద్రబాబునాయుడుకు Aadarsh Mukhyamantri Puraskarను ప్రదానం చేశాయి. ప్రజల సంక్షేమం, పరిపాలనలో సంస్కరణలు, బాధ్యతాయుత నాయకత్వానికి ఇది దేశవ్యాప్తంగా లభించిన గౌరవంగా చెప్పుకోవచ్చు.

2017లో Institute of Directors నుంచి Golden Peacock Award అందుకోవడం ఆయన నాయకత్వ ప్రతిభకు మరో సాక్ష్యం. ప్రజా సేవలో పారదర్శకత, ఆర్థిక నిర్వహణలో క్రమశిక్షణ, రాష్ట్ర అభివృద్ధికి కట్టుబాటు చంద్రబాబు చేసిన విశేష కృషికి ఈ అవార్డు ప్రతిబింబంగా నిలిచింది.

2018లో Indian Council of Food and Agriculture చంద్రబాబునాయుడును Global Agriculture Policy Leadership Awardతో సత్కరించింది. వ్యవసాయ రంగంలో సాంకేతికత వినియోగం, రైతు సంక్షేమ పథకాలు, నీటి నిర్వహణలో వినూత్న విధానాలు... ఇవన్నీ కలిసి ఆయన్ను వ్యవసాయ సంస్కరణల్లో ముందంజలో నిలబెట్టాయి.

2025లో మళ్లీ The Economic Times నిర్వహించిన Corporate Excellence Awardsలో ఆయనకు Business Reformer of the Year అవార్డు లభించడం, కాలానుగుణంగా ఆయన ఆర్థిక దృక్పథం ఎంత సమకాలీనంగా ఉందో చూపిస్తుంది.


*తరువాయి 26లో..*


**అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు:**

*ఆధునిక పరిపాలనకు ప్రతీకగా నిలిచిన చంద్రబాబు తన దూరదృష్టి, సాంకేతికత ఆధారిత అభివృద్ధి విధానాలతో ప్రపంచ దృష్టిని ఆకర్షించారు. ఆయనకు లభించిన అంతర్జాతీయ గౌరవాలు ఒక నాయకుడిగా ఆయన పనితీరుతో పాటు, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి మోడల్‌కు ప్రపంచవ్యాప్తంగా లభించిన విశ్వసనీయతను కూడా ప్రతిబింబిస్తాయి.*

*1998లో అమెరికాలోని ఇల్లినాయిస్ రాష్ట్ర గవర్నర్ జిమ్ ఎడ్గార్ సెప్టెంబరు 24న Naidu Dayగా ప్రకటించడం ఒక విశేష ఘట్టంగా నిలిచింది. ఒక భారతీయ ముఖ్యమంత్రికి విదేశీ భూభాగంలో ఇలాంటి ప్రత్యేక గుర్తింపు లభించడం చాలా అరుదైన విషయం. ఇది చంద్రబాబు నాయకత్వం, ఆయన ప్రవేశపెట్టిన ఆధునిక ఆలోచనలు, అభివృద్ధి దృక్పథం అంతర్జాతీయ స్థాయిలో ఎంత ప్రభావం చూపించాయో స్పష్టంగా తెలియజేస్తుంది.*

*1999లో ప్రముఖ అంతర్జాతీయ పత్రిక Time Magazine చంద్రబాబునాయుడును South Asian of the Yearగా ఎంపిక చేసింది. ముఖ్యమంత్రిగా ఆయన చేపట్టిన సంస్కరణలు, ఐటీ రంగానికి ఇచ్చిన ప్రాధాన్యత, పరిపాలనలో సాంకేతికత వినియోగం వంటి అంశాలకు ఈ గౌరవం దక్కింది. ఈ గుర్తింపు ఆయన్ను దక్షిణాసియా ప్రాంతంలో అత్యంత ప్రభావవంతమైన నాయకుల్లో ఒకరిగా నిలబెట్టింది.*

*2001లో ప్రపంచ ప్రఖ్యాత టెక్నాలజీ సంస్థ Oracle Corporation ప్రచురించే Profit మ్యాగజైన్ చంద్రబాబు నాయుడిని ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న Seven Working Wondersలో ఒకరిగా ఎంపిక చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో ఆయన అమలు చేసిన ఈ-గవర్నెన్స్ విధానాలు, డిజిటల్ సంస్కరణలు, పెట్టుబడులకు అనుకూల వాతావరణం సృష్టించడం వంటి చర్యలకు ఇది ప్రపంచ స్థాయి ప్రశంసగా నిలిచింది.*

*2017లో అమెరికాలోని US-India Business Council చంద్రబాబునాయుడికి Transformative Chief Minister Award ప్రదానం చేసింది. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం, విధానాల్లో పారదర్శకతను తీసుకురావడం వంటి అంశాల్లో ఆయన చూపిన నాయకత్వానికి గుర్తింపుగా ఈ అవార్డు లభించింది.*

*చంద్రబాబునాయుడు కేవలం ఒక రాష్ట్ర నాయకుడు మాత్రమే కాదు... ప్రపంచ స్థాయిలో అభివృద్ధి, సాంకేతికత, పారదర్శక పరిపాలనకు మార్గదర్శకుడిగా నిలిచిన దూరదృష్టి కలిగిన నాయకుడు. రాష్ట్రాభివృద్ధికి ఆయన చూపిన విజన్, అమలు చేసిన సంస్కరణలు, నిర్మించిన అభివృద్ధి మోడల్ అనేవి ప్రపంచానికి ఒక ప్రేరణగా నిలిచాయి.*



ప్రత్యేక సంచిక

చైతన్యరథం

సోమవారం 20 ఏప్రిల్ 2026



# ఐటీ విప్లవ మార్గదర్శకుడు

# చంద్రబాబును వరించిన 'విజనరీ' అవార్డులు







25వ పేజీ తరువాయి..

ప్రో-బిజినెస్ విధానాలు, పెట్టుబడులకు అనుకూల వాతావరణం, పారిశ్రామిక వృద్ధికి ఇచ్చిన ప్రాధాన్యతకు ఇది తాజా గుర్తింపుగా నిలిచింది.

ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం, పెట్టుబడులను ఆకర్షించడంలో వినూత్న విధానాలు అమలు చేయడం, పరిశ్రమల విస్తరణకు బలమైన పునాది వేయడం, వ్యవసాయ రంగంలో సంస్కరణలు ప్రవేశపెట్టడం, టెక్నాలజీ ఆధారిత పారదర్శక పరిపాలనను అమలు చేయడం ద్వారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని ఒక సమగ్ర అభివృద్ధి మోడల్‌ను నిర్మించిన నాయకుడిగా నిలుస్తారు.

తెలుగుదేశం పార్టీ పరిపాలనలో ఆంధ్రప్రదేశ్‌ను Knowledge Economyగా తీర్చిదిద్దాలనే విజన్‌తో ముందుకు సాగిన ఆయనకు వచ్చిన ప్రతి అవార్డు, ఒక విజయ చిహ్నం మాత్రమే కాదు... ఒక అభివృద్ధి తత్వానికి ప్రతీక. దేశవ్యాప్తంగా మాత్రమే కాదు ప్రపంచ స్థాయిలో కూడా గుర్తింపు పొందిన కొద్దిమంది భారతీయ నాయకుల్లో చంద్రబాబు నాయుడు ఒకరని ఆయనకు దక్కిన గౌరవాలే నిదర్శనం.

## GFST & NTR మెమోరియల్ ట్రస్ట్

ఆధునిక అభివృద్ధి, సుస్థిర భవిష్యత్తు, సమాజ సేవ ఇలా మూడు అంశాలను సమన్వయం చేస్తూ ముందుకు సాగే నాయకుడిగా నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. పాలనలోనే కాదు, పాలనకు అతీతంగా కూడా సమాజానికి దిశానిర్దేశం చేయాలనే లక్ష్యంతో ఆయన చేపట్టిన కార్యక్రమాల్లో "గ్లోబల్ ఫోరం ఫర్ సస్టైనబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ (GFST)" "ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్" ప్రధానంగా నిలుస్తాయి.

2020 మార్చిలో హైదరాబాద్‌లో స్థాపించబడిన Global Forum for Sustainable Transformation (GFST) ఒక లాభాపేక్షలేని, రాజకీయాలకు అతీతమైన గ్లోబల్ థింక్ ట్యాంక్‌గా రూపుదిద్దుకుంది. దీనికి చంద్రబాబునాయుడు అధ్యక్షుడిగా, డైరెక్టర్‌గా మార్గనిర్దేశం చేస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలు, పాలనా విధానాలు, సాంకేతిక మార్పులు ఇవన్నింటినీ సమగ్రంగా విశ్లేషిస్తూ సుస్థిర అభివృద్ధికి మార్గాలు సూచించడం ఈ సంస్థ ప్రధాన లక్ష్యం. ప్రభుత్వాలు, పరిశ్రమలు, విద్యాసంస్థలు, నిపుణులను ఒకే వేదికపైకి తీసుకు వచ్చి దీర్ఘకాలిక విధానాలపై చర్చలు జరిపించడం ద్వారా GFST ఒక ఆలోచనా కేంద్రంగా ఎదుగుతోంది.

2023 జూన్‌లో "డీప్ టెక్నాలజీస్" అంశంపై GFST నిర్వహించిన సెమినార్ దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బ్లాక్‌చైన్, క్వాంటం కంప్యూటింగ్ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాలపై లోతైన చర్చలు జరిపి, భారత భవిష్యత్ దిశను సూచించే ప్రయత్నం చేసింది. ఈ క్రమంలో రూపొందించిన Vision India@2047 ఒక కీలక ప్రాజెక్ట్‌గా నిలిచింది. స్వాతంత్ర్యం శతాబ్ది సమయానికి భారతదేశాన్ని ప్రపంచ ఆర్థిక శక్తిగా నిలబెట్టాలనే లక్ష్యంతో రూపొందించిన ఈ విజన్ డాక్యుమెంట్‌ను 2023 ఆగస్టు 15న విశాఖపట్నంలో చంద్రబాబునాయుడు విడుదల చేయడం విశేషం. ఇది కేవలం ఒక డాక్యుమెంట్ మాత్రమే కాదు - భవిష్యత్ భారత నిర్మాణానికి ఒక వ్యూహాత్మక రోడ్‌మ్యాప్‌గా భావించవచ్చు.

సమాజ సేవలో చిరస్థాయిగా నిలిచిన మరో ప్రముఖ కార్యక్రమం NTR Memorial Trust. 1997లో స్థాపించబడిన ఈ ట్రస్ట్ సేవా కార్యక్రమాల్లో విశేష పాత్ర పోషిస్తూ ముందుకు సాగుతోంది. విద్య, ఆరోగ్యం, ఉపాధి, మహిళల సాధికారత- ఇలా అనేక రంగాల్లో ఈ ట్రస్ట్ చేపడుతున్న కార్యక్రమాలు వేలాది మందికి ఆశాజ్యోతిగా నిలుస్తోంది.


హైదరాబాద్‌లో స్థాపించిన ఆధునిక రక్త బ్యాంక్, థలసేమియా సెంటర్ ద్వారా అనేకమంది ప్రాణాలను కాపాడుతూ విశాఖపట్నం, తిరుపతి నగరాల్లో కూడా రక్త బ్యాంక్ సేవలను విస్తరించడం ట్రస్ట్ సేవా విస్తృతిని తెలియజేస్తుంది. పేద విద్యార్థులకు ఉచిత విద్య, స్కాలర్‌షిప్‌లు, శిక్షణా కార్యక్రమాలు అందించడం ద్వారా భవిష్యత్ తరాలకు బలమైన పునాది వేస్తోంది. చల్లపల్లి (కృష్ణా జిల్లా)లోని పాఠశాలలు, మహిళల కోసం ప్రత్యేకంగా నడిపిస్తున్న జూనియర్, డిగ్రీ కళాశాలలు- ఇవి అన్నీ సమాజంలో ఒక పాజిటివ్ మార్పు తీసుకురావాలనే లక్ష్యంతోనే కొనసాగుతున్నాయి.

ఈ ట్రస్ట్ రోజువారీ కార్యకలాపాలను నారా భువనేశ్వరి మేనేజింగ్ ట్రస్టీగా సమర్థవంతంగా పర్యవేక్షిస్తూ సేవా కార్యక్రమాలను మరింత విస్తరింపజేస్తున్నారు. ఆమె నాయకత్వంలో ట్రస్ట్ మరింత సమర్థవంతంగా పనిచేస్తూ సేవా పరంపరను కొనసాగిస్తోంది. అభివృద్ధి అంటే కేవలం ఆర్థిక వృద్ధి మాత్రమే కాదు, సమాజంలోని ప్రతి వర్గానికి అవకాశాలు కల్పించడం అనే ఆయన నమ్మకం ఈ కార్యక్రమాల ద్వారా ప్రతిఫలిస్తోంది.

అభివృద్ధి దిశలో దృఢమైన సంకల్పం, సాంకేతికతపై స్పష్టమైన దృష్టి, సమాజ సేవపై అంకితభావం - ఈ మూడు లక్షణాల సమాహారమే నారా చంద్రబాబునాయుడు నాయకత్వం. Global Forum for Sustainable Transformation వంటి వేదికల ద్వారా భవిష్యత్ ఆలోచనలకు రూపకల్పన చేస్తూనే NTR Memorial Trust ద్వారా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడం ఆయన ప్రత్యేకత. ఈ ప్రయాణం ఆయనను కేవలం రాజకీయ నాయకుడిగా కాకుండా సమగ్ర అభివృద్ధికి మార్గదర్శకుడిగా నిలబెడుతోంది.



కోట్ని బాలాజీ
డీసీఎంఎస్ చైర్మన్



*దేశంలో ఏ పార్టీకీ లేనంతగా కోటి మందికిపైగా కార్యకర్తలు తెలుగుదేశం పార్టీకి ఉన్నారంటే అది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలే ప్రధాన కారణం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. మీ నాయకత్వంలో కార్యకర్తలు నిజమైన "అధినేత"లుగా గుర్తింపు పొందుతున్నారు. కార్యకర్తల సంక్షేమం ద్వారా టీడీపీ మరింత బలపడి తెలుగు ప్రజల సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నాం.*

# కార్యకర్తలే అధినేతలు



దేశ రాజకీయ చరిత్రలో అనేక ప్రాంతీయ పార్టీలు ఏర్పడి అతి తక్కువ సమయంలోనే కాలగర్భంలో కలిసిపోయినా తెలుగుదేశం పార్టీ మాత్రం 44 ఏళ్లు దాటినా చెక్కు చెదరకుండా అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా తెలుగు ప్రజల సేవకు అంకితమై ఉండటానికి ప్రధాన కారణం లక్షలాది కార్యకర్తల అపారమైన త్యాగం, నిబద్ధత. దేశంలో ఏ పార్టీకీ లేనంతగా కోటి మందికిపైగా కార్యకర్తలు తెలుగుదేశం పార్టీకి ఉన్నారంటే అది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలే ప్రధాన కారణం. ఎన్ని ఆటుపోట్లు, కష్టనష్టాలు ఎదురైనా కార్యకర్తల సంక్షేమం టీడీపీ యొక్క ప్రధాన బాధ్యత అని చంద్రబాబునాయుడు నాయకత్వం ఎప్పుడూ నమ్ముతుంది.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 2014 మహానాడులో యువ నాయకుడు నారా లోకేష్ ప్రతిపాదన మేరకు కార్యకర్తల సంక్షేమ విభాగం ఏర్పాటు చేయడం ద్వారా ఈ సంకల్పం స్పష్టమైంది. చంద్రబాబు దూరదృష్టి, నిరంతర కృషి ఫలితంగా 2025 జనవరి 1 నుంచి కార్యకర్తల ప్రమాద బీమా మొత్తాన్ని రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచి కార్యకర్తలకు అండగా నిలిచారు. కార్యకర్తల బిడ్డల వివాహాలు, వైద్య చికిత్స, సహజ మరణాలు, జీవనోపాధి, ఇతర ఆర్థిక అవసరాల్లో పార్టీ అండగా నిలుస్తోంది. ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించే శిక్షణ తరగతులు, "కాఫీ విత్ చంద్రబాబు", "కాఫీ విత్ లోకేష్" వంటి కార్యక్రమాల ద్వారా కార్యకర్తల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరిస్తున్నారు.


కార్యకర్తల ఆర్థిక బలోపేతం కోసం E-3 (Ethical Economic Empowerment) కార్యక్రమం ద్వారా కార్యకర్తలకు ఎంట్రప్రెన్యూర్‌షిప్ అవకాశాలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందిస్తున్నారు. ఎన్టీఆర్ మోడల్ స్కూల్స్ ద్వారా కార్యకర్తల పిల్లలకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో చల్లపల్లి, తెలంగాణలో వరంగల్‌లో స్కూల్స్ నడుపుతున్నారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ద్వారా 20 లక్షల మందికి పైగా ఉచిత వైద్య శిబిరాలు, ప్రకృతి విపత్తుల్లో 10 లక్షల మందికి సాయం, తలసేమియా అవగాహన, 80వేల యూనిట్లకు పైగా రక్తదానం, ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్, బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి సేవలు వంటి అనేక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

పార్టీ కోసం ప్రాణాలర్పించిన తోట చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించడానికి చట్ట సవరణ చేయడం, ప్రత్యేక కాల్ సెంటర్ ద్వారా కార్యకర్తల సమస్యలను తక్షణం పరిష్కరించడం, ఇవన్నీ చంద్రబాబుకు కార్యకర్తల పట్ల ఉన్న హృదయపూర్వక నిబద్ధతను ప్రతిబింబిస్తాయి.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. మీ నాయకత్వంలో కార్యకర్తలు నిజమైన "అధినేత"లుగా గుర్తింపు పొందుతున్నారు. కార్యకర్తల సంక్షేమం ద్వారా టీడీపీ మరింత బలపడి తెలుగు ప్రజల సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నాం.

**సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి,**
**సర్వేపల్లి ఎమ్మెల్యే**







*ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్‌కల్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థ వేగంగా అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోంది. రెండేళ్ల కూటమి ప్రభుత్వంలో పంచాయతీరాజ్ శాఖకు రూ.41,789 కోట్లు కేటాయించి గ్రామాల బలోపేతానికి కృషి చేస్తున్నారు. ముఖ్యంగా వికేంద్రీకరణకు ఆయన ఇచ్చిన ప్రాధాన్యం పంచాయతీలకు కొత్త ఊపునిచ్చింది.*

# గ్రామ స్వరాజ్య సాధకుడు చంద్రబాబు

గ్రామీణాభివృద్ధి అంటే కేవలం రహదారులు, భవనాలు కాదు... గ్రామస్థాయిలో ప్రజలకు అధికారం, బాధ్యతలు, అవకాశాలు కల్పించడం. ఈ భావనను ఆచరణలో పెట్టిన నాయకుల్లో ముందు వరుసలో నిలిచే పేరు నారా చంద్రబాబు నాయుడు. ఆయన పాలనలో పంచాయతీరాజ్ వ్యవస్థకు వచ్చిన మార్పులు, సంస్కరణలు రాష్ట్ర గ్రామాల రూపురేఖలను మార్చిన కీలక దశగా నిలిచాయి. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్‌కల్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థ వేగంగా అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోంది. రెండేళ్ల కూటమి ప్రభుత్వంలో పంచాయతీరాజ్ శాఖకు రూ.41,789 కోట్లు కేటాయించి గ్రామాల బలోపేతానికి కృషి చేస్తున్నారు.


ముఖ్యంగా వికేంద్రీకరణకు ఆయన ఇచ్చిన ప్రాధాన్యం పంచాయతీలకు కొత్త ఊపునిచ్చింది. గ్రామ పంచాయతీలకు ఆర్థిక, పరిపాలనా స్వయం ప్రతిపత్తి కల్పిస్తూ స్థానిక అవసరాలకు స్థానికంగానే పరిష్కారాలు కనుగొనే వ్యవస్థను బలోపేతం చేశారు. పంచాయతీలకు అందించే దిశగా చర్యలు తీసుకోవడం ఆయన పాలనలో ప్రత్యేకతగా నిలిచింది. గత ప్రభుత్వ కాలంలో పంచాయతీరాజ్ నిధుల దుర్వినియోగంతో వ్యవస్థ దెబ్బతిన్నప్పటికీ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం దానిని పునరుద్ధరించి వికాస మార్గంలో నడిపిస్తోంది. ఆగస్టు 23న ఒకే రోజులో 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించి ప్రపంచ రికార్డు సృష్టించారు.

పల్లె పండుగ-1.0, పల్లె పండుగ-2.0 కార్యక్రమాల ద్వారా రూ.3,800 కోట్లతో 6 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు, 1300 కిలో మీటర్ల బీటీ రహదారులు, 25,564 గోకులాలు, 12,950 నీటి తొట్టెలు, 20,296 పంట కుంటలను వేగంగా నిర్మించారు. "అడవి తల్లి బాట" ద్వారా రూ.1,005 కోట్లతో 1,069 కి.మీ రోడ్లు నిర్మించి డోలీ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముందడుగు వేశారు.

పారదర్శకతకు పెద్దపీట వేస్తూ ఈ-గవర్నెన్స్‌కు శ్రీకారం చుట్టారు. ఈ-పంచాయతీ, ఆన్‌లైన్ సేవలు, డిజిటల్ రికార్డుల ద్వారా గ్రామస్థాయిలోను పరిపాలన వేగవంతమైంది. ప్రజలకు సేవలు అందించే విధానంలో మధ్యవర్తిత్వం తగ్గి, నేరుగా లబ్ధి చేకూరే పరిస్థితులు ఏర్పడ్డాయి.

పంచాయతీరాజ్ సంస్థలకు రావాల్సిన 14, 15 ఆర్థిక సంఘం నిధులలో నేరుగా పంచాయతీరాజ్‌కు విడుదల చేయడం ద్వారా గ్రామీణాభివృద్ధికి ఊతమిచ్చారు. కేంద్ర నివేదికల ప్రకారం జవాబుదారీతనంలో రాష్ట్రం 6వ స్థానానికి ఎదగడం, పలు జాతీయ అవార్డులు అందుకోవడం రాష్ట్ర పురోగతికి నిదర్శనం. ప్రతి వ్యక్తికీ రోజుకు 55 లీటర్ల స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యం. కేంద్ర సహకారంతో ప్రాజెక్టు గడువు 2028 జూలై 31 వరకు పొడిగించబడింది. కొత్త పైపులైన్ల ద్వారా సంవత్సరమంతా నీటి సరఫరా కల్పించేందుకు చర్యలు చేపడుతున్నారు. ఉపాధి హామీ పథకాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ గ్రామీణ కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలోను ఆయన పాలన ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. పనుల్లో పారదర్శకత కోసం ఆధునిక సాంకేతికతను వినియో గించడం ద్వారా అవినీతికి అడ్డుకట్ట వేసే ప్రయత్నం చేశారు.

పంచాయతీరాజ్ వ్యవస్థలో తీసుకొచ్చిన ఈ సంస్కరణలు రాష్ట్రానికి జాతీయ స్థాయిలో గుర్తింపును తెచ్చాయి. జవాబుదారీతనం, పారదర్శకత, సేవల సమర్థతలో ఆంధ్రప్రదేశ్ ముందంజలో నిలిచేలా చేశారు. గ్రామ స్వరాజ్యం అన్నది ఒక సిద్ధాంతం మాత్రమే కాకుండా, ఆచరణలోకి తీసుకురాగలమనే నమ్మకాన్ని కల్పించిన నాయకుడు చంద్రబాబునాయుడు. ఆయన జన్మదినం సందర్భంగా గ్రామాల అభివృద్ధి పట్ల ఆయన చూపిన దూరదృష్టి, సంస్కరణల పట్ల ఆయన నిబద్ధత మరోసారి గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది.





- దూండి రాకేశ్

ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్





ప్రత్యేక సంచిక

***క్రీడా రంగాన్ని బలోపేతం చేయాలనే స్పష్టమైన దృక్పథంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు  అడుగులు లేస్తున్నారు. ఆయన నాయకత్వంలో క్రీడలకు ప్రాధాన్యం పెంచి కొత్త ఊపిరి పోశారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన క్రీడా రంగాన్ని పునరుద్ధరించేందుకు చంద్రబాబు చర్యలు చేపట్టారు. యువతకు సరైన వేదికలు, అవకాశాలు కల్పిస్తే వారు అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారన్న నమ్మకంతో క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు.***

# క్రీడాభివృద్ధి ప్రదాత చంద్రబాబు

యువతలో ఉన్న అపార ప్రతిభను వెలికితీసి ప్రపంచ స్థాయికి చేర్చాలంటే క్రీడా రంగాన్ని బలోపేతం చేయాలనే స్పష్టమైన దృక్పథంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు  అడుగులు లేస్తున్నారు. ఆయన నాయకత్వంలో క్రీడలకు ప్రాధాన్యం పెంచి కొత్త ఊపిరి పోశారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన క్రీడా రంగాన్ని పునరుద్ధరించేందుకు చంద్రబాబు చర్యలు చేపట్టారు. యువతకు సరైన వేదికలు, అవకాశాలు కల్పిస్తే వారు అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారన్న నమ్మకంతో క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. 2025-26 బడ్జెట్‌లో క్రీడా రంగానికి రూ.159కోట్లు కేటాయించి అమరావతిని అంతర్జాతీయ ప్రమాణాలతో స్పోర్ట్స్ సిటీగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రణాళికలు రూపొందిం చడం ఇందుకు నిదర్శనం. 2027లో జాతీయ క్రీడలు, ఖేలో ఇండియా పోటీలను రాష్ట్రంలో నిర్వహించేందుకు కార్యాచరణ చేపడుతున్నారు. క్రీడాకారుల ప్రోత్సాహానికి ప్రాధాన్యం ఇస్తూ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన 43 మందికి రూ.4.09 కోట్లు ప్రోత్సాహకాలు అందజేశారు. జ్యోతి యర్రాజీ, శ్రీచరణి వంటి మహిళా క్రీడాకారిణులకు రూ.3లక్షల చొప్పున క్రీడా ప్రోత్సాహకాలు అందించి వారి ప్రతిభను పోత్సహించారు. ప్రతిభావంతులకు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో 3 శాతం ఉద్యోగ రిజర్వేషన్ కల్పించడం ద్వారా మెగా డీఎస్సీ ద్వారా స్పోర్ట్స్ కోటాలో 421 మందికి పైగా ఉద్యోగాలు సాధించడంలో క్రీడాకారులకు ప్రోత్సాహం కల్పించారు. క్రీడలను వృత్తిగా ఎంచుకునే యువతకు ఇది నమ్మకం కలిగించే అడుగు. క్రీడా రంగంలో పారదర్శకత పెంపు దిశగా 'శాప్'లో సంస్కరణలు చేపట్టి ఉద్యోగుల ఉద్యోగ విరమణ వయసును 62 సంవత్సరాలకు పెంచి అనుభవాన్ని యువతకు అందించే చర్యలు తీసుకున్నారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని 2వేలకు పైగా క్రీడాకారులతో ఘనంగా నిర్వహించారు. అమరావతి చాంపియన్‌షిప్ పేరిట రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించడం ద్వారా క్రీడా స్ఫూర్తి పెంపొందిస్తున్నారు.




గ్రామీణ స్థాయిలో క్రీడలను విస్తరించేందుకు అంతర్జాతీయ, జాతీయ ఆటలు, కార్పొరేట్ లీగ్స్, యెగా పోటీలు వాకథాన్, మారథాన్ పోటీలు నిర్వహించాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం నూతన క్రీడా పాలసీ తీసుకొచ్చి 90 రోజుల యాక్షన్ ప్లాన్ ద్వారా క్రీడాభివృద్ధికి వరల్డ్ క్లాస్ మెకానిజానికి కృషి చేస్తున్నారు. క్రీడల అభివృద్ధిని వేగవంతం చేయాలన్న లక్ష్యంతో తిరుపతిని స్పోర్ట్స్  సిటీగా, రాయలసీమను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ పోటీల నిర్వహణతో పాటు మౌలిక వసతుల అభివృద్ధికి పునాది వేశారు.


కరణం మల్లీశ్వరి, పుల్లెల గోపీచంద్, కోనేరు హంపి, పీవీ సింధు వంటి క్రీడాకారులు ప్రపంచ వేదికలపై రాణించడం వెనుక చంద్రబాబునాయుడు విప్లవాత్మక నిర్ణయాలు కీలక పాత్ర పోషించాయి. గోపీచంద్ అకాడమీకి భూముల కేటాయింపు వంటి నిర్ణయాలు దీర్ఘకాలిక ఫలితాలను ఇచ్చాయి. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా, నవ్యాంధ్ర ముఖ్యమంత్రిగా క్రీడాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారు. అదే స్ఫూర్తితో రాష్ట్రంలోనూ ఆధునిక సదుపాయాలతో క్రీడా మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని సంకల్పించారు.




**రవినాయుడు,**
**శాప్ చైర్మన్**





ప్రత్యేక సంచిక

నందమూరి తారకరామారావు ప్రారంభించిన "పేదలకు ఇళ్లు" అనే ఆలోచనకు... నేడు చంద్రబాబు నాయకత్వంలో మరింత విస్తృత రూపం దక్కింది. ఆ స్ఫూర్తినే మార్గదర్శకంగా తీసుకుని "2029 నాటికి ఇల్లు లేని కుటుంబం రాష్ట్రంలో ఉండకూడదు" అనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

# పేదల సొంతింటి కల సాకారం

# చంద్రబాబు మార్క్ 'గృహ విప్లవం'








దేశ అభివృద్ధి అంటే కేవలం రహదారులు, పరిశ్రమలు, టెక్నాలజీ ప్రాజెక్టులు మాత్రమే కాదు... ప్రతి పేద కుటుంబానికా ఒక సురక్షితమైన గూడు కల్పించడం కూడా అదే స్థాయిలో ముఖ్యమైనది. ఆ భావనతో "ప్రతి కుటుంబానికీ సొంత ఇల్లు" అనే లక్ష్యాన్ని కార్యరూపంలోకి తీసుకొస్తున్న నాయకత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు. ఆయన దృష్టిలో ఇల్లు అనేది కేవలం గోడల సముదాయం కాదు... అది ఒక కుటుంబ గౌరవం, భద్రత, భవిష్యత్తుకు పునాది. అదే భావంతో పేదవాడి జీవితంలో వెలుగులు నింపే గృహ నిర్మాణ విప్లవానికి శ్రీకారం చుట్టారు. నందమూరి తారకరామారావు ప్రారంభించిన "పేదలకు ఇళ్లు" అనే ఆలోచనకు... నేడు చంద్రబాబు నాయకత్వంలో మరింత విస్తృత రూపం దక్కింది. ఆ స్ఫూర్తినే మార్గదర్శకంగా తీసుకుని "2029 నాటికి ఇల్లు లేని కుటుంబం రాష్ట్రంలో ఉండకూడదు" అనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

### 21 నెలల్లోనే 5.50 లక్షల గృహ ప్రవేశాలు

ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే జరిగిన తొలి క్యాబినెట్ సమావేశంలోనే పెండింగ్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఆ ఆదేశాలు కేవలం మాటలకే పరిమితం కాకుండా నిరంతర సమీక్షలతో వేగంగా అమలు చేయించి కేవలం 21 నెలల్లోనే 5.50 లక్షల కుటుంబాలకు సొంతింటి కలను నిజం చేశారు. ఇది కేవలం గృహ ప్రవేశం కాదు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూసిన ఆశ నెరవేరిన ఆనంద క్షణం. పట్టణ, గ్రామీణ ప్రాంతాలను సమానంగా పరిగణలోకి తీసుకోవడం ద్వారా ప్రతి వర్గానికీ చేరువ కావాలన్న ప్రభుత్వ సంకల్పం స్పష్టంగా కనిపిస్తోంది. గతంలో నిర్లక్ష్యానికి గురైన టిడ్కో ఇళ్లను కూడా త్వరితగతిన పూర్తి చేసి మార్చి 31న లబ్ధిదారులకు అందజేశారు.

### పేదల ఇంటి కలకు భరోసా

పీఎంఏ-ఎన్టీఆర్ హౌసింగ్ పథకం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని నిరుపేదలకు ఇళ్లు అందించేందుకు ప్రభుత్వం వేగంగా చర్యలు చేపడుతోంది. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల నుంచి 4 లక్షల దరఖాస్తులు స్వీకరించగా.... ఆవాస్ ప్లస్ యాప్ ద్వారా ఇంటి వద్దే దరఖాస్తు చేసుకునే సౌకర్యం కల్పించింది. ఇళ్ల కేటాయింపులో ఎలాంటి వివక్ష లేకుండా, రాజకీయ జోక్యం లేకుండా పారదర్శక విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. అర్హులైన ప్రతి పేద కుటుంబానికీ ఇల్లు అందించాలన్న లక్ష్యంతో దరఖాస్తు నుంచి కేటాయింపు వరకు మొత్తం ప్రక్రియను టెక్నాలజీ ఆధారంగా నిర్వహిస్తోంది. అలాగే స్థలం ఉన్నా ఇల్లు నిర్మించుకోలేని పేదలకు ఆర్థిక సాయం కూడా అందిస్తోంది.


### ప్రతి పేదవాడికీ సొంత ఇల్లు-విజన్‌ఏ2047 లక్ష్యం

ఇల్లు లేని ప్రతి కుటుంబానికీ సొంతిల్లు కల్పించాలన్నదే స్వర్ణాంధ్ర విజన్‌ఏ2047 ప్రధాన లక్ష్యం. సొంత ఇల్లు ఉండటం వల్ల కుటుంబాలకు ఆర్థిక, సామాజిక భద్రత పెరుగుతుంది. ఇది వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే కాకుండా భవిష్యత్తుకు స్థిరత్వాన్ని ఇస్తుంది. ఈ లక్ష్యంతో ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల స్థలాన్ని కేటాయిస్తోంది. ఇంటి నిర్మాణానికి గ్రామీణ ప్రాంతాల్లో రూ.2.50 లక్షలు, పట్టణాల్లో రూ.1.50 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తోంది. అదనంగా రహదారులు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతులను కూడా అభివృద్ధి చేస్తోంది.

పేదలకు ఇల్లు ఇవ్వడం అంటే కేవలం గోడలు నిర్మించడం కాదు వారి జీవితాలకు స్థిరత్వం, కుటుంబాలకు భద్రత, భవిష్యత్తుకు ఆశను అందించడం. ప్రతి పేదవాడి ముఖంలో ఆనందాన్ని చూడాలన్న సంకల్పంతో సమాజంలో సమానత్వాన్ని బలపరుస్తూ అభివృద్ధిని వేగవంతం చేసిన పేదల పెన్నిధి నారా చంద్రబాబునాయుడుకు జన్మదినోత్సవ శుభాకాంక్షలు.

కిడారి శ్రావణ్
గిరిజన కో-అపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్






చైతన్యరథం

ప్రత్యేక సంచిక

సోమవారం 20 ఏప్రిల్ 2026




*చంద్రబాబు గతంలో 'జన్మభూమి' కార్యక్రమం ద్వారా ప్రజలను, ఎనఆరవలను, పారిశ్రామికవేత్తలను సమాజ సేవలో భాగస్వాములను చేశారు. గ్రామాల్లో మార్పులు తెచ్చారు. అదే స్ఫూర్తితో పీ4ను ఒక ప్రజా ఉద్యమంగా మార్చారు. ఇప్పుడు రాష్ట్ర స్థాయి సొసైటీ ఏర్పాటుచేసి సీఎం చైర్‌పర్సన్‌గా, డిప్యూటీ సీఎం వైస్ చైర్‌పర్సన్‌గా, జిల్లా-నియోజకవర్గ-గ్రామ స్థాయి వరకు స్పష్టమైన నిర్మాణాన్ని ఏర్పాటు చేశారు. కాల్ సెంటర్, టెక్ టీమ్, ప్రోగ్రామ్ టీమ్‌లతో పటిష్ట వ్యవస్థను నిర్మించారు.*


# చంద్రబాబు దార్శనికత

# సమాజ పునర్నిర్మాణానికి పునాది

పేదరికం ఒక దేశం లేదా రాష్ట్రానికి కేవలం ఆర్థిక సమస్య మాత్రమే కాదు... అది మానవ సామర్థ్యాలను కుంచించేసే, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే సామాజిక వ్యాధి. ఈ వ్యాధిని సమూలంగా నిర్మూలించి ప్రతి పౌరుడిని అభివృద్ధి యాత్రలో సమాన భాగస్వామిని చేయాలనే దృఢ సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'జీరో పావర్టీ-పీ4' (పబ్లిక్, ప్రైవేటు, పీపుల్, పార్టనర్‌షిప్) విధానానికి శ్రీకారం చుట్టారు. ఇది కేవలం పథకం కాదు.... ఇది ఒక సామాజిక ఉద్యమం, సమాజంలోని అట్టడుగు 20 శాతం పేదల్ని ఉన్నత 10 శాతం సంపన్నులు ఆదుకోవడం ద్వారా సమానత్వాన్ని సాధించే వినూత్న మార్గం.

పీ4 విధానంలో మార్గదర్శి అని పిలువబడే ఆర్థికంగా బలమైన కుటుంబాలు, 'బంగారు కుటుంబం' అని పిలువబడే దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలను దత్తత తీసుకుంటాయి. కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, వ్యాపార అవకాశాలు, మానసిక మార్గదర్శకత్వం వంటి అన్ని రంగాల్లో మార్గదర్శి కుటుంబం బంగారు కుటుంబానికి అండగా నిలుస్తుంది. ఇది ప్రభుత్వం ఒక్కటే కాకుండా... ప్రజలు, ప్రైవేటు రంగం, కార్పొరేట్లు, ఎన్ఆర్ఐలు, పారిశ్రామికవేత్తలు అందరూ కలిసి పనిచేసే భాగస్వామ్య మోడల్.

ఈ విధానం ఉగాది సందర్భంగా 2025 మార్చి 30న అమరావతిలో సీఎం చంద్రబాబు చేతులమీదుగా ప్రారంభమైంది. స్వర్ణాంధ్ర 2047 దృష్టితో, 2029 నాటికి రాష్ట్రాన్ని పేదరికం లేని రాష్ట్రంగా మార్చాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం




రూపొందించబడింది. గడచిన 12 నెలల్లోనే ఈ ఉద్యమం అద్భుతమైన ఫలితాలు సాధించింది. 1.06 లక్షల మంది మార్గదర్శులు ముందుకు వచ్చి సుమారు 10.30 లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్నారు. ఇందులో 2.1 లక్షలకు పైగా కుటుంబాలు నేరుగా లబ్ధి పొందాయి. కుప్పంలో టీవీఎస్, మెగా, అదానీ వంటి కంపెనీలు వేలాది కుటుంబాలను దత్తత తీసుకోవడం ఈ కార్యక్రమం విస్తృత స్వీకారానికి నిదర్శనం.


చంద్రబాబు గతంలో 'జన్మభూమి' కార్యక్రమం ద్వారా ప్రజలను, ఎన్ఆర్ఐలను, పారిశ్రామికవేత్తలను సమాజ సేవలో భాగస్వాములను చేశారు. గ్రామాల్లో మార్పులు తెచ్చారు. అదే స్ఫూర్తితో పీ4ను ఒక ప్రజా ఉద్యమంగా మార్చారు. ఇప్పుడు రాష్ట్ర స్థాయి సొసైటీ ఏర్పాటుచేసి సీఎం చైర్‌పర్సన్‌గా, డిప్యూటీ సీఎం వైస్ చైర్‌పర్సన్‌గా, జిల్లా-నియోజకవర్గ-గ్రామ స్థాయి వరకు స్పష్టమైన నిర్మాణాన్ని ఏర్పాటు చేశారు. కాల్ సెంటర్, టెక్ టీమ్, ప్రోగ్రామ్ టీమ్‌లతో పటిష్ట వ్యవస్థను నిర్మించారు.


చంద్రబాబు నాయకత్వం ఎప్పుడూ దూరదృష్టి కలిగినది. విజన్ 2047తో ఆంధ్రప్రదేశ్‌ను వి2.4 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ఆయన ఆశిస్తున్నారు. ఆ ఆశయంలో పేదరిక నిర్మూలన కీలకం. పీ4 ద్వారా సమాజంలోని వనరులను, సామర్థ్యాలను సమానంగా పంచుకోవడం ద్వారా ప్రతి వ్యక్తీ 'గివ్ బ్యాక్ టు సొసైటీ' భావనతో ముందుకు వస్తున్నారు. ఇది కేవలం సహాయం కాదు-ఇది సామర్థ్యాలను అభివృద్ధి చేసి స్వావలంబనను ప్రోత్సహించే మార్గం.


సీఎం చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా... ఆయన దార్శనిక ఆలోచనలు మనందరినీ ప్రేరేపిస్తాయి. ప్రతి సంపన్నుడు ఒక మార్గదర్శిగా, ప్రతి పేద కుటుంబం ఒక బంగారు కుటుంబంగా మారి 2047 నాటికి పేదరికం లేని, సమృద్ధిగల ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించడంలో మనమంతా భాగస్వాములమవ్వాలి. చంద్రబాబు నాయకత్వంలో ఈ ఉద్యమం దేశానికే మార్గదర్శకమవుతుందని నమ్మకం.




డాక్టర్ నూకసాని బాలాజీ
పర్యాటక కార్పొరేషన్ చైర్మన్




# చైతన్యరథం

ప్రత్యేక సంచిక

సోమవారం 20 ఏప్రిల్ 2026




***చంద్రబాబు అభివృద్ధిని సంక్షేమం నుంచి వేరుచేయకుండా జోడెద్దు బండిలా చూస్తారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ.53,752 కోట్లు, విద్యకు రూ.34,875 కోట్లు (పాఠశాల విద్యా శాఖకు మాత్రమే రూ.32,308 కోట్లు), నీటి వనరులకు రూ.18,224 కోట్లు కేటాయించారు. పోలవరం ప్రాజెక్టుకు రూ. 6,105 కోట్లు, అమరావతికి రూ.6,000 కోట్లు, రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు రూ.10,014 కోట్లు ఇవ్వడం రాష్ట్ర జీవనాడులకు ప్రాణం పోసినట్టు. విద్యుత్ శాఖలో ట్రూఅప్ ఛార్జీల భారం ప్రజలపై పడకుండా ప్రభుత్వమే భరించి, రెన్యూవబుల్ ఎనర్జీపై దృష్టి సారించారు.***

## ఆర్థిక సంస్కరణలకు చిరునామా

# సీఎం చంద్రబాబు జమానా




నారా చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా మూడోసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి (2024 జూన్) కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకు ఆర్థిక శాఖలో చేపట్టిన కార్యక్రమాలు రాష్ట్రానికి కొత్త ఊపిరి అందించాయి. గత ఐదేళ్లలో ఆర్థికంగా చితికిపోయిన రాష్ట్రాన్ని తిరిగి స్థిరపరచి, అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమతూకంగా ముందుకు తీసుకెళ్తున్నారు.

**ఆర్థిక స్థిరత్వానికి బలమైన పునాది**

చంద్రబాబు నాయకత్వంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.3,32,205 కోట్లు బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఇది రాష్ట్ర చరిత్రలో అతి పెద్ద బడ్జెట్. రెవెన్యూ ఖర్చు రూ.2,56,142 కోట్లు, క్యాపిటల్ ఖర్చు రూ.48,697 కోట్లు ఉండటం ఆయన ఆర్థిక క్రమశిక్షణకు నిదర్శనం. గత పాలనలో వదిలిన అప్పుల భారం నుంచి రాష్ట్రాన్ని బయటపడేసి, కేంద్రంతో డబుల్ ఇంజిన్ వేగంతో పనులు ముందుకు తీసుకెళ్తున్నారు.


**బలహీనవర్గాలకు బలమైన అండ**

ఆర్థిక శాఖలో చంద్రబాబు సంక్షేమానికి పెద్దపీట వేశారు. సాంఘిక సంక్షేమానికి రూ.91,527 కోట్లు, బీసీల సంక్షేమానికి రూ.51,021 కోట్లు కేటాయించడం ద్వారా బలహీనవర్గాలకు న్యాయం చేశారు. పింఛన్లు రూ.4,000కు పెంచి, వికలాంగులకు రూ.6,000, మంచానికి పరిమితులైనవారికి రూ.15,000 ఇవ్వడం దేశంలోనే అపూర్వం. అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభించి 269 కేంద్రాల ద్వారా పేదల కడుపు నింపుతున్నారు. తల్లికి వందనం, స్త్రీ శక్తి ఉచిత బస్సు వంటి పథకాలు మహిళల ఆర్థిక స్వావలంబనను బలపరుస్తున్నాయి.

**భవిష్యత్‌కు బలమైన పునాది**

చంద్రబాబు అభివృద్ధిని సంక్షేమం నుంచి వేరుచేయకుండా జోడెద్దు బండిలా చూస్తారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ.53,752 కోట్లు, విద్యకు రూ.34,875 కోట్లు (పాఠశాల విద్యా శాఖకు మాత్రమే రూ.32,308 కోట్లు), నీటి వనరులకు రూ.18,224 కోట్లు కేటాయించారు. పోలవరం ప్రాజెక్టుకు రూ. 6,105 కోట్లు, అమరావతికి రూ.6,000 కోట్లు, రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు రూ.10,014 కోట్లు ఇవ్వడం రాష్ట్ర జీవనాడులకు ప్రాణం పోసినట్టు. విద్యుత్ శాఖలో ట్రూఅప్ ఛార్జీల భారం ప్రజలపై పడకుండా ప్రభుత్వమే భరించి, రెన్యూవబుల్ ఎనర్జీపై దృష్టి సారించారు.

గత పాలనలో (2014-2019) సాధించిన ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే మొదటి స్థానం, డబుల్ డిజిట్ జీడీపీ వృద్ధి, ఐటీ, ఇన్‌ఫ్రా అభివృద్ధి వంటి అనుభవంతో ప్రస్తుతం కూడా 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'తో పెట్టుబడులు ఆకర్షిస్తున్నారు. అమరావతి, విశాఖ ఇన్‌ఫ్రా, రాయలసీమ అభివృద్ధి వంటి ప్రాజెక్టులు శరవేగంగా ముందుకు సాగుతున్నాయి. చంద్రబాబు ఆర్థిక శాఖ నాయకత్వం పారదర్శకత, క్రమశిక్షణ, దీర్ఘకాలిక దృష్టితో ముందుకు సాగుతోంది. స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాల వైపు రాష్ట్రాన్ని వేగంగా నడిపిస్తున్న ఈ ప్రయాణం రైతు, యువత, మహిళలు, బలహీన వర్గాల భవిష్యత్తుకు దిక్సూచి అవుతోంది. ఆర్థికంగా బలమైన, సమృద్ధిగల ఆంధ్రప్రదేశ్ నిర్మాణం ఆయన దృఢ సంకల్పంతో సాధ్యమవుతోంది.








కంచర్ల శ్రీకాంత్, ఎమ్మెల్సీ